సప్తగిరి రియల్ ఎస్టేట్

న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 109 వెల : 4 శుక్రవారం 04 ఏప్రిల్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12



# కెసిఆర్‌కు హైకోర్టులో ఊరట

**హైదరాబాద్,ఏప్రిల్3 :** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. 2011లో నమోదైన రైల్‌రోకో కేసును ఉన్నత న్యాయ స్థానం కొట్టివేసింది. తెలంగాణ ఉద్యమ సమయంలో 2011 ఆగస్టు 15న సికింద్రాబాద్‌లో రైల్ రోకో నిర్వహించారు. పలువురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితు లు చెప్పిన వాంగ్మూలం ఆధారంగా కెసిఆర్‌ను 13వ నిందితు డిగా రైల్వే పోలీసులు చేర్చారు. ఈ మేరకు ప్రజా ప్రతినిధుల కోర్టులో పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు. ఈ కేసు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో కేసును కొట్టివేయాలం టూ కెసిఆర్ పిటిషన్ దాఖలు చేశారు. రైల్‌రోకో జరిగిన సమయంలో కెసిఆర్ సంఘటన స్థలంలో లేరని ఆయన తరపు న్యాయవాది వాదిం చారు. కెసిఆర్ పిలుపుతోనే రైల్‌రోకో నిర్వహించారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం కెసిఆర్ పై నమోదైన కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

# ప్రభుత్వ ఆస్తులను వైఎస్ఆర్ కాపాడారు: భట్టి

**హైదరాబాద్:** హెచ్ సియు కు సంబంధించిన ఇంచు భూమిని కూడా తాము తీసుకోమని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. పర్యావరణానికి ఎలాంటి ఇక్కట్లు కలగకుండానే అభివృద్ధి ఉంటుందని హామీ ఇచ్చారు. కంచ గచ్చిబౌలి భూములపై వివాదం రగులుతున్న నేపథ్యంలో భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు.. ప్రభుత్వాన్ని కాపాడుతామని అన్నారు. చంద్రబాబు హయాంలో బిల్లీరావుకు కట్టబెట్టిన భూముల కేటాయింపులను రద్దు చేసి దానిపై న్యాయపోరాటం చేసినది దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని, ఐఎంజి బోగస్ కంపెనీ చెప్పడంతో పాటు ప్రభుత్వ ఆస్తులను కాపాడారని తెలియజేశారు. విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తి వేస్తామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.



# రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

- సభలో ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు
- సుదీర్ఘ చర్చ అనంతరం ఓటింగ్
- బిల్లు రాజ్యాంగంపై దాడి అన్న సోనియా




**న్యూఢిల్లీ,ఏప్రిల్ 03:** సుదీర్ఘ చర్చ తర్వాత లోక్‌సభలో ఆమోదం పొం దిన వక్ఫ్ సవరణ బిల్లును కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గురువారం ఎగువసభలో ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభించారు. ఈ బిల్లుపై

వివరాలు 2లో

# హైకోర్టులోనూ కొనసాగిన విచారణ

- 7వతేదీకి వాయిదా వేసిన హైకోర్టు



**హైదరాబాద్,ఏప్రిల్3 :** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో గురువారం మరోసారి విచారణ జరిగింది. 400 ఎకరాల్లో చెట్ల నరికివేత పనులు ఆపాలని దాఖలైన పిటిషన్లపై హైకోర్టు స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కేసు విచారణను ఈ నెల 7వ తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దని

వివరాలు 2లో

# గచ్చిబౌలి భూములపై ప్రభుత్వానికి షాక్

- ☛చెట్ల నరికివేతపై ధర్మాసనం సీరియస్
- ☛చట్టాన్ని ఎలా చేతుల్లోకి తీసుకుంటారు
- ☛ఎలాంటి పనులు చేపట్టవద్దన్న సుప్రీం ధర్మాసనం

**న్యూఢిల్లీ,ఏప్రిల్3:** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. సుమోటాగా కేసు స్వీకరించిన ధర్మాసనం.. ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దంటూ స్టే విధించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకూ తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై ఉన్నత న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై జస్టిస్ గవాయ్ ధర్మాసనం సీరియస్ అయ్యింది. మూడ్రోజుల వ్యవధిలో



వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. దీన్ని చాలా సీరి యస్ అంశంగా పరిగణించింది. చట్టాన్ని చేతు ల్లోకి ఎలా తీసుకుంటారంటూ

వివరాలు 2లో



# సుప్రీం తీర్పుతో సెంట్రల్ వర్సిటీ విద్యార్థుల హర్షం

**హైదరాబాద్,ఏప్రిల్3:** కంచ గచ్చిబౌలి భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపివేయాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెచ్‌సీయూలో విద్యార్థులు సంబురాలు నిర్వహించారు. సుప్రీంకోర్టు తీర్పుతోనైనా రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలు విరమించుకోవాలని విద్యార్థులు సూచించారు. జీవ వైవిధ్యాన్ని కాపాడుకునేందుకు పోరాటం కొనసాగిస్తామని తేల్చిచెప్పారు.

# బిసి గర్జనకు రాహుల్ వస్తాడని చెప్పలేదు

- ☛అయినా కాంగ్రెస్ అగ్రనేత మద్దతు ఉంది
- ☛డిల్లీ బిసి గర్జాన సభపై పిసిసి చీఫ్



**హైదరాబాద్,ఏప్రిల్3:** తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మారిన బీసీ రిజర్వేషన్లపై టీపీసీసీ నేత మహేష్ గౌడ్ స్పందించారు. రాహుల్ గాంధీ బీసీ గర్జనకు హాజరవుతారని కాంగ్రెస్ ఎప్పుడు ప్రకటించ లేదని స్పష్టం చేశారు. వక్ఫ్ బిల్లుతో సంబంధం ఉన్న అంశాల కారణంగా రాహుల్ గాంధీ ఈ కార్యక్రమానికి రాలేకపోయారని తెలిపారు. అయితే, బీసీ రిజర్వేషన్ల అంశంపై రాహుల్ గాంధీ పూర్తి మద్దతు ఇస్తారని హామీ ఇచ్చారు. అలాగే హైదరాబాదులోని సెంట్రల్ వర్సిటీ భూ ములపై ఇటీవల జరుగుతున్న చర్చ పై కూడా ఆయన స్పందించారు. ఐఈ÷ఖ భూములు ప్రభుత్వానికి చెందినవేనని, ఇది కోర్టు పరిధిలో ఉన్న అంశమని ఆయన తెలిపారు. విద్యాసంస్థల అవసరాల కోసమే ఈ భూములను వినియోగిం చుకుంటామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాం లో జరిగిన భూ అక్రమాలపై

వివరాలు 2లో

# బిసి రిజర్వేషన్ల కోసం పోరాడుతాం

## – రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు రాహుల్ హామీ



2లో

# రామాయణ గాథలు థాయ్ ప్రజల జీవితాల్లో భాగం : ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,ఏప్రిల్3:** బిమ్స్‌టెక్ సదస్సులో భాగంగా ప్రధాని మోడీ థాయ్‌లాండ్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ దేశ ప్రధాని పేటోంగ్‌టార్న్ షినవత్రాతో భేటీ అయ్యారు. థాయ్ ప్రజల జీవితాల్లో రామాయణ ఇతిహాసం లోని గాథలు భాగమని మోడీ అన్నారు. దక్షిణాసియా, ఆగ్నేయాసియా ప్రాంతాలకు చెందిన 7 దేశాల సమాగమం అయిన బంగాళాఖాత ప్రాంత బహుళ రంగ, సాంకేతిక, ఆర్థిక సహకార (బిమ్‌స్టెక్) సదస్సు కోసం రెండు రోజుల పాటు గురువారం మోడీ థాయ్‌లాండ్‌కు వెళ్లారు. ప్రధానుల భేటీ తరువాత మోడీ మాట్లాడుతూ “ భారత్‌థాయ్‌లాండ్ మధ్య శతాబ్దాలుగా సంబంధాలు కొనసాగుతున్నాయి. సాంస్కృతక, ఆధ్యాత్మిక సంబంధాల తో బలమైన బంధం ఏర్పడింది. బౌద్ధమతం వ్యాప్తి మన ప్రజలను అనుసంధానించింది.

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## హైకోర్టులోనూ కొనసాగిన విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించిన కోర్టు.. అప్పటిలోగా కౌంటర్ దాఖలు చేయాలని సూచించింది. హైకోర్టులో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాలపై కౌంటర్ దాఖలు చేసేందుకు ఏజీ హైకోర్టును గడువు కోరారు. ఈ మేరకు కోర్టు కేసును వాయిదా వేసింది. ఇదిలా ఉండగా.. ఈ భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టులోనూ విచారణ జరిగిన విషయం తెలిసిందే. సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ఉన్న 400 ఎకరాల్లోని చెట్లను నరికి వేస్తున్నారని.. అడ్డుకోవాలంటూ సుప్రీంకోర్టులోనూ పిటిషన్ దాఖలైంది. పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టాలని పిటిషనర్ తరపు న్యాయవాదులు సుప్రీంకోర్టును కోరారు. ప్రభుత్వం పనులు చేపడుతున్న స్థలాన్ని సందర్శించి నివేదిక ఇవ్వాలని హైకోర్టు రిజిస్ట్రార్‌ను సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. అప్పటి వరకు చెట్లను నరికివేయొద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ విషయంపై ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. దీనిపై హైకోర్టులో విచారణ జరుగుతోందని సుప్రీంకోర్టుకు తెలుపగా.. హైకోర్టులో జరిగే విచారణపై తాము ఎలా టి స్టే ఇవ్వడం లేదని జస్టిస్ బీర్ గవాయ్ స్పష్టం చేశారు.

## బిసి గర్జనకు రాహుల్ వస్తాడని చెప్పలేదు

(మొదటి పేజీ తరువాయి)

చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అవి నిరూపిం చగలమని మహేష్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ భూములు అక్రమంగా ఆక్రమణకు గురైన వాటిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు హైడ్రా తీసుకువచ్చామని వివరించారు. తెలం గాణ అభివృద్ధికి బీఆర్ఎస్, బీజేపీ అడ్డుపడు తున్నాయని మహేష్ గౌడ్ విమర్శించారు. ప్రభు త్వం తీసుకుంటున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఈ రెండు పార్టీలే ప్రధాన అడ్డంకిగా మారుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ భూముల నుంచే మై హోమ్‌కు వంద అడుగుల రోడ్డు అనుమతి ఎలా ఇచ్చారని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ఇదే ఎలా జరిగిందో తమకు అనుమానం ఉందని, దానిపై విచారణ జరిపిస్తామని ప్రకటించారు. మూడేళ్లలో మేము అధికారంలోకి వస్తామని కేటీ-ఆర్ పగటి కలలు కంటు-న్నాడు అంటూ మహేష్ గౌడ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నదని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమకు తిరిగి అవకాశం కల్పిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే ప్రస్తుతం జరగాల్సిన మంత్రివర్గ విస్తరణలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

## బిసి రిజర్వేషన్ల కోసం పోరాడుతాం

### - రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు రాహుల్ హామీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్3:** బీసీ రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో కొట్లాడుతామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



స్పష్టం చేశారు. గురువారం పార్లమెంట్‌లో అగ్రనేతలు సోనియా,రాహుల్ ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల బృందం కలిసింది. బుధవారం జంతర్ మంతర్ లో బీసీ రిజర్వేషన్ల ధర్నా వివరాలను పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు, విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ అగ్రనేతలకు వివరించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల విషయంలో అనుసరిస్తున్న వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ వెన్నంటే ఉన్నారని అన్నారు. మేలు చేస్తే మరచిపోరని చెప్పారు. రిజర్వేషన్లు బడుగు బలహీన వర్గాల్లో జీవితాల్లో మార్పులు తెస్తాయని అన్నారు. మరింత కష్టపడి అందరికీ సంక్షేమ ఫలాలను పంచాలని సూచించారు. ఈ సందర్భంగా తనను కలిసి రాష్ట్ర నాయకులను సోనియా గాంధీ ఆప్యాయంగా పలకరించారు.

## రామాయణ గాథలు థాయ్ ప్రజల జీవితాల్లో భాగం : ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

అయుతయ నుంచి నలంద వరకు మేధావులు రాకపోకలు సాగించారు. రామాయణ గాథలు థాయ్ ప్రజల జీవితాల్లో ఒక భాగమయ్యాయి. సంస్కృతం, పాళీ భాషల ప్రభావం నేటికీ ఇరువురి సంప్రదాయాల్లో ప్రతిబింబిస్తుంది.నా పర్యటన సందర్భంగా 18 వ శతాబ్దపు రామాయణ కుడ్య చిత్రాల ఆధారంగా ఒక స్మారక స్టాంపును విడుదల చేసిన థాయ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను " అని హర్షం వ్యక్తం

# రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. విపక్షాల ఆరోపణలు, అధికారపక్షం కౌంటర్లతో సభ వాడీవేడిగా సాగింది. అనంతరం ఓటింగ్ పక్రియ నిర్వహించగా. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంతరాలు వీగిపోయాయి. రాజ్యసభలోనూ దీనిపై చర్చ కోసం 8 గంటలు కేటాయించారు. అవసరమైతే సమయాన్ని పెంచనున్నారు. అనంతరం ఓటింగ్ చేపడతారు. ఎగువ సభలోనూ అధికార ఎన్డీయేకు స్వల్ప ఆధిక్యం ఉండటంతో బిల్లు గట్టెక్కడం లాంఛనమే అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఉభయ సభల్లో ఆమోదం పొందిన అనంతరం రాష్ట్రపతి సంతకంతో ఇది చట్టంగా మారనుంది. లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పొందడంపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంపై నిస్సిగ్గుగా దాడి జరిగిందని అభిప్రాయపడ్డారు. గురువారం రాజ్యసభలోకి వెళ్లే ముందు సోనియాగాంధీ మీడియాతో మాట్లాడారు. సమాజంలో శాశ్వత విభజనను తీసుకొచ్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని.. అందులో భాగంగానే వక్ఫ్ బిల్లును ఆమోదించినట్లు-గా వ్యాఖ్యానించారు. దిగువ సభలో బిల్లును బుల్డోజర్ చేశారని చెప్పారు. అలాగే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును కూడా రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేందుకే సభలోకి తీసుకొస్తున్నారని సోనియాగాంధీ ధ్వజమెత్తారు. మోడీ నిర్ణయాలు కారణంగా దేశం అగాధంలోకి నెట్టబడుతోందని.. ఈ నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజ్యాంగం కాగితంపైనే ఉంటుంది.. అందుకే దాన్ని బుల్డోజర్ చేయడమే బీజేపీ లక్ష్యమని పేర్కొన్నారు. న్యాయం కోసం ఎంపీలంతా కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇక పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశమే ఇవ్వడం లేదని.. తరచుగా గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించింది. బుధవారం బిల్లుపై పార్లమెంట్‌లో వాడీవేడీగా చర్చ జరిగింది. దాదాపు 12 గంటల పాటు- అధికార-ప్రతిపక్ష సభ్యులు ప్రసంగించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత బిల్లు ఆమోదం కోసం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ఓటింగ్ నిర్వహించారు. బిల్లుకు అనుకూలంగా ఓటింగ్ పడడంతో ఆమోదం పొందింది. బిల్లుకు అనుకూలంగా 282 మంది ఓటు- వేయగా.. 232 మంది సభ్యులు బిల్లును వ్యతిరేకించారు. ఇక గురువారం ఈ బిల్లు రాజ్యసభకు రానుంది. ఇక్కడ కూడా దాదాపు 8 గంటల పాటు-చర్చ జరగనుంది. వక్ఫ్ పాలకవర్గాల్లో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెంచుతూ పాలనలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి చేసేలా ఈ కొత్త బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. ఈమేరకు 1995 నాటి వక్ఫ్ చట్టంలో దాదాపు 40 సవరణలు చోటుచేసుకోనున్నాయి. ముస్లిం సమాజం నుంచి వస్తున్న డిమాండ్ల మేరకే ఈ మార్పులు చేస్తున్నట్లుప్రభుత్వ వర్గాలు చెప్పాయి. ఈ బిల్లును గతేడాది ఆగస్టులోనే కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అప్పుడు దీనిపై విపక్షాల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో దీనిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- (జేపీసీ) పరిశీలనకు పంపింది. ఈ కమిటీ పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది.

# గచ్చీబౌలి భూములపై ప్రభుత్వానికి షాక్

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రభుత్వాన్ని జస్టిస్ గవాయ్ ధర్మాసనం ప్రశ్నించింది. ఇది చాలా తీవ్రమైన అంశమని మండిపడింది. విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన మధ్యంతర నివేదికను ఉన్నత న్యాయస్థానం పరిశీలించింది. అలాగే మీడియా, పత్రికల్లో వచ్చిన కథనాలను సైతం జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందు అమికస్ క్యూరీ పరమేశ్వర్ ఉంచగా.. వాటినీ పరిశీలించింది. కాగా, ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సుప్రీంకోర్టు ప్రతివాదిగా చేర్చింది. ఇంత అత్యవసరంగా భూముల్లో చెట్లు- తొలగించి పనులు చేపట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించింది. దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం గత నెల 15న నియమించిన కమిటీలోని అధికారులు సైతం సమాధానం చెప్పాలని హుకుం జారీ చేసింది. ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటు-ందని తెలిపింది. ఒకవేళ ఇది అటవీ ప్రాంతం కాకపోయినా.. చెట్లు కొట్టేసే ముందు సీఈసీ అనుమతి తీసుకున్నారా? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన నివేదికలోని ఫొటోలు చూసి అక్కడి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పింది. వందల కొద్దీ యంత్రాలు మోహరించాల్సిన అగత్యం ఏంటో అర్థం కావడం లేదని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వం చేపట్టిన పనులపై స్టే విధించింది ఉన్నత న్యాయస్థానం. అయితే సుప్రీంకోర్టు తీర్పుపై హెచ్‌సీయూ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తగ్గాలంటూ డిమాండ్ చేస్తున్నారు. గో బ్యాక్ పోలీస్ అంటూ నినాదాలు చేస్తున్నారు. భారీ వర్షంలోనూ నిరసనలు తెలుపుతున్నారు. విద్యార్థుల నినాదాలతో యూనివర్శిటీ ప్రాంగణం దద్దరిల్లుతోంది.

# నెరవేరబోతున్న దశాబ్దాల కల

### ● అడవుల జిల్లాల్లో ఎయిర్‌పోర్టు ● పౌరవిమానాశ్రయానికి వాయుసేన గ్రీన్‌సిగ్నల్ ● బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ నగేష్ కేంద్రానికి ప్రత్యేక కృతజ్ఞతలు

**హైదరాబాద్, ఏప్రిల్3 :** ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న రోజు రానే వచ్చింది. దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న విమానాశ్రయ కల నెరవేరబోతోంది. అడవుల జిల్లా ఆదిలాబాద్‌లో త్వరలోనే విమానం ఎగరబోతోంది. ఆదిలాబాద్ పౌరవిమానా శ్రయానికి వాయుసేన గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో అటు ప్రజలు ఇటు పార్టీలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఆరు నెలల వ్యవధిలోనే రెండు ఎయిర్‌పోర్టులకు అనుమతులు సాధించడం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అవిశ్రాంత కృషికి దక్కిన ఫలితమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హర్షం వ్యక్తం చేయగా, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ నగేష్ కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి, పౌరవిమాన సేవలను అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఓకే చెప్పింది. విమానాశ్రయంతో పాటు వాయుసేన శిక్షణా కేంద్రాన్ని నెలకొల్పే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు లేఖలో తెలిపింది. ఈ శుభవార్తతో ఆదిలాబాద్ ప్రజానీకం మురిసిపోతోంది. పార్టీలకు అతీతంగా ఆదిలాబాద్ విమానశ్రయ ఏర్పాటు అంశంపై హర్షం వ్యక్తమవుతోంది. మామునూరు ఏర్పాటు తరహాలోనే ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ అనుమతుల ఘనత మాదంటే మాదంటున్నాయి అధికార, ప్రతిపక్షాలు. ఏది ఏమైనా దశాబ్దాల కల నెరవేరబోతుండటంతో ఇన్నాళ్లకైనా అడవుల జిల్లాకు మంచి రోజులు రాబోతున్నాయని ఆనందం వ్యక్తం చేస్తోంది జిల్లా ప్రజానికం. ఆదిలాబాద్ విమానశ్రయ కల ఇప్పటి కాదు.. స్వాతంత్ర్యానికి ముందే ఇక్కడ విమానాలు ఎగిరిన ఘన చరిత్ర జిల్లా సొంతం. నిజాం కాలంలో యుద్ధవిమానాలకు ఊపిరిపోసిన చరిత్ర ఆదిలాబాద్‌కు ఉంది. 1930లోనే యుద్ధభూమికి వెళ్లే యుద్ధ విమానాలకు ఇంధనం నింపడానికి ఏకంగా 369 ఎకరాల భూమిలో ఏరోడ్రోమ్‌ను స్థాపించారు అప్పటి నిజాం రాజులు.



1947లో స్వాతంత్ర్యానంతరం ఈ ఏరోడ్రమ్ భారత వైమానిక దళం నియంత్రణలోకి వెళ్లాయి. 1970 చివరి వరకు పైలట్లకు శిక్షణ ఇవ్వడానికి ఉపయోగించే హెలికాప్టర్లకు ఇంధనం నింపే కేంద్రంగా ఉపయోగించారు. 2014లో ఏరోడ్రోమ్‌ను పూర్తి స్థాయి వైమానిక దళ స్టేషన్‌గా మార్చాలని %ఞూఖీ% ప్రతిపాదించింది. అదిగో అప్పటినుండి ఇప్పటి దాకా ఆ ఏరోడ్రమ్ లో ఎప్పుడెప్పుడు విమానం ఎగురుతుందా.. మా జిల్లా తలరాత ఎప్పుడు మారుతుందా అని ఎదురు చూడటం తప్ప, కల సాకారమయ్యే ఆశ కనిపించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ వచ్చింది జిల్లా ప్రజానీకం. ఎట్టకేలకు వాయి సేన గ్రీన్ సిగ్నల్ తో ఆకాశమంతా ఆశలను మోసుకొచ్చినట్టైంది. 2017లో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఏరోడ్రోమ్‌ను ఆనుకుని ఉన్న కచ్కంటి, ఖానాపూర్, తంతోలి, అనుకుంట గ్రామాల పరిధిలో 1,592 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు గుర్తించడంతో విమానశ్రయ ఆశలకు ఊపిరిపోసినట్టైంది. 2018లో ఇదే హామీని ఎన్నికల్లో తెర మీదకి తెచ్చిన బీజేపీ, ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకుంది. దీంతో 2019లో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో విమానాశ్రయం ఏర్పాటుకు ఉన్న పరిస్థితులపై ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా డిప్యూటీ మేనేజర్ అమిత్ కుమార్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నీరజ్ గుప్తాలతో కూడిన బృందం సర్వే చేసి ఓ రిపోర్ట్ ను కేంద్రానికి పంపింది. తాజాగా 2023 లోను బీజేపీ ఎన్నికల హామీలోకి చేరిన విమానశ్రయ ఏర్పాటు తాజాగా ఎయిర్ క్రాఫ్ట్ కు కేంద్రం, వాయిసేన గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆదిలాబాద్ జిల్లా వాసుల కల నెరవేరే సమయం ఆసన్నమైంది. విమానాశ్రయం ఏర్పాటుకోసం ఇప్పటికే ఆదిలాబాద్ శివారులో 369 ఎకరాలు విమానాశ్రయ భూములు ఉన్నాయి. వీటితో పాటు ఎయిర్ స్ట్రిప్ నిర్మాణానికి ఆదిలాబాద్ శివారులోని ఖానాపూర్‌లో 481.16 ఎకరాల పట్టా భూములు, 50 ఎకరాల అసైన్డ్ భూములు, అనుకుంటలో 535.38 ఎకరాల పట్టా భూములు, 34.04 ఎకరాల అసైన్డ్ భూములు, తంతోలిలో 261.27 ఎకరాల పట్టా భూములు, 5.02 ఎకరాల అసైన్డ్ భూములు కేటాయించాలన్న ప్రతిపాదనలు ఉన్నాయి. మొత్తంగా 1590 ఎకరాల్లో విమానశ్రయాన్ని నిర్మాణం చేయాలని అధికారులు 2019 లోనే కేంద్రానికి రిపోర్ట్ పంపించారు. విద్యుత్, నీరు, రోడ్లు, భవనాల కోసం 40 కోట్ల నిధులు అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు. 2019కి ముందు నుండే ఈ ప్రాంతంలో బహుళ అంతస్తుల భవనాల నిర్మాణానికి అనుమతులు నిలిపేశారు. ఎయిర్‌ఫోర్స్ విభాగం అధికారులు కూడా ఇప్పటికే 12 సార్లు పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో విమానాశ్రయం నెలకొల్పితే ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని.. అంతర్జాతీయ స్థాయిలో ఈ మూడు జిల్లాలకు గుర్తింపు వస్తుందని.. ఉత్తర భారతంతో తెలంగాణకు రాకపోకలు పెరిగి వ్యాపారంతో పాటు ఉన్నతాధికారులు, జాతీయ నాయకుల తాకిడి పెరుగుతుందని అంతా కోరుకుంటున్నారు. ఇటీవల ఎంపీ నగేశ్ ఇటీవల పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిని కలిసి వినతి పత్రం అందించడం.. అటు రాష్ట్ర ప్రభుత్వం తరుపున సీఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని పలు మార్లు ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ కు అనుమతులు ఇవ్వాలంటూ కోరడం.. శాసన సభలో ఆదిలాబాద్ విమానశ్రయ అంశాన్ని లేవనెత్తడం జరిగాయి. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సైతం ఆదిలాబాద్ అభివృద్ధికి, విమానాశ్రయ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కలిసిరావాలని కోరడం.. అందరూ ఆశించినట్టుగానే కేంద్రం నుండి ఆదిలాబాద్ విమానాశ్రయ ఏర్పాటుపై సానూకూల ప్రకటన రావడంతో అన్నీ అనుకున్నవి అనుకున్నట్టుగా జరిగితే త్వరలోనే ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ ఆశలు నెరవేరినట్టే.

# హెచ్‌సీయూ భూములపై మొండి వైఖరి వీడాలి

### ● హైకోర్టు చీవాట్లు పెడుతున్నా.. రేవంత్ బుద్ధి మారటం లేదు ● మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం

**హైదరాబాద్, ఏప్రిల3:** హెచ్‌సీయూ భూముల వేలంపై సీఎం రేవంత్‌రెడ్డి మొండివైఖరిని వీడనాడాలని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ హై కోర్టు చీవాట్లు పెడుతున్నా రేవంత్ ప్రభుత్వం తీరు మారదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సీఎం అంటే బాస్ కాదు ప్రజా సేవకుడని అన్నారు. అర్ధరాత్రి బుల్డోజర్లతో హెచ్‌సీయూ యూనివర్సిటీలోకి ఎందుకు వెళ్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికే హైడ్రాపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందని చెప్పారు. భూముల వివాదంలో విద్యార్థులను మంత్రులు చులకనగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఫ్యూచర్ సిటీకి 14 వేల ఎకరాలు ఉండగా హైదరాబాద్‌లో ఉన్న భూమిని ఎందుకు తీసుకుంటున్నారని నిలదీశారు. హెచ్‌సీయూలో వన్యప్రాణులు లేవని ఎలా చెబుతారని కేటీఆర్ ప్రశ్నించారు. దయచేసి కంచె గచ్చిబౌలి 400 ఎకరాలను ఎవరు కొనవద్దని అన్నారు. ఇప్పుడు కంచె గచ్చిబౌలి భూములను ఎవరు కొన్న ఇబ్బందులు పడాల్సివస్తుందని కేటీఆర్ చెప్పారు. మూడేళ్లలో వచ్చేది తమ ప్రభుత్వమేనని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాలపై ఇదే తమ కమిట్మెంట్ అని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక అతిపెద్ద ఎకో పార్క్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఎవరైనా ఆ భూములు కొంటే మళ్లీ వెనక్కు తీసుకు ఒటామని తేల్చిచెప్పారు. అద్భుతమైన పార్క్‌గా మార్చి హెచ్‌సీయూకు కానుకగా ఇస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది రియల్ ఎస్టేట్ ఆలోచన అని విమర్శించారు. హెచ్‌సీయూ భూములపై ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే తాము ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ప్రభుత్వ భూములంటే ప్రజలవి.. సీఎం ధర్మకర్త మాత్రమేనని అన్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సి ంది పోయి..ప్రభుత్వ పెద్దలు ఇష్టమొచ్చినట్లుగా చేస్తామంటే



# బీసీ బిల్లు పేరుతో వెనుకబడిన తరగతి ప్రజలను దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై

### బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎన్నం ప్రకాష్.



**కరీంనగర్, ఏప్రిల్ 03** తెలంగాణ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్ పెంచుతున్నామంటూ ప్రగల్భాలు పలికి, చట్టసభలో 42 శాతం బీసీలకు విద్యా,ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో రిజర్వేషన్లు కల్పిస్తామని బిల్లు ప్రవేశ పెట్టడం జరిగిందని, అయితే ఈ బిల్లు ప్రవేశపెట్టిన విధానమే ఒక మోసపూరిత చర్య అని ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎన్నం ప్రకాష్, బీజేపీ నాయకులు పెంట శ్రీనివాస్ తెలిపారు. గురువారం రోజున కరీంనగర్లో వారు మాట్లాడుతూ బీసీలను అనాదికాలం నుండి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తూనే వస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ అని చెప్పి ఇప్పటివరకు ఉన్న కులాలతో పాటు అదనంగా కొత్త కులాలను చేర్చి జనాభా దామాషా పద్ధతిలో కాకుండా అశాస్త్రీయంగా బీసీలలోని వివిధ గ్రూపులను విభజించి అందులో వివిధ కులాలను చేర్చడమే కాకుండా, బీసీలను మోసం చేసే చర్యకు పాల్పడుతుందని ఆరోపించారు. బీసీల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సరికొత్త వివాదానికి తెర లేపడం చూస్తుంటే బీసీల మధ్య చిచ్చు పెట్టి ఓట్ల పబ్బం గడుపుకోవాలనే కుట్రపూరిత చర్య కనబడుతుందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ఈ దేశంలో వెనుకబడిన తరగతులు అంటే ఈ దేశంలో ఉన్న వెనుకబడిన కులాలు మాత్రమేనని, అయితే ఎక్కడ కూడా మతపరమైన రిజర్వేషన్లు ఉండకూడదని భారత రాజ్యాంగం ద్వారా వివిధ న్యాయస్థానాలలో తీర్పులు ఇచ్చిన కూడా, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు పెంచుతున్నామని చెప్తూనే బీసీ కులాలలో బీసీ (ఇ )పేరుతో ఒక కొత్త గ్రూపును చేర్చి దాన్లో మత ప్రాతిపదికన ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ ఇవ్వడం చూస్తుంటే గతంలో ఉన్న బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన శాతాన్ని తగ్గించడమేనన్నారు. ప్రధానంగా ఇందులో ముస్లిం మతానికి రిజర్వేషన్ అందించి బీసీలను మోసం చేస్తూ బీసీల జాబితాలో బిసి ఈ అనే పేరుతో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ పెంచడం మోసపూరిత చర్యగా వారు అభివర్ణించారు. ముస్లింలకు కేటాయించిన 10 శాతం బీసీ రిజర్వేషన్ తీసేస్తే బీసీలకు మిగిలేది కేవలం 32 శాతం మాత్రమేనని, గతంలో 29% లో నాలుగు శాతం ముస్లిం రిజర్వేషన్ పేరుతో బీసీ రిజర్వేషన్ మింగి వేయడం చూసామని, అది సరిపోదన్నట్టుగా మళ్లీ ఇంకొక ఆరు శాతం కలిపి మొత్తం 10% బీసీఈ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్ ఇవ్వడం ఇది పూర్తిగా వెనుకబడిన కులాలను, తరగతులను మోసం చేస్తూ , వారికి తీవ్ర అన్యాయం చేయడమేనన్నారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు పక్కకు పెట్టి జనాభా దామాషా ప్రకారం బీసీలకు దక్కాల్సిన బీసీ రిజర్వేషన్లను పెంచాలని, వెంటనే రాష్ట్ర చట్టసభల్లోనే నిర్ణయం తీసుకోవాలని, బీసీ రిజర్వేషన్ల పెంపుతో కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదని , అది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టాల్సిన చర్య అని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ముస్లిం మత ప్రాతిపదికన కేటాయించిన బీసీఈ 10 శాతం రిజర్వేషన్ తొలగించి, కేవలం బీసీలకు మాత్రమే రిజర్వేషన్లు జనాభా దామాషా పద్ధతిలో పెంచాలని ఎన్నం ప్రకాష్, పెంట శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు

# బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి సక్సెస్ చేయాలి..





**కరీంనగర్, ఏప్రిల్ 03** ఈనెల 6 పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లాలో వేడుకలను ఘనంగా నిర్వహించి , పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అధ్యక్షతన గురువారం రోజున కరీంనగర్ రేకుర్తిలోని సాయి మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర ,జిల్లా, మండల ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆరవ తేదీ ఆదివారం రోజున పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లా లోని అన్ని పోలింగ్ బూత్ లతో పాటు , ప్రతి కార్యకర్త ఇంటిపై బిజెపి జెండా ఆవిష్కరణ చేపట్టాల న్నారు. ఆరో తేదీ నుండి 12వ తేదీ వరకు పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను విజయవంత ంగా పూర్తి చేయా లన్నారు. ముఖ్యంగా మండలాల వారిగా క్రియాశీలక కార్యకర్తల సమ్మేళనాలు, గావ్ చలో , బస్తీ చలో అభియాన్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. స్వచ్ఛత అభియాన్ కార్యక్రమము ద్వారా కేంద్ర పథకాల లబ్ధిదారులతో సమావేశం, బస్తీలు గ్రామాల్లో పబ్లిక్ సమావేశాలు , అంబేద్కర్ విగ్రహం వద్ద స్వచ్ఛత కార్యక్రమాలు , జిల్లా స్థాయిలో చర్చ వేదికల ప్రోగ్రా ములు చేపట్టాలన్నారు. అలాగే అటల్ జి శత జయంతి ఉత్సవాల సందర్భంగా కవి సమ్మేళనాలు, విద్యావంతులు మేధా వుల తో సమావేశాలు నిర్వహించాలన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ జన జాగరణ కార్యక్రమాలు విస్తృతంగా జరగాలన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నింట అట్టర్ ప్లాప్ అయిందన్నారు. 16 నెలల్లో కాంగ్రెస్ సర్కార్ పై తీవ్ర ప్రజా వ్యతిరేకత వచ్చిందన్నారు. రేషన్ బియ్యం పంపిణీ విషయంలో కేంద్రం సొమ్ముతో రాష్ట్రం సోకులు పడుతుందని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై బిజెపి నిరంతర పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బోడిగశోభ , తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, సీనియర్ నాయకులు, ప్రోగ్రాం కన్వీనర్ కన్నబోయిన ఓదెలు , కో కన్వీనర్ వైద రామానుజం మాట్లాడారు.

# సమాజ శ్రేయస్సు కోసం కృత్రిమ మేధ

### - గీతం అంతర్జాతీయ గ్రీన్ ఏఐ-2025 సదస్సులో పిలుపునిచ్చిన వక్తలు





**పటాన్ చెరు :** సామాజిక శ్రేయస్సు కోసం కృత్రిమ మేధ (ఏఐ)ని ఉపయోగించుకోవడానికి ప్రభుత్వాలు, పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య అంతర్జాతీయ సహకారం అవసరమని విద్యావేత్తలు, నిపుణులు అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'గ్రీన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇండస్ట్రియల్ అప్లికేషన్స్' (గ్రీన్ ఏఐ-2025) అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు గురువారం జ్యోతి ప్రజ్వలనతో లాంఛనంగా ప్రారంభమైంది. హైదరాబాదులోని మహీంద్రా విశ్వవిద్యాలయ ఎమెరిటస్ ప్రొఫెసర్ అరుణ్ కుమార్ పూజారి, ఒడిశాలోని ఫకీర్ మోహన్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ సచ్చిదానంద దేహూరి వంటి విద్యావేత్తలు ఈ సదస్సుకు శ్రీకారం చుట్టారు. సదస్సు సావనీర్ ను ఆవిష్కరించారు. ప్రొఫెసర్ అరుణ్ 'ఇంటర్ ప్రెటబుల్ క్లస్టరింగ్'పై లోతైన అవగాహన కల్పించేలా కీలకోపన్యాసం చేశారు. గ్రీన్ ఏఐ అభివృద్ధి చెందుతున్న రంగమని, ఇటువంటి ట్రెడింగ్ రంగంపై గీతం అంతర్జాతీయ సదస్సును ఏర్పాటు చేయడం ముదావహమన్నారు. స్థిరమైన కృత్రిమ మేధస్సు యొక్క ఔచిత్యాన్ని వివరిస్తూ, ఈ అభివృద్ధి చెందుతున్న రంగంలో అన్వేషించమని పరిశోధకులను ఆయన ప్రోత్సహించారు. ఈ సదస్సు ఏఐ, అధిక-పనితీరు గల కంప్యూటింగ్ లో కొత్త పరిశోధనా మార్గాలు, వినూత్న అంశాలతో స్ఫూర్తిస్తుందని ప్రొఫెసర్ అరుణ్ ఆశాభావం వ్యక్తపరిచారు. దక్షిణ కొరియాలోని యోన్సే విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ సంగ్-బే చో వర్చువల్ గా 'డీప్ లెర్నింగ్ పై ఇటీవలి వినూత్న రచనలు: సాఫ్ట్ కంప్యూటింగ్ ల్యాబ్ యొక్క దృక్పథాల'పై కీలకోపన్యాసం చేశారు. స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తూనే ప్రపంచ సవాళ్లను పరిష్కరించడంలో ఏఐ యొక్క అపారమైన సామర్థ్యాన్ని, నైతిక ఏఐ విస్తరణ అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఏఐని ఉపయోగించుకోడంలో భారతదేశం, కొరియా మధ్య సహకారం ఎందుకు ఉండకూడదని ప్రొఫెసర్ సంగ్-బే ప్రశ్నించారు. ప్రొఫెసర్ సచ్చిదానంద దేహూరి 'మెషిన్ లెర్నింగ్ లో పరేటో ఫ్రంట్ ను వెలికితీయడం'పై ఉపన్యసిస్తూ, ఏఐ-ఆధారిత పరిష్కారాలలో ఆప్టిమైజేషన్ పద్ధతులపై విలువైన అంతర్దృష్టులను అందించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య అధ్యక్షత వహించారు. సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా అతిథులను స్వాగతించి, సత్కరించారు. ప్రపంచ వ్యాప్తంగా 262 పరిశోధనా పత్రాలు ఈ సదస్సులో సమర్పించారని, వాటిలో 40 పత్రాలు స్ప్రింగర్ ప్రచురణకు ఎంపికైనట్టు సదస్సు నిర్వాహకుడు డాక్టర్ శరత్ చంద్ర నాయక్ వెల్లడించారు. మరో రెండు పోస్టర్లను కూడా ఎంపిక చేశామన్నారు.

# రాజీవ్ గాంధీ పార్కు మరమ్మత్తులు త్వరితగతిన పూర్తి చేయాలి: రామ్ ప్రదీప్

**ఉప్పల్, ఏప్రిల్ 03(న్యూస్ 9):** ఉప్పల్ నియోజకవర్గం మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ 4వ డివిజన్‌లో రాజీవ్ గాంధీ పార్కు మరమ్మతులు ఆరు నెలలుగా నత్తనడకన సాగుతున్నాయని, తక్షణమే వాటిని పూర్తి చేయాలని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయ ుకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కాప్రా సర్కిల్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ జగన్ కు వినతిపత్రం అందజే శారు. పార్కు మరమ్మతుల కారణంగా 20కి పైగా కాలనీల వాకర్లు,రాజీవ్ గాంధీ పార్కు గాంధీ పార్కు మరమ ్మతులు ఆరు నెలలుగా నత్తనడకన సాగుతున్నాయని సీనియర్ సిటిజన్లు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ డివిజన్ అధ్యక్షుడు రామ్ ప్రదీప్ తెలిపారు. పాఠశాలలకు సెలవ ులు రావడంతో పిల్లలు ఆడుకోవడానికి పార్కు లేక నిరాశకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యం, సౌకర్యాల ను దృష్టిలో ఉంచు కుని జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ వెంటనే స్పందించి పార్కు పనులను పూర్తి చేయాలని కోరారు. కార్యక్ర మంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు తిమ్మారెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు సూర్య ప్రకాష్, బీజేపీ జిల్లా నాయ ుకులు జంగా బాలరాజు, బీజేపీ నాయకులు తాళ్లప ల్లి లింగం, బీజేవైఎం డివిజన్ ఎందేవేందర్ ల పాల్గొన్నారు.



### ప్రభుత్వం నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనంను మోటూరి వారి రామాలయం అంటూ పబ్లిసిటీతో వేడుకలు



**రావులపాలెం :** లేని కమిటీలతో మోటూరి వారి రామాలయం అంటూ ప్రభుత్వ కమ్యూనిటీ హాల్ విషయంలో చందాలు వసూల్ చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈతకోట గ్రామంలో ఎక్కడ కూడా మోటూరి వారి ఇంటి పేరుతో రామాలయం అనేది లేనే లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. పెద్దమనుషుల ముసుగులో కమ్యూనిటీ హాల్ విషయంలో రాజకీయాలు.రావులపాలెం. ప్రభుత్వం నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనం విషయంలో రాజకీయాలు చేస్తున్న ముసుగేసుకున్న పెద్దమనుషులు మోటూరి వారి రామాలయం అంటూ కమ్యూనిటీ హాల్ భవనం విషయంలో తెరవెనకు రాజకీయం చేస్తున్న స్థానిక ప్రజాప్రతినిధి భర్త కమ్యూనిటీ హాల్ రామాలయం వద్ద రాజకీయాలు చేస్తున్నారంటు ప్రజానీకం వాపోతున్నారు రావులపాలెం మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలోని స్థానిక గ్రామ పంచాయతీ వీధిలో గల కమ్యూనిటీ హాల్ భవనమును 2006-2008 సంవత్సరంలో మండల పరిషత్ నిధులతో ప్రభుత్వం నిర్మించింది ఈ భవనంలో కొన్నాళ్ళు ప్రజా సేవా కార్యక్రమాలు. సామాజిక సమావేశాలు..ఇదే భవనంలో కొన్నాళ్ళు గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసి విధులు నిర్వహించారు కొన్నాళ్ళు ఈ కమ్యూనిటీ హాల్ భవనంలో ప్రభుత్వ హెల్త్ సిబ్బంది ప్రజలకు వైద్య సేవలను అందించారు వీరు కాలిచేసిన తర్వాత భవనం అద్వానంగా మారడంతో ప్రజలందరు కలిసి కమ్యూనిటీ హాల్ ను అభివృద్ధి చేశారు ప్రజలంతా కలిసి కమ్యూనిటీ హాల్ భవనంలో శ్రీ సీతారామలక్ష్మణ హనుమాన్ విగ్రహాలును ఏర్పాటు చేసుకుని పూజలు నిర్వహించుకుంటున్నారు సార్వత్రిక ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండగా గత ఏడాది మే 3న గ్రామంలోని కొంతమంది మోటూరి వారు కమ్యూనిటీ హాల్ తాళాలను పట్టుకెళ్లి దౌర్జన్యంగా శిలా ఫలకం ఉన్న ప్రభుత్వం నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనంకు మోటూరి వారి శ్రీ కోదండ రామాలయం అంటూ కమ్యూనిటీ హాల్ కి మోటూరి వారి ఇంటి పేరును ఏర్పాటు చేశారు శిలా ఫలకమున్న భవనంకు మోటూరి వారి ఇంటి పేరును పెట్టడంతో దీనిపై స్థానికులు ఉన్నత అధికారులకు సమాచారం అందించి పిర్యాదు చేయడంతో అప్పటి సిఐ ఆంజనేయులు.ఎంపిడిఓ. ఎన్నికల అధికారి.ఎ. శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకుని మోటూరి వారి ఇంటి పేరును అధికారులు తిలగించడం జరిగింది. మోటూరి వారిని వారించి స్టిల్ అక్షరాలతో మోటూరి ఇంటి పేరును పెట్టిన మోటూరి వారి పేర్లను పోలీసులు. ఎన్నికల అధికారి మండల పరిషత్ అధికారులు నమోదు చేశారు.కానీ ఇప్పటికి ఎన్నికల సమయంలో కోడ్ నిబంధనలు ఉల్లంగించిన వారిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని ప్రజలు వాపోతున్నారు కోడ్ అమల్లో ఉన్న సమయంలో శిలా ఫలకమున్న ప్రభుత్వ భవనం కమ్యూనిటీ హాల్ కి మోటూరి వారి ఇంటి పేరును పెట్టడం తప్పని స్థానిక ప్రజలు ఖండిస్తున్నారు పలు మార్లు ఉన్నత అధికారులైన కొత్తపేట ఆర్డీఓ గారికి కి. డిఎస్పీ గారికి రావులపాలెం ఎంపిడిఓ గారికి సిఐ గారికి పిర్యాదు చేయడంతో వారంతా స్పందించడం జరిగింది.ఉన్నత అధికారులు స్పందించి కమ్యూనిటీ హాల్ భవనం విషయంలో ఆరా తీసి శిలా ఫలకం ఉన్న వివ రాలు తెలుసుకుని ప్రభుత్వం నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనమని నిర్ధారించుకు న్నారు అక్కడ కమ్యూనిటీ హాల్ వద్ద కమ్యూనిటీ హాల్ కి ఏవిధమైన మోటూరి వారి ఇంటి పేర్లతో కానీ ఎవరి ఇంటి పేర్లతోనైనా సరే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం పేర్లను ఏర్పాటు చేయడం కానీ మైక్లో ప్రసారం చేయడం కానీ నిశిద్ధమని పంచాయతీ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.పండుగల సందర్భంలో కొంతమంది మోటూరి వారు పెద్దలు యువకులు కలిసి కమ్యూనిటీ హాల్ భవనం విషయంలో ఇది మాది మాకు సంభందించిన భవనం ప్రజలకు సంభందంలేదు ఇది మా ఇంటి పేరు కలిగిన మోటూరి వారి రామాలయం అంటూ వివాదాలు సృష్టిస్తున్నారు .ప్రజలందరికి ఉపయోగపడే ఈ ప్రభుత్వం భవనం కమ్యూనిటీ హాల్ తాళాలను మోటూరి వారి వద్దనే ఉంచుకుని వారి ఇష్టానుసా రంగాను. ప్రవరిస్తున్నారని ప్రజలు వాపోతుంన్నారు కమ్యూనిటీ హాల్లో రానున్న శ్రీ రామనవమి వేడుకలను పురస్కరించుకుని జరగనున్న వేడుకలకు మోటూరి వారి ఇంటి పేరుతో లేని ఆలయ కమిటీ పేరుతో ఫామ్ ప్లేట్ ఫెక్సి స్టిక్కర్స్ తో చందాలు వసూల్ చేస్తున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి ప్రభుత్వం నిర్మించిన భవనంకి ఇంటి పేరు పెట్టడం తప్పని ఖండిస్తూ దేవుడు దగ్గర రాజకీయాలు ఏంటని కొంతమంది పెద్దలు హిందూ భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గతంలో డబ్బులు వసూల్ చేసి ఫ్లకా బోర్డులు ఏర్పాటు చేసారని దానికి ఎవరికి లెక్కలు లేవని చెప్పరని.కమిటీ అంటే మోటూరి వారి ఇంటి పేరేనా అని స్థానిక ప్రజలు వాపోతున్నారు.ఈతకోట గ్రామంలో ఎక్కడ కూడా మోటూరి వారి ఇంటి పేరుతో రామాలయం అనేది లేదే లేదని పంచాయతీ వీధిలో అక్కడ ఉన్నది కమ్యూనిటీ హాల్ అని పలువురు వాపోతున్నారు. ఇది తప్పు అని తెలిసిన కూడా కొంతమంది పెద్దలు ప్రభుత్వం భవనాన్ని మోటూరి వారి శ్రీ కోదండ రామాలయం అంటూ ఫామ్ ప్లేట్ ఫ్లెక్సీల రూపంలో ఏర్పాటు చేసి స్టేటస్ గా పెట్టుకుని వాట్సఫ్ గ్రూపుల్లో ఫార్వాడ్ చేస్తు గ్రామంలో పచ్చని వాతావరణంలో ప్రజల మనోభావాలను దెబ్బతిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. కొంతమంది గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన కమ్యూనిటీ హాల్ విషయంలో మోటూరి వారి ఇంటి పేరును పెట్టుకోవడానికి ఎమ్మెల్యే గారి పేరును జనసేన ఇంచార్జి వారి పేరును తీసుకొస్తూన్నారని ఇదే విషయంపై స్థానిక ప్రజలు అడగగా ఇక్కడ విషయాలు వారికి సంభందం లేదని వారి అభిమానులు పలువురు నాయకులు తెలియజేశారు ఈ కమ్యూనిటీ హాల్ భవనం విషయంలో 2024 మే 3న ఎన్నికల కోడ్ ఉల్లంఘించడంపై కొంతమంది మోటూరి వారి పేర్లను పోలీసులు ఎన్నికల అధికారులు నమోదు చేసియున్నారు. ఎన్నికల వచ్చిన ప్రతీ సారి కమ్యూనిటీ హాల్ భవనంకు ఉన్న శిలా ఫలకానికి కవర్లు క్లాత్ బరకాలు కప్పుతున్నారే తప్పు ఆ ప్రభుత్వపు కమ్యూనిటీ హాల్ భవనంకు ఇంటి పేరును పెట్టిన వారిపై ఇప్పటి వరుకు చర్యలు ఎందుకు తీసుకోలేదని తాళాలు వారి వద్దనే ఉంచడం ఏంటని పిర్యాదు దారులు స్థానిక ప్రజలు వాపోతున్నారు కమ్యూనిటీ హాల్ విషయంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఇకనైనా పేర్లు నమోదు కాబడిన కొంతమంది మోటూరి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పిర్యాదు దారులు స్థానిక ప్రజలు ఉన్నత అధికారులను ప్రజాప్రతినిధులను కోరుతుం న్నారు.ఒక ప్రభుత్వ కమ్యూనిటీ హాల్ భవనం మాది అంటూ మోటూరి వారి ఇంటి పేరును పెట్టారని ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారని ఆ స్థలం మాది అంటూ మరొక ఇంటి పేరు వారు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి అది ప్రభుత్వం నిర్మించిన భవనమని కమ్యూనిటీ హాల్ భవనంకు ముందు గతంలో పూర్వం అది రామాలయం కావడంతో ప్రజలందరి కోరిక మేరకే కమ్యూనిటీ హాల్లో శ్రీ సీతా రామలక్ష్మణ హనుమాన్ విగ్రహాలను ఏర్పాటు చేసుకుని ప్రజలంతా పంచాయతీ వీధి కమ్యూనిటీ హాల్ రామాలయంగా పిలుచుకుంటున్నారు.

# ఛత్రపతి శివాజీ మహా రాజ్ కు ఘన నివాళులు



**ఉప్పల్, ఏప్రిల్ 03(న్యూస్ 9):** ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా హెచ్.బి కాలనీ మీర్పేట్ డివిజన్ లోని శివాజీ సర్కిల్ వద్ద ఛత్రపతి శివాజీ మహారాజ్ యూత్ ఫోర్స్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు సందీప్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మానికి ముఖ్య అతిదులుగా ఏనుముల మహేష్ కుమార్, పొలాస రమేష్ , బంగి లక్ష్మణ్ పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డి.ఎల్ ప్రసాద్, గోపాల్ రెడ్డి, మన్నె నరేష్ ముదిరాజ్ జంగిటి శ్రీనివాస్, గోపు రాజేశ్వర్ పటేల్, కే. రాజు, గట్టు. మహేష్, ఏనుముల. రాకేష్ ఆర్.ఎస్. ఎస్ ప్రచారక్ గోపాల్ చారీ, సాయి పవన్, ధర్మేందర్ యాదవ్, చిన్న రాకేష్, సాయి కృష్ణ బజరంగ్ దళ్, సురేష్, సోమయ్య, శివ కృష్ణ, శేషు, జనసేన నాయకులు పాండు, మనోజ్,విక్రాంత్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలందరికీ సన్నబియ్యం





**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 03** ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలందరికీ సన్నబి య్యం అందిస్తున్న కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్ , గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క ఆదేశాల మేరకు లక్ష్మీదేవిపేట గ్రామంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి డీలర్ గోగు రాజయ్య ఆహ్వానం మేరకు లక్ష్మీదేవి పేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో లక్ష్మీదేవి పేట గ్రామంలోని రేషన్ షాపు నందు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభిం చడం జరిగినది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కట్టెకోళ్ల వెంకటేష్ ఎస్టీసెల్ మండల అధ్యక్షులు మూడు వీరేష్ నాయక్ స్థానిక ఎంపిటిసి పత్రి దశరథం పిఎసిఎస్ డైరెక్టర్లు నక్క సదయ్య. ఎంబడి సదయ్య సీనియర్ నాయకులు బండ్ల రాజయ్య ముడిగే బంగారి చిర్ర వీరస్వామి యూత్ నాయకులు మద్దెల రమేష్. బండ నితిన్ తదితరులు పాల్గొన్నారు

## ఇలా చేస్తే ఇంట్లోకి బల్లులు రావు..!



సాధారణంగా కిటికీలు, వెంటిలేటర్ల నుంచి బల్లులు ఇంట్లోకి వచ్చేస్తూ ఉంటాయి. వీటిని సులువుగా బయటికి పంపేందుకు నిపుణులు ఈ చిట్కాలు చెబుతున్నారు. బల్లి ఉన్న గదిలో కొన్ని వెల్లుల్లి రెబ్బలు లేదా సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలను ఓ గిన్నెలో వేసి ఉంచితే వాటి ఘాటుకి బల్లులు బయటికి వెళ్లిపోతాయి. గిన్నెలో పది నుంచి పన్నెండు మిరియాలు వేసి అవి మునిగేదాకా నీళ్లు పోసి రాత్రంతా నానబెట్టాలి. ఈ నీటిని స్ప్రే బాటిల్‌లో పోసి బల్లులు ఉన్నచోట పిచికారీ చేస్తే బల్లులు వెళ్లిపోతాయి. ఒక గిన్నెలో రెండు చెంచాల కాఫీ పొడి, కొద్దిగా పొగాకు వేసి కొన్ని నీళ్ల చుక్కలు చల్లి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని చిన్న ఉండలుగా చేసి గది మూలల్లో ఉంచితే బల్లులు వెళ్లిపోతాయి. మళ్లీ రావు కలరా వుండలను ఇంట్లో అక్కడక్కడ ఉంచితే వాటి వాసనకు బల్లులు వెళ్లిపోతాయి. ఇంట్లో బూజులు లేకుండా తరచూ శుభ్రం చేసుకుంటూ ఉంటే బల్లులు రావు.

## మొటిమలు తగ్గటం ఎలా?



చాలా మందికి ముఖంపై చిన్న మొటిమలు వస్తూ ఉంటాయి. అయితే చాలా సార్లు వీటికి కారణం తెలియదు. కారణం తెలియకుండా వీటి నివారణకు ప్రయత్నించటం కూడా సరికాదు. అందువల్ల ఈ మొటిమలు రావటానికి కారణాలేమిటో తెలుసుకుందాం .రెండు రకాలు..

ముఖంపై వచ్చే మొటిమలు చర్మంపై ఉన్న రంధ్రాలు పూడుకుపోవటం వల్ల రావచ్చు. లేకపోతే హార్మోన్ల సమతౌల్యం దెబ్బతినటం వల్ల కూడా రావచ్చు. చాలా సందర్భాలలో అమ్మాయిలలో రుతుస్రవం ప్రారంభమయిన సమయంలో హార్మోన్లలో వచ్చే తేడా వల్ల ఈ మొటిమలు వస్తాయి.

అయితే హార్మోన్ల సమతౌల్యం దెబ్బతిన్నప్పుడు- ఆడ, మగ అనే తేడా లేకుండా ఈ పొక్కులు వచ్చే అవకాశముందంటున్నారు వైద్య నిపుణులు. ఈస్ట్రోజెన్, ప్రొజిస్టిరాయిన్, యాండ్రోజిన్ వంటి హార్మోన్లలో తేడా వచ్చినప్పుడు- శరీరంలో శీబం అనే రసాయన ఉత్పత్తి పెరుగుతుంది. దీని వల్ల చర్మంపై ఉన్న రంధ్రాలు పూడుకుపోతాయి. దీని వల్ల మొటిమలు ఏర్పడతాయి.

తేడా ఏమిటి?చర్మ సంబంధ సమస్యల వల్ల వచ్చే మొటిమలు వెంటనే తగ్గిపోతాయి. ఇవి శరీరంలో ఏ ప్రాంతంలోనైనా రావచ్చు. ఆసాధారణంగా వీటి పై భాగంపై తెల్లని లేదా నల్లని బొడిపలు ఉంటాయి. కానీ హార్మోన్ల వల్ల వచ్చే మొటిమలు- ముఖం కింది భాగంలోను, గెడ్డం మీద, మెడ మీద ఏర్పడతాయి. వీటిని గోకితే మంట ఏర్పడుతుంది. ఇవి మామూలు క్రీముల వల్ల తగ్గిపోవు. వైద్యులు వీటి కోసం ప్రత్యేకమైన క్రీములను నిర్దేశిస్తారు.

చికిత్సలేమిటి?

టీ ట్రీ ఆయిల్:టీ ట్రీ ఆయిల్ వల్ల మొటిమలు తగ్గుతాయి. ప్రతి రోజు క్రమం తప్పకుండా వారం రోజులు రాసుకుంటే కొంత ఫలితం కనిపిస్తుంది.

అలోవీరా:అలోవీరా వల్ల చర్మంపై ఉన్న దద్దుర్లు తగ్గుతాయి. చర్మం మెరుస్తుంది.

గ్రీన్ టీ:గ్రీన్‌టీ డికాక్షన్‌ను రాయటం వల్ల చర్మంపై ఎరుపు తగ్గుతుంది

## నారింజ తొక్కతో నాజూకు!

నారింజ పండ్లు తింటూ రుచిని ఆస్వాదిస్తారు. కానీ ఆ తొక్కతో ఏముందిలే అని ఏరి పారేస్తారు. మీకో విషయం తెలుసా నారింత తొక్కను ఎండబెట్టి పొడి చేసుకుంటే.. హాయిగా ఫేస్‌మాస్క్‌గానూ ఉపయోగించుకోవచ్చు. ఎ-విటమిన్, సి-విటమిన్ ఉండే నారింజ తొక్కల పొడితో నాజూగ్గానూ తయారు కావొచ్చిలా బౌల్‌లో టేబుల్ స్పూన్ నారింజ తొక్కల పొడితో పాటు టేబుల్ స్పూన్ పెరుగు వేసి చూర్ణం చేయాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి అరగంట తర్వాత కడిగేయాలి. ఇలా తరచూ చేస్తుంటే చర్మం కాంతివంతంగా తయారవుతుంది. టేబుల్ స్పూన్ ఆరెంజ్ పీల్ పొడిలోకి టీస్పూన్ తేనె, కొద్దిగా రోజ్‌వాటర్ కలిపి ముఖానికి పట్టించుకోవాలి. ఇలా చేస్తే చర్మం మృదువుగా తయారవుతుంది. నారింజ తొక్క పొడిలోకి అంతే పరిమాణంలో సున్నిపిండి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని చర్మానికి పట్టిస్తే మృతకణాలు తొలగిపోతాయి. బౌల్‌లో టేబుల్ స్పూన్ ఆరెంజ్ పీల్ పొడిలో, టేబుల్ స్పూన్ కొబ్బరినూనె, టేబుల్ స్పూన్ పాలు కలిపి చూర్ణం చేసుకోవాలి. దీన్ని ముఖానికి పట్టించి ఆరిన తర్వాత మంచి నీళ్లతో శుభ్రం చేసుకుంటే మొటిమలు తగ్గిపోతాయి. ముందుగా ఆరెంజ్ పీల్ పౌడర్‌ను టేబుల్ స్పూన్ తీసుకోవాలి. ఇందులో టేబుల్ స్పూన్ నిమ్మరసం కలిపి చూర్ణం చేయాలి. అవసరమైతే పేస్ట్‌కు తగినట్లు నిమ్మరసం వేసుకోవచ్చు. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టిస్తే మచ్చలు మాయమవుతాయి. బౌల్‌లో టేబుల్ స్పూన్ ఆరెంజ్ తొక్కల పొడిని తీసుకుని అందులో టీస్పూన్ చక్కెర, టీస్పూన్ ఆలివ్ ఆయిల్ వేసి చూర్ణం చేసుకోవాలి. ఇది స్క్రబ్‌లా ఉపయోగపడుతుంది. చర్మం మీద స్క్రబ్‌లా అప్లయ్ చేసుకోవటం వల్ల మృతకణాలు తొలగిపోతాయి. ఫ్రెష్‌గా అనిపిస్తుంది. ఆరెంజ్ పీల్ పౌడర్‌ను నీళ్లతో కలిపి ముఖానికి పట్టించుకుంటే చాలు.. చర్మంలో నూనె శాతం తగ్గుతుంది. యువీ కిరణాల బారిన నుంచి రక్షించే గుణం ఈ పొడికి ఉంది. ఇందువల్ల వృద్ధాప్యఛాయలు త్వరగా దరిచేరవు.

# కమ్యూనిటీ ప్యూర్ వాటర్ ప్లాంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభోత్సవం






**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 03** వెంకటాపూర్ మండలం పాలంపేట జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో కమ్యూనిటీ ప్యూర్ వాటర్ ప్లాంట్ ప్రారంభించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సమిండ్ల వీరేందర్ అధ్యక్షత వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో కమ్యూనిటీ ప్యూర్ వాటర్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ చెవిటి శ్రీను మరియు పాలంపేట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భవ్య రిబ్బన్ కట్ చేసి వాటర్ ప్లాంట్ ను ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ నేటి సమాజంలో భూగర్భ జలాలు తగ్గిపోవడం వలన మరియు ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల వలన నీటి కాలుష్యం ఎక్కువగా అవుతున్నది ఇందువలన కలుషిత నీటిని త్రాగడం వలన పిల్లలు సీజనల్ వ్యాధులకు గురవుతున్నారు మనం త్రాగే నీటిని సురక్షితమైన నీటిని మాత్రమే త్రాగవలెను అందువలన ప్రతి ఒక్కరూ ప్రతి నీటి చుక్కను సేవ్ చేసి భావితరాలకు అందించాలని వారు కోరారు కమ్యూనిటీ ప్యూర్ వాటర్ ప్లాంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెట్టడం వలన ప్రాథమిక పాఠశాల పిల్లలు అంగన్వాడి పిల్లలు ప్రతి ఒక్కరికి కూడా మినరల్ వాటర్ ద్వారా ఎంతో ఆరోగ్యంగా ఆనందంగా ఉంటారని వారు తెలియజేశారు ఇట్టి ప్లాంటును మనం సక్రమంగా నిర్వహిస్తూ కాపాడుకోవాలని వారు తెలియజేసినారు ఇట్టి కార్యక్రమంలో సభాధ్యక్షులు వీరేందర్ గారు మంచి నీటిని వృధా చేస్తే కన్నీరు కూడా మానవులకు మిగలదు అని వారు అభిప్రాయం వ్యక్తం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ సిహెచ్ శ్రీను ఎన్ స్వప్న డిహెచ్ఈడబ్ల్యూ స్వర్ణలత డిసిపియు డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్. ఎన్ గీత చైల్డ్ వెల్ఫేర్ సూపర్వైజర్. పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్.శ్రీనివాస్ . అనిల్ కుమార్. కే రవి. ఏం సంతోష్ ప్రశాంత్ శివరంజని మహేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలి





**నూతన పరిజ్ఞానంతో విద్యార్థులకు విద్యాబోధన.**
**కష్టపడే వారికి ఏలాంటి వ్యాధులు దరి చేరవు.**
**హాస్టల్లు ఇల్లు లాంటివి.**
**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 03** విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు చదువుకుంటూనే చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలని, జిల్లాలో నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన అందించడం జరుగు తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురు వారం తాడ్వాయి మండలంలోని ప్రభుత్వ గిరిజన అశ్రమ బాలి కల పాఠశాల, జూనియర్ కళాశాలను ,పంచాయతీ రాజ్, గ్రామీ ణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా , గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్, సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ విద్యా బోధన చేస్తున్న విద్యార్థిని విద్యార్థులు తమ తమ హాస్టల్ లను ఇల్లు లాగా చూసుకుంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కష్టపడే ప్రతి వ్యక్తికి ఎలాంటి వ్యాధులు సోకవని అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాయామం చేస్తూ ధరుడ్యాం పెంపొందించుకోవాలని సూచించారు. గత కొద్ది నెలల క్రితం పలు కంపెనీల సహకారంతో పాఠశాలలోని విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా విద్యా బోధన చేయడానికి అవకాశాలను మెరుగుపరచడం జరిగిందని, రానున్న రోజులలో ఆశ్రమ పాఠశాలలో సైతం కంప్యూటర్ ద్వారా నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన చేయడం జరుగుతుందని అన్నారు. పట్టణ ప్రాంతాల్లోని విద్యార్థులకు త్వరగా తిన ఇంగ్లీష్ రావడానికి కంప్యూటర్లు ఎంతగానో దోహదపడుతున్నాయని, ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సైతం సులభతరంగా ఇంగ్లీష్ నేర్చుకోవడానికి చర్యలు తీసుకుంటు న్నామని అన్నారు. ములుగు మండలం జగ్గన్నపేట, తాడువాయి మండలంలోని ఆశ్రమ కళాశాలలకు అధికారికంగా అనుమతి వచ్చిందని, చిన్నతనం నుండే కంప్యూటర్ ధ్యానం నేర్చుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరికి ఎంత జ్ఞానం ఉన్నప్పటికీ ఇంగ్లీష్, కంప్యూటర్ జ్ఞానం లేని పక్షంలో అంత వృధా అవుతుందని, రానున్న రోజులలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్లు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో ఎంత ఎత్తు ఎదిగిన ఒదిగి ఉండాలని, పదిమందికి సహాయం చేసేలా, మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు, ఇతరులు గౌరవించే విధంగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు పెంపొందించే విధం గా సంబంధిత ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలకు చేరుకున్న మంత్రికి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం 15 కంప్యూటర్లు కలిగి ఉన్న ల్యాబ్ ను ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుహాసిని, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ధనిక రాష్ట్రంలో 84శాతం పేదలా?

తెలంగాణ ధనిక రాష్ట్రమని, తలసరి ఆదాయం లెక్కన దేశంలో మొదటిస్థానంలో ఉందని మన నాయకులు గొప్పగా చెపుతుం టారు. అయితే ఇంతవరకు 90 లక్షల రేషన్ కార్డులు మంజూరు కాగా, కొత్తగా ఇంకా 10 లక్షల కార్డులు ఇవ్వబోతు న్నారు. ప్రభుత్వం ప్రకారం తెలంగాణలో 84శాతం జనాభాకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం సరఫరా ఉగాది నాడు ఆరంభమైంది. ఈ లెక్కన రాష్ట్ర జనాభాలో 84శాతం మంది పేదవారే. స్వాతంత్ర్యం వచ్చి దేశ విభజన జరిగినప్పుడు పంజాబ్ రాష్ట్రంలో మంచి పంటలు పండే భూములు పాకిస్తాన్‌కు వెళ్లాయి. దానితో దేశంలో తిండిగింజల కొరత ఏర్పడింది. మొదటి పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ భాక్రానంగల్ వంటి బహుళార్థ సాధక ప్రాజెక్టులు నిర్మించడంతో ఆహారధాన్యాల దిగుబడి పెరిగింది. అయినా, పెరుగుతున్న జనాభాకు అది సరిపోక ఆహార కొరత నెలకొంది. అప్పటి పరిస్థితుల్లో పేదలకు ఆహారభద్రత కల్పించడానికి 1955లో ప్రజాపంపిణీ వ్యవస్థ ఏర్పాటు చేసి, పేదలకు రేషన్‌కార్డుల ద్వారా సబ్సిడీపై ఆహారధాన్యాలు పంపిణీ చేశారు. అయితే ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగినా, పేదలకు ఆహారధాన్యాలు సరిగా అందలేదు. దీనిని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం 2013లో ప్రజలకు ఆహారధాన్యాలు సబ్సిడీపై అందించడానికి నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ (జాతీయ ఆహార భద్రత చట్టం) తీసుకొచ్చింది. దీనితో రాష్ట్రాలకు కావలసిన ఆహారధాన్యాలు, కిరోసిన్ వంటివి కేంద్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్నది. తెలంగాణ ఏర్పడ్డాక, రాష్ట్రానికి ప్రతినెలా ఒక లక్ష ఆరువేల టన్నుల బియ్యం, 4,300 టన్నుల గోధుమలు, 5 వేల టన్నుల చక్కెర వంటివి కేంద్రం ఇచ్చింది. 2015 ఏప్రిల్ నుంచి కేంద్రం ఇచ్చిన బియ్యం, గోధుమలకు అదనంగా రాష్ట్రం మరో 56 వేల టన్నుల బియ్యం, 8 వేల టన్నుల గోధుమలు ప్రతి నెల ప్రజా పంపిణీ వ్యవస్థకు అందజేసింది.

అదీకాక కేంద్రం ఇచ్చే కార్డు ఉన్న కుటుంబంలో ప్రతి వ్యక్తికి 5 కిలోల బియ్యం ఇవ్వగా, రాష్ట్రం ఇంకో కిలో బియ్యం తన వంతు వాటాగా కలిపి ఆరు కిలోలు ఇస్తున్నది. ఈ చర్య రాజకీయ లబ్ధి కోసం తీసుకున్నదే కాని, నిజంగా అవసరం ఉన్నదా అని చూడలేదు. కరోనా సమయం నుంచి కేంద్ర ప్రభుత్వం దేశంలోని 80 కోట్ల కుటుంబాలకు ఉచితంగా ఆహారధాన్యాలు సరఫరా చేస్తున్నది. అందులో భాగంగా తెలంగాణలో కేంద్రం తరపున 55 లక్షల కార్డుల ద్వారా కోటి 92 లక్షల జనాభాకు ఉచితంగా రేషన్ అందజేస్తున్నది. దీనికి అదనంగా రాష్ట్రం 35లక్షల రేషన్ కార్డుల ద్వారా 90 లక్షల మందికి రేషన్ అందజేస్తున్నది. అంటే మొత్తం 90 లక్షల రేషన్ కార్డులతో సుమారు 2కోట్ల 82లక్షల మందికి రేషన్ అందిస్తున్నారు. దీనికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఇంకో 10 లక్షలు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నది. దానితో రాష్ట్రంలో మొత్తంగా ఒక కోటి రేషన్ కార్డులతో సుమారు 3.12 కోట్ల జనాభాకు రేషన్ ఇస్తున్నారు. ఇంతకు పూర్వం దొడ్డు బియ్యం ఇవ్వగా, ఉగాది నుంచి సన్నబియ్యం ఇస్తున్నారు. దేశంలో నీతీఆయోగ్ లెక్కల ప్రకారం జనాభాలో 3.74శాతం ప్రజలు అతి పేదలుగా ఉన్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న జనాభా ఏ లెక్కన చూసినా 20శాతం లోపే. అటువంటి పరిస్థితిలో ఉచితంగా సన్నబియ్యం 84శాతం ప్రజలకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అందజేయడమంటే ప్రజాధనాన్ని వృధాచేయడమే. బోగస్ రేషన్ కార్డులు తొలగించినా కేంద్రం ఇచ్చే ఆహారధాన్యాలు సుమారు 2 కోట్ల మందికి అంటే జనాభాలో 50శాతం మందికి సరిపోతాయి. అదనంగా రాష్ట్రం ప్రజాపంపిణీ వ్యవస్థపై ఏ విధమైన ఖర్చు చేయాల్సిన పని లేదు.

గత సంవత్సరం ప్రజాపంపిణీ వ్యవస్థ కొరకు 3 వేల కోట్లు ఖర్చు అయింది. ఇప్పుడు సన్నబియ్యం ఇస్తున్నారు కాబట్టి ఈ ఖర్చు 5 వేల కోట్ల వరకు చేరవచ్చు. రేషన్ కార్డు కొరకు అర్హత మొదట్లో గ్రామీణ ప్రాంతాలలో 2.5 ఎకరాల మాగాణి లేదా 5 ఎకరాల మెట్ట, అలాగే పట్టణ ప్రాంతాలలో సాలీనా ఆదాయం 1.5 లక్షల లోపుగా నిర్ణయించగాబీ దానిని 3.5 ఎకరాల మాగాణి, 7.5 ఎకరాల మెట్టకు పెంచారు. అలాగే పట్టణ ప్రాంతాలలో సాలీనా ఆదాయం 2 లక్షలకు పెంచారు. ప్రభుత్వ, ప్రైవేటు, పొరుగుసేవ ఉద్యోగులు, సెల్ఫ్ ఎంప్లాయిడ్ వ్యక్తులు, ప్రభుత్వ పెన్షన్‌దారులు వంటివారు రేషన్ కార్డు పొందడానికి అనర్హులు. నేడు తెలంగాణలో 90శాతం ఇళ్ళలో టీవీ, మోటారుసైకిల్ వంటివి ఉన్నాయి. పట్టణ ప్రాంతాలలో సేవారంగం, పొరుగు సేవలలో చాలామంది ఉపాధి పొందుతున్నారు. ఈ మధ్య సుప్రీంకోర్టు... ప్రభుత్వాలు ఉచితాల పేరుతో ప్రజాధనం ఖర్చు చేస్తూ ప్రజలను సోమరిపోతులుగా చేస్తున్నది అన్నది. తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాదులో స్థానికులు పనిచేయకపోవడంతో చాలామంది కూలీలు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ పనిచేస్తున్నారు. అంటే సుప్రీంకోర్టు వారు చెప్పింది తెలంగాణకు వర్తిస్తుంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బోగస్ రేషన్ కార్డులు ఏరివేసి, రాష్ట్ర జనాభాలో 50శాతం జనాభాకు మాత్రమే రేషన్ అందేటట్లు చర్యలు తీసుకోవాలి. తెలంగాణలోని 84శాతం జనాభాకు కోటి రేషన్ కార్డుల ద్వారా ఉచితంగా సన్నబియ్యం ఇవ్వడమంటే రాష్ట్ర ఖజానాపై పెనుభారం పడుతుంది. ప్రజలను సోమరిపోతులుగా మారుస్తుంది. ప్రస్తుతం కేంద్రం కోటి 92 లక్షల మందికి ఉచితంగా ఇచ్చే బియ్యం సరిపోతుంది. నేడు బియ్యం కన్నా పప్పు దినుసులు, వంట నూనె కోసం అధికంగా ఖర్చు చేయాల్సి వస్తున్నది. ఈ రెండూ కూడ తక్కువ ధరలో ఈ 50శాతం జనాభాకు ఇచ్చినా మేలే. ప్రభుత్వం ప్రజల ధనానికి ఒక కస్టోడియన్ మాత్రమే. రాజకీయ లబ్ధికై ప్రజాధనాన్ని ఖర్చు చేయడాన్ని ప్రజలు సమర్థించరు.

## తాజా సర్వే రిపోర్టు బ్యాకప్ లో మనం తోపులం



**బ్రిటన్ :**ఆసక్తికర సర్వే రిపోర్టు ఒకటి వెల్లడైంది. మారిన సాంకేతికత కారణంగా డిజిటల్ డేటా అన్నది కీలకంగా మారింది. నిజానికి ఈ రోజున ప్రపంచం నడుస్తున్నదే డేటా చుట్టూ. ఆ మాటకు వస్తే సైబర్ నేరగాళ్లు సైతం ఈ డేటాతోనే పలువురిని దోచుకుంటున్న దుస్థితి. ఇలాంటి వేళ డేటాను సురక్షితంగా బ్యాకప్ చేసుకొని ఉండటం.. నేరగాళ్లకు అందుబాటులో లేకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇదిలా ఉంటే.. డేటా బ్యాకప్ విషయంలో ప్రపంచంలోనే భారతీయులు ముందున్న విషయం తాజా రిపోర్టులో వెల్లడైంది. డేటా బ్యాకప్ కు సంబంధించి పలు దేశాల్లో వెస్ట్రన్ డిజిటల్ సంస్థ సర్వే నిర్వహించింది.డేటా బ్యాకప్ చేస్తున్న దేశాల్లో భారత్ మిగిలిన దేశాల కంటే ముందు ఉన్నట్లుగా తేలింది. తాజా రిపోర్టు ప్రకారం అత్యధికంగా 30 శాతం మంది భారతీయులు నిత్యం తమ డేటాను బ్యాకప్ చేసుకుంటున్నారని.. తర్వాతి స్థానాల్లో అమెరికన్లు 27 శాతం.. బ్రిటన్ దేశస్తులు 23 శాతంతో ఉన్నట్లుగా గుర్తించారు. భారతీయుల్లో 77 శాతం మంది డేటా బ్యాకప్ కోసం క్లౌడ్ స్టోరేజీని వాడుతున్నట్లుగా తమకు చెప్పారని సర్వే రిపోర్టు పేర్కొంది.మొబైల్ తో సహా డివైజ్ లు పాడైన కారణంగా.. అనుకోకుండా డిలీట్ చేసిన కాణంగా.. సైబర్ దాడుల కారణంగా తమ డేటాను పోగొట్టుకున్నట్లుగా సర్వేలో పాల్గొన్న భారతీయుల్లో 71 శాతం చెప్పినట్లుగా పేర్కొన్నారు. అంతేకాదు.. డేటా బ్యాకప్ కోసం మూడు పద్దతుల్ని ఫాలో అవుతున్నట్లుగా పేర్కొంది. డేటాకు సంబంధించి మూడు కాపీలను పెట్టుకోవాలని.. రెండింటిని వేర్వేరు డివైజ్ లతో స్టోర్ చేసుకోవటం.. ఒక సాఫ్ట్ కాపీని క్లౌడ్ వంటి స్టోరేజీలో నిల్వ ఉంచుకునే వ్యూహాన్ని ఫాలో అవుతున్నట్లుగా వెల్లడించింది.

## శాతవాహన, సిల్చార్ ఎక్స్ ప్రెస్ ప్రయాణికులకు బిగ్ అలర్ట్



**సికింద్రాబాద్ :**దక్షిణ మధ్య రైల్వే పరిధిలో నడిచే రెండు కీలక రైళ్ల రూట్స్ లో మార్పు జరిగింది. ఇప్పటివరకూ సికింద్రాబాద్ స్టేషన్ నుంచి రాకపోకలు సాగిస్తున్న ఈ రెండు రైళ్లను ఇకపై కాచిగూడ, చర్లపల్లి స్టేషన్ల నుంచి రాకపోకలు సాగించే విధంగా మార్పు చేశారు. ఈ మార్పులు ఎప్పటి నుంచో అమల్లోకి వస్తాయన్న దానిపై ఇవాళ దక్షిణ మధ్య రైల్వే అధికారులు స్పష్టమైన ప్రకటన చేశారు. కాబట్టి ఈ రైళ్లలో ప్రయాణించే వారు ఈ మార్పులు గమనించాల్సి ఉంటుంది.విజయవాడ జంక్షన్ లో ఉదయం 6.25కు బయలుదేరి మధ్యాహ్నం 12.55కు సికింద్రాబాద్ స్టేషన్ కు చేరాల్సిన శాతవాహన ఎక్స్ ప్రెస్ రూటులో మార్పు చేశారు. ఈనెల 15వ తేదీ నుంచి శాతవాహన ఎక్స్ ప్రెస్ రైలును సికింద్రాబాద్ స్టేషన్ కు కాకుండా కాచిగూడ స్టేషన్ కు మళ్లిస్తున్నారు. అలాగే అదే రోజు సికింద్రాబాద్ స్టేషన్ నుంచి సాయంత్రం 4 గంటలకు బయలుదేరే శాతవాహన ఎక్స్ ప్రెస్ రైలును కూడా కాచిగూడ నుంచి బయలుదేరేలా మార్పు చేశారు.అలాగే సికింద్రాబాద్-సిల్చార్ మధ్య ప్రయాణించే ఎక్స్ ప్రెస్ రైలును సైతం ఇకపై చర్లపల్లి స్టేషన్ కు ప్రయాణించేలా మార్పు చేశారు. ఈ నెల 9వ తేదీ నుంచి రాత్రి 7.30కి సిల్చార్ లో బయలుదేరే రైలును చర్లపల్లికి మరుసటి రోజు తెల్లవారు జా మున 4.20కి చేరుకునేలా షెడ్యూల్ చేశారు. అలాగే ఈ నెల 12వ తేదీ నుంచి చర్లపల్లిలో సాయంత్రం 4.50కి బయలుదేరే ఎక్స్ ప్రెస్ రైలును రాత్రి 11.40కి సిల్చార్ చేరుకునేలా షెడ్యూల్ చేశారు.

## ముస్లిం విద్యార్థులకు ఏపీ వక్ఫ్ బోర్డు గుడ్ న్యూస్



**విజయవాడ :**దేశవ్యాప్తంగా వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై చర్చ జరుగుతున్న వేళ పార్లమెంట్ లో దీనికి మద్దతిస్తున్న కూటమి ప్రభుత్వం ఏపీలో కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీ వక్ఫ్ బోర్డు తరపున ముస్లిం విద్యార్థులకు గుడ్ న్యూస్ చెప్పింది. పేదరికం కారణంగా ప్రతిభ ఉండీ ఉన్నత చదువులు చదు వుకోలేక పోతున్న ముస్లిం విద్యార్థుల్ని దృష్టిలో ఉంచుకుని వారికి ఉచితంగా ఇంటర్ విద్య అందించాలని ఏపీ వక్ఫ్ బోర్డు నిర్ణయించింది. అయితే దీనికి కొన్ని షరతులు ఉన్నాయి.పదో తరగతి పాసైన ముస్లిం విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో టాలెంట్ టెస్ట్ నిర్వహించడం ద్వారా ప్రతిభావంతుల్ని ఎంపిక చేసి వారికి ఉచితంగా ఇంటర్ విద్యను అందించేందుకు వక్ఫ్ బోర్డు నిర్ణయించింది. విజయవాడలో తాజాగా జరిగిన వక్ఫ్ బోర్డు భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నారు. వక్ఫ్ బోర్డు పూర్తిగా సొంత నిధులతో ముస్లిం విద్యార్థులకు ఉచిత ఇంటర్ విద్యా పథకాన్ని చేపట్టబోతోంది. ఇలా ఉచితంగా అందించే విద్యలో నీట్, జేఈఈ కోచింగ్ కూడా ఉచితంగానే ఇస్తారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే టాలెంట్ టెస్ట్ లో ఎంపికైన విద్యార్థులకు వారు ఎంచుకున్న కార్పోరేట్ కాలేజీలతో ఇలా ఉచితంగా ఇంటర్ లో చేరే అవకాశం కల్పిస్తారు. ఆయా కాలేజీలకు అయ్యే ఖర్చును వక్ఫ్ బోర్డు స్వయంగా చెల్లించబోతోంది. ఈ మేరకు ఆయా కాలేజీలతో చర్చలు కూడా జరిపినట్లు తెలుస్తోంది. తద్వారా విద్యార్థులపై ఎలాంటి భారం పడకుండానే ఇంటర్ తో పాటు జేఈఈ, నీట్ కోచింగ్ కూడా లభించబోతోంది. వచ్చే విద్యాసంవత్సరం నుంచే ఈ నిర్ణయం అమలు చేయబోతున్నారు. అంటే ప్రస్తుతం పదో తరగతి పరీక్షలు రాసిన ముస్లిం విద్యార్థులు వక్ఫ్ బోర్డు నిర్వహించే టాలెంట్ టెస్ట్ రాసేందుకు అర్హులవుతారు.

## మేడ్చల్ కలెక్టరేట్ కు బాంబు బెదిరింపు



**మేడ్చల్, ఏప్రిల్ 3 :** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కు ఇవాళ బాంబు బెదిరింపు వచ్చింది. జిల్లా కలెక్టర్ గౌతం మెయిల్ కు ఈ మెయిల్ వచ్చినట్టు తెలిసింది. కలెక్టరేట్ ను మధ్యాహ్నం 3:30 గంటలకు కలెక్టరేట్ ను బాంబులు పెట్టి లేపేయడంతో పాటు కలెక్టర్ ను కూడా చంపేస్తామని మెయిల్ లో మెన్షన్ చేసినట్టు సమాచారం.ఈ విషయం బయటికి పొక్కడంతో కలెక్టరేట్ సిబ్బంది ఉలిక్కి పడ్డారు. గుంపులు గుంపులుగా చేరి చర్చించుకోవడం విశేషం. విషయం తెలుసుకున్న పోలీసులు కూడా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ను కలిసివెళ్లారు. దీనిపైన జిల్లా కలెక్టర్ గౌతం కలెక్టరేట్ లో ఎమర్జెన్సీ మీటింగ్ పెట్టి చర్చించారు. కాగా, ఈ బెదిరింపు కరీంనగర్ జిల్లా నుంచి లక్ష్మణ్ రావు అనే వ్యక్తి నుంచి (70) వచ్చినట్టు అధికార వర్గాల సమాచారం. ఇతను మాజీ మావోయిస్టు అయినట్టు మెయిల్ లో వచ్చిన సమాచారం బట్టి తెలుస్తోంది. అంతేకాకుండా, మెయిల్ చివరన ముస్లిం నినాదం కూడా పెట్టినట్టు అధికార వర్గాల నుంచి తెలిసిన సమాచారం.

# విదేశీ విద్యార్థులను ఏరివేయడానికి 'ఏఐ'



**అమెరికా:**మెరికాలోని వందలాది మంది అంతర్జాతీయ విద్యార్థులను ట్రంప్ ప్రభుత్వం టార్గెట్ చేస్తోంది. విద్యార్థులకు తమవీసాలు రద్దు చేయబడ్డాయని తెలియజేస్తూ ఇమెయిల్‌లు అందాయి. అంతేకాకుండా హెూమ్ యాప్‌ను ఉపయోగించి స్వ యంగా దేశం విడిచి వెళ్లాలని వారికి ఆదేశాలు జారీ చేయబడ్డాయి. విశ్వవిద్యాలయ ప్రాంగణాల్లో చోటుచేసుకున్న పాలస్తీనా అనుకూల కార్యకలాపాలు , యూదు వ్యతిరేక కార్యకలాపాలు చేసిన విద్యార్థులను బహిష్కరించేందుకు ఏఐని ట్రంప్ ప్రభుత్వం వాడతోంది. ట్రంప్ పరిపాలన హయాంలో ప్రారంభమైన ఈ విధానం ఇప్పుడు మరింత తీవ్రతరం కావడం ఆందోళన కలిగిస్తోంది.ఈ వ్యవహారంలో మరింత కలవరపరిచే అంశం ఏమిటంటే హమాస్ లేదా ఇతర నిర్దేశిత ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇస్తున్నట్లు కనిపించే విదేశీ విద్యార్థులను గుర్తించి బహిష్కరించడానికి అమెరికా ప్రభుత్వం అత్యాధునికమైన సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులతో పాటు, దేశ వ్యతిరేకంగా పరిగణించబడే సోషల్ మీడియా పోస్ట్‌లను షేర్ చేసిన లేదా లైక్ చేసిన వారికి కూడా ఈ వీసా రద్దు ఇమెయిల్‌లు పంపబడ్డాయి.విదేశీ విద్యార్థుల సోషల్ మీడియా ప్రొఫైల్‌లను క్షుణ్ణంగా పరిశీలించడానికి స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఎవరైనా విద్యార్థి తమ సోషల్ మీడియా ఖాతాల్లో అభ్యంతరకరమైన సమాచారాన్ని కలిగి ఉన్నట్లు తేలితే, దానిని రికార్డ్ చేయడానికి స్క్రీన్‌షాట్‌లు తీయబడుతున్నాయి. విద్యార్థుల సోషల్ మీడియాను నిరంతరం పర్యవేక్షించడానికి ఉపయోగించడం ఇప్పుడు గోప్యత , వాక్ స్వాతంత్ర్యం వంటి ప్రాథమిక హక్కుల గురించి తీవ్రమైన ఆందోళనలను రేకెత్తిస్తోంది.ఈ చర్యను విద్యార్థులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇది అమెరికా రాజ్యాంగంలోని మొదటి సవరణ ద్వారా పౌరులకు లభించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును స్పష్టంగా ఉల్లంఘిస్తోందంటున్నారు. నిరూపితమైన ముప్పు కలిగిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకోకుండా, కేవలం తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే వారిని లక్ష్యంగా చేసుకోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా ఈ విధానం అంతర్జాతీయ విద్యార్థులపై అసమానమైన ప్రభావం చూపుతుందని, వారి రాజకీయ అభిప్రాయాలను నేరంగా పరిగణించే ప్రమాదం ఉందని న్యాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒక ప్రజాస్వామ్య దేశంలో భావ ప్రకటనా స్వేచ్ఛను పరిమితం చేయడం సరైనది కాదని వారు అభిప్రాయపడుతున్నారు.విద్యార్థులు కేవలం తమ అభిప్రాయాలను సోషల్ మీడియాలో వ్యక్తం చేసినందుకు లేదా ఒక నిరసనలో పాల్గొన్నందుకు వారి వీసాలను రద్దు చేయడం అన్యాయమని వారు అంటున్నారు. ఇది అంతర్జాతీయ విద్యార్థులలో భయాన్ని కలిగిస్తుందని, వారు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి వెనుకడుగు వేసేలా చేస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

న్యాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ విధానం అంతర్జాతీయ విద్యార్థులకు మాత్రమే ప్రత్యేకంగా వర్తింపజేయడం వివక్షాపూరితమైన చర్యగా చెబుతున్నారు.. అమెరికా పౌరులు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేయడానికి అనుమతించబడినప్పుడు, అదే అభిప్రాయాలను వ్యక్తం చేసినందుకు విదేశీ విద్యార్థులపై చర్యలు తీసుకోవడం చట్టవిరుద్ధం కావచ్చు. అంతేకాకుండా సాంకేతికతను ఉపయోగించి సోషల్ మీడియాను పర్యవేక్షించడం.. దాని ఆధారంగా వీసాలను రద్దు చేయడం సరైన న్యాయ ప్రక్రియను అనుసరించడం లేదని కొందరు వాదిస్తున్నారు.మొత్తం మీద అమెరికాలో అంతర్జాతీయ విద్యార్థుల వీసాలను రద్దు చేసేందుకు సాంకేతికతను ఉపయోగించడం అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఇది గోప్యత, వాక్ స్వాతంత్ర్యం మరియు సమానత్వం వంటి ప్రాథమిక హక్కులకు విరుద్ధమా అనే చర్చ జరుగుతోంది. ఈ విధానం అంతర్జాతీయ విద్యార్థుల భవిష్యత్తుపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి. అయితే, ఇది భావ ప్రకటనా స్వేచ్ఛకు ప్రాధాన్యతనిచ్చే తప్పదు.

# దేశ విభజన...సోనియా నోట పెద్ద మాట

**న్యూఢిల్లీ :**అఖండ భారతం ఎన్ని విధాలుగా విడిపోయి ఇబ్బంది పడుతున్నదో అందరికీ తెలిసిందే. బ్రిటిష్ వారి రూలింగ్ ఉండగానే 18వ శతాబ్దం మధ్యలోనే ఆఫ్ఘనిస్తాన్ ని వేరు చేశారు. ఇక 1947 నాటికి పాకిస్థాన్ గా ప్రత్యేక దేశం ఏర్పడి భారత్ నుంచి విడిపోయింది. ఈ మధ్యలో సైతం ఖలిస్తాన్ అని ఏవేవో నినాదాలు వినిపించాయి. 90 దశకం తరువాత కాశ్మీర్ భారత్ నుంచి వేరు అవుతుందేమో అన్నంతగా ఉగ్రవాదం అక్కడ తాండవించింది.ఇన్ని బాధలలోనూ దేశం కలిసే ఉంది. సవాళ్ళను ఎదుర్కొంటూ ముందుకు సాగుతోంది. అయితే మరోసారి దేశ విభజన అన్న మాటే ఈ దేశ పౌరులు వినలేరు తట్టుకోలేరు. అలాంటిది ఘనమైన చరిత్ర కలిగిన శతాధిక సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి సుదీర్ఘ కాలం అధ్యక్షురాలిగా పనిచేసిన వారు పదేళ్ళ పాటు కేంద్రంలో అధికారంలో ఉన్న యూపీఏ చైర్ పర్సన్ గా వ్యవహరించిన వారు పాతికేళ్ళ పాటు లోక్ సభ ఎంపీగా ప్రస్తుతం రాజ్యసభ ఎంపీగా ఉన్న సోనియా గాంధీ మాత్రం దేశ విభజన కోసమే వక్ఫ్ బిల్లుని తెచ్చారు అని పెద్ద మాటనే వాడేశారు.నిన్న లోక్



సభలో నెగ్గిన వక్ఫ్ బిల్లు ఈ రోజు రాజ్యసభ ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా రాజ్యసభకు వచ్చిన సోనియా గాంధీ మీడియాతో మాట్లాడుతూ బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మీద నిప్పులు చెరిగారు మోడీ నిర్ణయాలు ఈ దేశాన్ని అగాధంలోకి నెడుతున్నాయని ఆమె ఆరోపించారు రాజ్యాంగం అన్నది కాగితాల మీద ఉందని దానిని బుల్డోజ్ చేసుకుంటూ బీజేపీ సాగుతోందని నిందించారు. వక్ఫ్ బిల్లు ఆమోదం అంటే దేశ ప్రజలంతా సిగ్గు పడేలా రాజ్యాంగం పైన దాడి జరిగిందని ఆమె విమర్శించారు.ప్రశాంతంగా ఉన్న భారత సమాజంలో శాశ్వతమైన చీలిక విభజన తీసుకుని వచ్చేందుకు బీజేపీ చేసిన కుటిల ప్రయత్నమే వక్ఫ్ సవరణ బిల్లు అని ఆమె అన్నారు. లోక్ సభలో ఈ బిల్లుని ఆమోదించుకున్నారని ఆక్షేపించారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లుని కూడా తీసుకుని రావాలని చూడడం రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమే అని ఆమె అన్నారు.పార్లమెంట్ ఉభయ సభలలో ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా చేస్తున్నారని ఆమె మండిపడ్డారు తరచూ గందరగోళం సృష్టించడం ద్వారా విపక్షం నోరు నొక్కేస్తున్నారని అన్నారు. దేశం కోసం న్యాయం కోసం ఎంపీలు అంతా పోరాడాల్సిన సమయం వచ్చిందని ఆమె అన్నారు.ఇదిలా ఉంటే పేద ముస్లిం ల మేలు కోసం వక్ఫ్ సవరణ బిల్లు అని బీజేపీ అంటోంది. అలాగే పెత్తందారులకు చెక్ చెప్పేందుకే అని అంటోంది ఈ దేశంలో అన్ని సంస్థలు వ్యవస్థలు రాజ్యాంగానికి లోబడి పనిచేయాలన్నదే తమ ఉద్దేశ్యమని చెబుతోంది. మరి దేశ విభజన అన్న సోనియా కామెట్స్ కి బీజేపీ ఏ విధంగా రియాక్ట్ అవుతుందో చూడాల్సి ఉంది.

# ప్రియుడి మాట విని ముగ్గురు పిల్లలను హతమార్చిన తల్లి



**అమీన్‌పూర్ :**అమీన్‌పూర్ మండలం బీరంగూడలో ఇటీవల ముగ్గురు చిన్నారులు హత్యకు గురైన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ కేసును ఛేదించిన పోలీసులు, పిల్లల తల్లి రజిత, ఆమె ప్రియుడు శివను అరెస్టు చేశారు. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నారనే కారణంతోనే రజిత తన ముగ్గురు పిల్లలను అత్యంత కిరాతకంగా ఊపిరాడకుండా చేసి హత్య చేసిందని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ బుధవారం మీడియా సమావేశంలో వెల్లడించారు.ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం, రజిత ఒక ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. ఆరు నెలల క్రితం పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆమెకు తన క్లాస్‌మేట్ అయిన శివతో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం అనతికాలంలోనే వివాహేతర సంబంధానికి దారితీసింది. రజిత, శివ నిత్యం చాటింగ్, ఫోన్ కాల్స్, వీడియో కాల్స్ ద్వారా మాట్లాడుకునేవారు. అంతేకాకుండా, వారు పలుమార్లు రహస్యంగా కలుసుకున్నారు.రజిత భర్త చెన్నయ్య ఆమె కంటే 20 సంవత్సరాలు పెద్దవాడు కావడంతో ఆమెకు అతనిపై అంతగా ఇష్టం ఉండేది కాదు. ఈ కారణంగా వారి మధ్య తరచూ గొడవలు జరిగేవి. శివకు ఇంకా వివాహం కాకపోవడంతో అతడిని పెళ్లి చేసుకుని జీవితాంతం సంతోషంగా ఉండాలని రజిత భావించింది. ఈ విషయాన్ని శివతో చెప్పగా, పిల్లలు లేకుండా ఒంటరిగా వస్తేనే పెళ్లి చేసుకుంటానని శివ స్పష్టం చేశాడు.శివను వివాహం చేసుకోవాలంటే తన ముగ్గురు పిల్లలు - సాయికృష్ణ (12), మధుప్రియ (10), గౌతమ్ (8)లను అడ్డు తొలగించుకోవాలని రజిత నిర్ణయించుకుంది. మార్చి 28న సాయంత్రం 6 గంటలకు పిల్లలను చంపేస్తానని శివకు చెప్పగా, ఆ పనిని త్వరగా పూర్తి చేయమని అతడు చెప్పాడు. అదే రోజు రాత్రి భర్త చెన్నయ్య భోజనం చేసి రాత్రి 10 గంటలకు ట్యాంకర్‌తో చందానగర్‌కు వెళ్లగా, ఇదే సరైన సమయమని భావించిన రజిత ఒక్కొక్కరిగా తన ముగ్గురు పిల్లల ముక్కు, నోటిపై టవల్‌ను వేసి గట్టిగా అదిమి ఊపిరాడకుండా చేసి చంపింది.పిల్లలను అడ్డు తొలగించుకోవాలని శివ రజితను ప్రోత్సహించాడని, ఆమె అత్యంత కిరాతకంగా వారిని చంపివేసిందని ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. నిందితులు ఇద్దరినీ అరెస్టు చేశామని ఆయన వెల్లడించారు. ఈ మీడియా సమావేశంలో పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, అమీన్‌పూర్ ఇన్‌స్పెక్టర్ నరేష్, డీఐ రాజు,అధికారులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ నుంచి సరస్వతి పుష్కరాల ప్రత్యేక రైలు ఏపీలో హాల్ట్ స్టేషన్లు ఇవే

**సికింద్రాబాద్ :**సరస్వతి పుష్కరాల కోసం ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ మరో టూర్ ప్యాకేజీని ప్రకటించింది. అయోధ్య- కాశి (వారణాశి) పుణ్యక్షేత్ర యాత్ర పేరుతో ఈ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చింది.

భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఆయా పుణ్యక్షేత్రాలను భక్తులు దర్శించుకోవచ్చు. తొమ్మిది రాత్రులు/ 10 పగళ్లు సాగే యాత్రా స్పెషల్ ఇది. మే 8వ తేదీన సికింద్రాబాద్ నుంచి భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరి వెళ్తుంది. మొత్తం 718 సీట్లు అందుబాటులో ఉంటాయి. ఇందులో స్లీపర్- 460, 3ఏసీ- 206, 2ఏసీ- 52.సికింద్రాబాద్ నుంచి బయలుదేరే ఈ ఎక్స్‌ప్రెస్ భువనగిరి, జనగామ, ఖాజీపేట్, వరంగల్, మహబూ బాద్, డోర్నకల్




జంక్షన్, ఖమ్మం, మధిర, ఏపీలో విజయవాడ, తెనాలి, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం స్టేషన్లల్లో ఈ ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ సౌకర్యం ఉంది. ఆయా స్టేషన్లల్లో ప్రయాణికులు బోర్డింగ్/డీబోర్డింగ్ అవ్వొచ్చు.ఈ ప్యాకేజీలో పూరీ- గయ- వారణాశి- అయో ధ్య, ప్రయాగ్రా జ్ ఉన్నాయి. పూరీలో జగన్నాథుడి ఆలయం, కోణార్క్ సూర్య దేవాలయాలను దర్శించుకో వచ్చు. గయ- విష్ణుపాద ఆలయం, వారణాశి- కాశీ విశ్వనాథుడు, విశాలాక్షి, అన్నపూర్ణేశ్వరి అమ్మవారి ఆలయాల్లో పూజల్లో పాల్గొనవచ్చు. అక్కడి కారిడార్ కూడా ఈ టూర్ ప్యాకేజీలో ఉంది.అయోధ్యలో చారిత్రాత్మక బాలరాముడి ఆలయం, హనుమాన్ గర్హి ఆలయాలను దర్శించవచ్చు. అక్కడి సరయూ నది హారతిలో పాల్గొనవచ్చు. ప్రయాగ్‌రాజ్‌లో త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలను ఆచరించే అవకాశం ఉందీ టూర్ ప్యాకేజీ ద్వారా.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ట్రంప్ టారిఫ్ దెబ్బకు భారత్ లో ఈ రంగాలు కుదేలు



**అమెరికా :**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌కు షాకిచ్చారు. న్యూఢిల్లీ తమకు వాణిజ్య భాగస్వామి అని చెబుతూనే, ఊహించని విధంగా దిగుమతి సుంకాలను పెంచారు. అమెరికా ఉత్పత్తులపై ఇతర దేశాలు విధిస్తున్న టారిఫ్‌లతో పోలిస్తే తాము సగం మాత్రమే వసూలు చేస్తున్నామని ట్రంప్ పేర్కొన్నారు. భారత్ తమ ఉత్పత్తులపై సగటున 52% సుంకం విధిస్తుండగా.., తాము కేవలం 26% మాత్రమే విధిస్తున్నట్లు ఆయన తెలిపారు. అయితే ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం భారతీయ ఆర్థిక వ్యవస్థలోని కొన్ని కీలక రంగాలపై తీవ్ర ప్రభావం చూపనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా వ్యవసాయం, అనుబంధ రంగాలు, ఫార్మా ఉత్పత్తులపై దీని ప్రభావం ఎక్కువగా ఉండవచ్చని భావిస్తున్నారు. ఆ రంగాలు ఏంటో ఇప్పుడు చూద్దాం:గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ విశ్లేషణ ప్రకారం..., ట్రంప్ టారిఫ్‌ల ప్రభావం వ్యవసాయ రంగంపై ఎక్కువగా ఉండనుంది. ముఖ్యంగా రొయ్యలు, ఇతర సీఫుడ్ ఉత్పత్తుల ఎగుమతులు బాగా దెబ్బతినే అవకాశం ఉంది. 2024లో భారత్ నుంచి అమెరికాకు 2.58 బిలియన్ డాలర్ల విలువైన చేపలు, ప్రాసెస్డ్ సీఫుడ్ ఎగుమతులు జరిగాయి. తాజా సుంకల పెంపుతో అమెరికా మార్కెట్‌లో వీటి ధరలు పెరిగి, డిమాండ్ తగ్గే అవకాశం ఉంది.ఇక డెయిరీ రంగం విషయానికొస్తే.., కొత్త టారిఫ్‌లతో సుంకం 38.23 శాతానికి చేరుతుంది. దీనివల్ల వెన్న, నెయ్యి, పాలపొడి వంటి ఉత్పత్తుల ధరలు అమెరికాలో పెరుగుతాయి. ప్రస్తుతం భారత్ నుంచి 181.49 మిలియన్ డాలర్ల విలువైన డెయిరీ ఉత్పత్తులు అమెరికాకు ఎగుమతి అవుతున్నాయి. వీటితో పాటు ప్రాసెస్డ్ ఫుడ్, చక్కెర, కోకో ఎగుమతులపై కూడా ప్రభావం ఉండనుంది.-టెక్స్‌టైల్స్, బంగారం:భారత్ నుంచి ఏటా 11.88 బిలియన్ డాలర్ల విలువైన బంగారం, వెండి, వజ్రాభరణాలు అమెరికాకు ఎగుమతి అవుతున్నాయి. తాజా పెంపుతో వీటిపై సుంకం 13.32 శాతానికి చేరుతుంది. దీంతో అమెరికాలో ఆభరణాల ధరలు పెరగనున్నాయి. అలాగే, జౌళి పరిశ్రమ కూడా ఈ ప్రభావానికి గురికానుంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి 9.6 బిలియన్ డాలర్ల విలువైన దుస్తులు, ఇతర టెక్స్‌టైల్ ఫ్యాబ్రిక్స్ అమెరికాకు ఎగుమతి అయ్యాయి. మన మొత్తం టెక్స్‌టైల్ ఎగుమతుల్లో 28 శాతం అమెరికాకే వెళ్తున్నాయి.-చెప్పులపైనా ప్రభావం:పాదరక్షల పరిశ్రమ కూడా ట్రంప్ టారిఫ్‌ల నుంచి తప్పించుకోలేదు. భారత్ నుంచి 457.66 మిలియన్ డాలర్ల విలువైన ఫుట్‌వేర్ ఉత్పత్తులు అమెరికాకు ఎగుమతి అవుతున్నాయి. వీటిపై అమెరికా-భారత్ మధ్య సుంకాల్లో వ్యత్యాసం 15.56 శాతంగా ఉంది. దీంతో అమెరికా మార్కెట్‌లో భారతీయ చెప్పుల ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇది వినియోగదారులు ఇతర దేశాల ఉత్పత్తులను ఎంచుకునేలా చేయవచ్చు.-ఎలక్ట్రానిక్స్: ఎలక్ట్రానిక్స్, టెలికాం రంగంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. 2024లో 14.39 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులు మన దేశం నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యాయి. ఇప్పుడు సుంకాల పెంపుతో అమెరికా మార్కెట్‌లో భారతీయ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల ధరలు పెరుగుతాయి. దీంతో బాయిలర్లు, టర్బైన్స్, కంప్యూటర్ల వంటి వాటి ధరలు కూడా పెరిగే అవకాశం ఉంది.మొత్తంగా ట్రంప్ తీసుకున్న ఈ టారిఫ్ నిర్ణయం భారతదేశంలోని అనేక కీలక రంగాలపై గణనీయమైన ప్రభావం చూపనుంది. దీనివల్ల ఎగుమతులు తగ్గి, దేశీయంగా ఆయా రంగాలపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. ఈ పరిణామాలను భారత ప్రభుత్వం ఏ విధంగా ఎదుర్కొంటుందో చూడాలి.

## భాగ్యనగరంలో ఒక్కసారిగా మారిన వాతావరణం

**హైదరాబాద్, ఏప్రిల్ 3:** నగరంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. కొద్దిరోజులుగా భానుడి ప్రతాపంతో అల్లాడిపోయిన నగర వాసులకు వర్షం రాకతో కొంత ఉపశమనం లభించింది. మధ్యాహ్నం వరకు ఎండ, ఉక్కపోత ఇబ్బందులు పడగా.. ఆ తరువాత భాగ్యనగరం ఒక్కసారిగా చల్లబడిపోయింది. గ్రేటర్ హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తోంది. నగరంలోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌తో పాటు బషీర్ బాగ్, సైఫాబాద్, అబిడ్స్, కోఠి, కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల్లో వర్షం పడుతోంది. దీంతో ఉదయం నుంచి ఎండతో ఉక్కిరిబిక్కిర అయిన హైదరాబాదీలు ఒక్కసారిగా వర్షం పడటంతో ఎంజాయ్ చేస్తున్నారు.అటు తెలంగాణ వ్యాప్తంగా కూడా వాన దంచి కొడుతోంది. సంగారెడ్డి జిల్లా పఠాన్‌చెరు, రామచంద్రాపురం, బీహెచ్‌ఈఎల్, పాశంమైలారం, పారిశ్రామికవాడ ప్రాంతాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతోంది. రహదారులన్నీ జలమయమయ్యాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అకస్మాత్తుగా వర్షంతో ఉక్కబోతతో అల్లాడుతున్న ప్రజలకు కాస్త ఉపశమనాన్ని కలిగించింది. అటు నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో ఈదురుగాలులతో కూడిన జల్లులు కురుస్తున్నాయి. బాన్సువాడ, బీర్కూర్, వర్ని, ఇందల్ వాయి, దర్పల్లి, సిరికొండ మండలాల్లో ఓ మోస్తరు వానలు పడుతున్నాయి. వర్షాలతో వరి పంట నేలరాలింది. ధాన్యం గింజలు రాలిపోయాయింది. దీంతో కోత దశలో అకాల వర్షాలు రావడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరో రెండు రోజులుమూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. భూ ఉపరితలం వేడెక్కడంతో పాటు ద్రోణి ప్రభావంతో హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. వర్షం ధాటికి హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. ట్రాఫిక్ సిగ్నల్ల వద్ద భారీగా వాహనాలు నిలిచిపోయాయి. వర్షం కారణంగా వాహనాలు నెమ్మదిగా వెళ్తుండటంతో చాలా చోట్ల ట్రాఫిక్ జామ్ అయింది. ఈరోజుతో పాటు మరో రెండు రోజులు వర్షం పడే అవకాశం ఉండటంతో ఎండల నుంచి ప్రజలకు కాస్త ఉపశమనే చెప్పుకోవచ్చు.



## పెద్దపల్లిలో ఎన్టీపీసీకి బిగ్ షాకిచ్చిన మున్సిపల్ శాఖ



**పెద్దపల్లి జిల్లా, ఏప్రిల్ 3:** జిల్లాలోని రామగుండం కార్పొరేషన్ పరిధిలో అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఎన్టీపీసీ సంస్థకు మున్సిపల్ శాఖ భారీ జరిమానా విధించింది. ఎన్టీపీసీ టౌన్ షిప్‌లో ఆరు చోట్ల అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్న ఎన్టీపీసీ యజమాన్యానికి రూ.99.28 కోట్ల జరిమానను జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ విధించారు. ఈ విషయాన్ని మున్సిపల్ అధికారలు ఓ ప్రకటనలో తెలిపారు. గత నెలలో ఎన్టీపీసీ యాజమాన్యానికి నోటీసులు జారీ చేసింది మున్సిపల్ శాఖ. నిర్ణీత గడువులోగా జరిమానా చెల్లించకపోతే చట్ట ప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేసింది. నాలాలు, ప్రభుత్వ స్థలాల్లో రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి తీసుకోకుండా మొత్తం ఆరు చోట్ల ఎన్టీపీసీ అక్రమ నిర్మాణాలు చేపడుతోంది. గతంలో ఈ అక్రమ నిర్మాణాలకు సంబంధించి మున్సిపల్ కమిషనర్ అనేక సార్లు హెచ్చరించి నోటీసులు పంపించినప్పటికీ ఎన్టీపీసీ యాజమాన్యం పట్టించుకోలేదు. దీంతో ఒక్కసారిగా ఆగ్రహం వ్యక్తం చేసిన మున్సిపల్ శాఖ ఏకంగా రూ.99 కోట్ల 28 లక్షల జరిమానాను ఎన్టీపీసీకి విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ పేరుపై ఉత్తర్వులను జారీ చేసింది మున్సిపల్ శాఖ. జరిమాన చెల్లించకపోయినా కఠిన చర్యలు తీసుకుంటామని ఉత్తర్వుల్లో హెచ్చరించింది.మరోవైపు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కచ్చితంగా అక్రమ నిర్మాణాలు, నాలాల కబ్జాలు చేస్తూ.. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసింది మున్సిపల్ శాఖ. మొత్తానికి అక్రమ నిర్మాణాలకు సంబంధించి ఎన్టీపీసీ యాజమన్యానికి రూ.99.28 కోట్ల భారీ జరిమానా విధించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## అందుకోసం రాజీనామా చేస్తా కాంగ్రెస్ ఎమ్మెల్యే

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 03:** తెలంగాణ కేబినెట్‌లో చోటు కల్పించాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖార్గే, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతోపాటు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్‌ను కలిసి కోరినట్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి వెల్లడించారు. గురువారం న్యూఢిల్లీలో ఆయన ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. తనకు కేబినెట్‌లో చోటు ఇవ్వాలని వీరికి గతంలో లేఖ సైతం రాసినట్లు గుర్తు చేశారు.తనకు మంత్రి పదవి కేటాయించడం ద్వారా రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి దక్కినట్లు అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి పది జిల్లాలకు చెందిన నేతలకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలన్నారు. ప్రస్తుతం ఆరు జిల్లాలకు చెందిన నేతలకే మంత్రి వర్గంలో చోటు కల్పించారని చెప్పారు.అయితే మంత్రివర్గంలో తనకు చోటు దక్కక పోయినా.. రంగారెడ్డి జిల్లాలో ఏదో ఒక సామాజిక వర్గానికి చెందిన వారికి మంత్రిపదవి ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. అందుకోసం అవసరమైతే తాను రాజీనామా చేస్తానని..నా స్థానంలో ఏ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇస్తారో చెబితే.. వారిని ఎమ్మెల్యేగా గెలిపిస్తానని మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రకటించారు.అలాగే ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన నేతలకు మంత్రిపదవి ఇవ్వాలని ఇప్పటికే పార్టీలో సీనియర్ నేత జానారెడ్డి లేఖ రాసిన విషయాన్ని ఈ సందర్భంగా ఇబ్రహీపట్నం ఎమ్మెల్యే రంగారెడ్డి వివరించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రజలను సమన్వయం చేసుకొంటు ముందుకు వెళ్లాలంటే.. అక్కడ ఎవరో ఒకరు మంత్రిగా ఉండాలని ఎమ్మెల్యే రంగారెడ్డి పేర్కొన్నారు.తెలంగాణలో కేబినెట్ విస్తరణ జరుగుతోందంటూ ఇటీవల వార్తలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో కేబినెట్‌లో చోటు దక్కించుకోనేందుకు ఆశావహుల సంఖ్య భారీగా ఉంది. వారంతా ఇప్పటికే ఢిల్లీ చేరుకొని.. అధిష్టానం పెద్దలను కలిసి వారి ఆశీస్సుల కోసం తమ వంతు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

అదీకాక.. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తోపాటు పలువురు నేతలు ఇప్పటికే పలుమార్లు ఢిల్లీ వెళ్లి పార్టీ అధిష్టానం నేతలను కలిసి కేబినెట్ విస్తరణపై చర్చలు జరుపుతూన్నారు. దీంతో ఉగాది పండగకంటే ముందే తెలంగాణలో కేబినెట్ విస్తరణ ఉంటుందంటూ ఓ ప్రచారం జరిగింది.మరోవైపు ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన ఏడాదిన్నర కావోస్తుంది. దీంతో రాష్ట్రంలోని పలు జిల్లాలకు మంత్రి పదవులు దక్కలేదు. ఆయా జిల్లాలోని సీనియర్ ఎమ్మెల్యేలంతా తమను అదృష్టం వరిస్తోందంటూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# లైన్ క్రాస్ చేయొద్దు.. పోలీసులకు సుప్రీం తాజా హెచ్చరిక



**న్యూఢిల్లీ :**పౌరుల అరెస్టు విషయంలో పోలీసులు నిబంధనల ప్రకారం వ్యవహరించాలే తప్పించి.. పరిధి దాటే అంశంపై తాజాగా దేశ అత్యున్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహానని వ్యక్తం చేసింది. పౌరులు పరిది దాటొచ్చేమో కానీ.. పోలీసులు మాత్రం పరిధులు దాటేందుకు ఏమాత్రం వీల్లేదంటూ సీరియస్ హెచ్చరిక జారీ చేసింది. పోలీసులు పరిధులు దాటుతున్నట్లుగా తమ వరకు వస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని పేర్కొంది.అదే సమయంలో అరెస్టుల వేళ మెజిస్ట్రేట్లు వ్యవహరించే తీరుపైనా ఘాటు వ్యాఖ్యలు చేయటం గమనార్హం. పౌరుల అరెస్టు వేళ మెజిస్ట్రేట్లు తగిన నిర్ణయాన్ని వెలువరించటానికి ముందు జాగ్రత్తగా తమ మెదళ్లను ఉపయోగించాలే తప్పించి రోటీన్ గా వ్యవహరించకూడదని స్పష్టం చేసింది. తమ ఆదేశాల కాపీని దేశంలోని అన్ని రాష్ట్రాల డీజీపీలకు పంపాలని స్పష్టం చేయటం గమనార్హం. ఈ విస్పష్ట ఆదేశాల్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అసనుద్దీన్ అమానుల్లా.. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాల ధర్మాసనం వెలువరించింది. ఇంత తీవ్ర వ్యాఖ్యలకు కారణమేంటి? అసలేం జరిగింది? ఏ కేసు విషయంలో ఈ వ్యాఖ్యలు చేసిందన్న అంశంలోకి వెళితే..హర్యానాకు చెందిన విజయ్ పాల్ కు.. తమ పొరుగింటి వ్యక్తి అయిన మమతా సింగ్ తదితరులతో వివాదం ఏర్పడింది. దీంతో పోలీసులు విజయ్ పాల్ ను అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తు పేరుతో పోలీసులు తన పట్ల చట్టవిరుద్ధంగా వ్యవహరించటంతో పాటు తనను కొట్టారని విజయ్ పాల్ పంజాబ్ అండ్ హర్యానా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా అర్నేష్ కుమార్ కేసులో సుప్రీం ఇచ్చిన మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరించినట్లుగా హైకోర్టుకు నివేదించారు.ఈ పిటిషన్ ను హైకోర్టు 2023లో కొట్టేసింది. దీంతో విజయ్ పాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఘటనాస్థలంలోనూ.. తర్వాత పోలీస్ స్టేషన్ లోనూ పోలీసులు తనపై దాడికి పాల్పడిన వైనాన్ని సుప్రీం దృష్టికి తీసుకొచ్చారు. తన అరెస్టు గురించి తన సోదరుడు జిల్లా ఎస్పీకి ఈమెయిల్ పంపారని.. దీంతో పోలీసులు మరింత రెచ్చిపోయి.. తనను కస్టడీలోకి తీసుకున్న రెండు గంటల తర్వాత కేసు నమోదు చేశారని చెప్పారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు స్పందిస్తూ హర్యానా డీజీపీ వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో డీజీపీ సుప్రీంకోర్టు ఎదుట వ్యక్తిగతంగా హాజరయ్యారు. పలు విచారణల అనంతరం గత వారం ఈ కేసుకు సంబంధించిన విచారణను మరోసారి జస్టిస్ అమానుల్లా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది.కోర్టు ఎదుట ఉంచిన రికార్డుల్ని పరిశీలించిన న్యాయస్థానం.. విజయ్ పాల్ పట్ల పోలీసులు దురుసుగా వ్యవహరించారని తేల్చింది. ఒక వ్యక్తి నేరస్తుడైనప్పటికి అతడి విషయంలోనూ చట్ట ప్రకారమే వ్యవహరించాలని చట్టం చెబుతుందన్న విషయాన్ని ధర్మాసనం గుర్తు చేస్తూ.. విజయ్ పాల్ మీద కింది కోర్టు విచారణ జరుపుతున్న కారణంగా కేసును మూసివేస్తున్నట్లు పేర్కొంది. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా ఉండాలని పోలీసులకు హెచ్చరికలు జారీ చేసింది. అంతేకాదు.. తమ కింది అధికారులు పరిధి దాటి వ్యవహరిస్తే ఉపేక్షించేదే లేదన్న రీతిలో చర్యలు తీసుకోవాలని డీజీపీకి స్పష్టం చేసింది. ఒక వ్యక్తి అరెస్టు విసయంలో పోలీసులకు అధికారాలు కల్పిస్తున్న సీఆర్ పీసీ సెక్షన్ 41(1)(బి) (2)లో నిర్దేశించిన హాట్ టాపిక్ గా మారింది.

# అండమాన్‌లో మరోసారి ఉద్రిక్తత.. నిషేధిత ద్వీపానికి వెళ్లిన అమెరికన్ అరెస్ట్

**అమెరికా:**అండమాన్ నికోబార్ దీవులలోని అత్యంత ప్రమాదకరమైన, నిషేధిత గిరిజన ప్రాంతమైన నార్త్ సెంటినెలీస్ ద్వీపంలోకి అక్రమంగా ప్రవేశించినందుకు ఒక అమెరికన్ జాతీయుడిని అరెస్టు చేసినట్లు పోలీసులు బుధవారం తెలిపారు. మైఖైలో విక్టోరోవిచ్ పోల్యాకోవ్ (24) అనే వ్యక్తిని పోలీసులు మార్చి 31న అరెస్టు చేశారు. అతను ఎలాంటి అనుమతి లేకుండా నార్త్ సెంటినెలీస్ ద్వీపంలోకి చొరబడ్డాడని పోలీసులు వెల్లడించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పోల్యాకోవ్ మార్చి 26న పోర్ట్ బ్లెయిర్‌కు చేరుకున్నాడు. అక్కడి నుంచి కుర్మా డేరా బీచ్ ద్వారా నార్త్ సెంటినెలీస్ ద్వీపానికి వెళ్లాడు. మార్చి 29న తెల్లవారుజామున 1 గంట ప్రాంతంలో కుర్మా డేరా బీచ్ నుంచి తన పడవతో బయలుదేరాడు. సెంటినెలీస్ గిరిజనులకు "నైవేద్యం"గా ఒక కొబ్బరికాయ, ఒక కూల్ డ్రింక్ డబ్బాను తీసుకెళ్లాడు.ఉదయం 10 గంటలకల్లా పోల్యాకోవ్ నార్త్ సెంటినెలీస్ ద్వీపం ఈశాన్య తీరానికి చేరుకున్నాడు. బైనాక్యులర్స్‌తో ఆ ప్రాంతాన్ని పరిశీలించినప్పటికీ అతనికి అక్కడ ఎవరూ కనిపించలేదు. దాదాపు ఒక గంట పాటు తీరం వద్ద వేచి ఉండి, విజిల్ వేసి వారి దృష్టిని ఆకర్షించడానికి ప్రయత్నించాడు, కానీ ఎలాంటి స్పందన రాలేదు.అనంతరం, అతను సుమారు ఐదు నిమిషాల పాటు తీరంపై దిగి, అక్కడ నైవేద్యాలను ఉంచి, కొంత ఇసుకను నమూనాగా సేకరించాడు. తిరిగి తన పడవలోకి వెళ్లే ముందు ఒక వీడియోను కూడా రికార్డ్ చేశాడు. మధ్యాహ్నం 1 గంటకు తిరుగు ప్రయాణం ప్రారంభించి సాయంత్రం 7 గంటలకు కుర్మా డేరా బీచ్‌కు చేరుకున్నాడు. అక్కడ స్థానిక మత్స్యకారులు అతన్ని గుర్తించారు.డీజీపీ హెచ్‌ఎస్ ధాలివాల్ పీటీఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. "అతని గురించి, ఆ ప్రత్యేక గిరిజన ప్రాంతాన్ని సందర్శించడానికి గల అతని ఉద్దేశాల గురించి మరింత సమాచారం సేకరిస్తున్నాము. అతను అండమాన్, నికోబార్ దీవులలో ఉన్న సమయంలో ఇతర ప్రదేశాలను కూడా సందర్శించాడా అని తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నాము. పోర్ట్ బ్లెయిర్‌లో అతను బస చేసిన హోటల్ సిబ్బందిని కూడా ప్రశ్నిస్తున్నాము" అని తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పోల్యాకోవ్ తన ప్రయాణాన్ని చాలా జాగ్రత్తగా ప్లాన్ చేసుకున్నాడు. సముద్ర పరిస్థితులు, అలలు, కుర్మా డేరా బీచ్ నుంచి ద్వీపానికి చేరుకునే మార్గం గురించి ముందుగానే పరిశోధన చేశాడు. తన ప్రయాణమంతా నావిగేషన్‌ను ఉపయోగించాడు.



# పాస్టర్ ప్రవీణ్ మృతిపై భార్య, సోదరుడు సంచలన ప్రకటన

**హైదరాబాద్ :**పాస్టర్ ప్రవీణ్ అనుమానాస్పద మరణం కలకలంగా మారుతోంది. ఇప్పటికే ఈ కేసులో పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నారు. సీసీటీవీ ఫుటేజ్ లు సేకరిస్తున్నారు. ఈ మరణం పైన తాజాగా ప్రవీణ్ సతీమణి.. ఆయన సోదరుడు స్పందించారు. మరో వైపు ప్రవీణ్ మరణానికి ముందు ప్రమాదానికి గురైన మరో సీసీటీవీ ఫుటేజ్ వెలుగులోకి వచ్చింది. పడుతూ.. లేస్తూ.. వరుస ప్రమాదా లకు ప్రవీణ్ గురైనట్లు ఈ ఫుటేజ్ స్పష్టం చేస్తోంది. ఇక.. ప్రవీణ్ సతీమణి వెల్లడించిన అంశాలు ఇప్పుడు ఆసక్తి కరంగా మారాయి.రాజకీయం చేయద్దుపాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం పైన ఆయన సతీమణి జెస్సికా తో పాటుగా సోదరుడు కిరణ్ స్పం దించారు. ఈ కేసులో రాజకీయ, మతపరమైన ప్రయోజనాలకు వాడుకోవడం ఆపి వేయాలని కోరారు. ప్రవీణ్ పగడాల మృతిపై ప్రభుత్వం జరుపుతున్న దర్యాప్తుపట్ల తమకు పూర్తి నమ్మకం ఉందని స్పష్టం చేశారు. ఇద్దరూ వేర్వేరుగా వీడియో ప్రకటన విడుదల చేశారు. కిరణ్ తన వీడియో లో ప్రవీణ్ పగడాల మృతిపై ప్రభుత్వం సత్వరం స్పందించి పూర్తిస్థాయి దర్యాప్తునకు ఆదేశించిం దని పేర్కొన్నారు. అత్యుత్సాహంతో సొంత దర్యాప్తు చేస్తున్న వారందరూ సొంత దర్యాప్తులు ఆపా లని కోరారు. ఇది... ప్రవీణ్ పగడాల ప్రతిష్ఠను దెబ్బతీస్తోందని చెప్పారు. కొందరు యూట్యూబర్లు, బ్లాగర్లు ప్రవీణ్ పగడాల మరణంపై తప్పుడు ప్రచారం వ్యాప్తి చేస్తున్నారని చెప్పుకొచ్చారు. మరికొం దరేమో ఆయన మరణాన్ని మతపరంగా, రాజకీయంగా వాడుకుంటున్నారని వ్యాఖ్యానించారు.ప్రవీణ్ పగడాలను గౌరవిస్తూ... ఇలాంటి చర్యలను ఆపివేయండి. ఆయన ఎప్పుడూ మత సామర స్యాన్నే కోరుకున్నారు. మేం ప్రభుత్వ దర్యాప్తును పూర్తిగా విశ్వసిస్తున్నాం. దయచేసి ఎవరూ మత సామరస్యాన్ని చెరిపివేయవద్దని కిరణ్ కోరారు.



# శ్రీరామనవమి శోభాయాత్ర నిర్వాహకులకు సీపీ సీవీ ఆనంద్ కీలక సూచనలు..



**హైదరాబాద్:** శ్రీరామనవమి సందర్భంగా 6వ తేదీన నిర్వహించే శోభాయాత్రను శాంతి యుతంగా, సంతోషంగా జరుపుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. ఇవాళ(గురువారం) శ్రీరామ శోభాయాత్ర కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కో ఆర్డినేషన్ కమిటీకి సీపీ సీవీ ఆనంద్ కీలక సూచనలు జారీ చేశారు. తారాం భాగ్ నుంచి శ్రీరామనవమి శోభాయాత్ర ప్రారంభం అవుతుందని అన్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు శోభాయాత్ర ప్రారంభం అయ్యేలా నిర్వహకులు చూడాలని సూచించారు. విగ్రహాలు చిన్నగా ఉండాలి..శోభాయాత్ర దారులు చిన్నగా ఉంటాయని.. భారీ టస్కర్ వాహనాలు వెళ్లే అవకాశం ఉండదని సీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. అందుకే టస్కర్ వాహనంతో ముందు ట్రయల్స్ నిర్వహించాలని సూచించారు. విగ్రహాల ఎత్తు కూడా చిన్నగా ఉండేలా చూసుకోవాలని సలహా ఇచ్చారు. డ్రోన్స్ ఎగుర వేయాలి అంటే ముందుగా తమకు సమాచారం ఇవ్వాలని అన్నారు. డీజే సౌండ్‌తో అనర్థాలు ఎక్కువగా జరుగుతున్నాయని.. శోభాయాత్రలో డీజే సౌండ్స్ తక్కువగా ఉండేలా చూడాలని అన్నారు. శోభాయాత్రలో పెద్దపెద్ద డీజే శబ్దాలు లేకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సీపీ సీవీ ఆనంద్ సూచించారు. శోభాయాత్రలో పాటలు అలా ఉండొద్దు..శోభాయాత్రలో పాటలు వేరే వర్గాలను కించ పరిచేలా ఉండకూడదని సీపీ సీవీ ఆనంద్ చెప్పారు. శోభాయాత్రలో ఇబ్బంది లేకుండా రోడ్డుకు ఇరువైపులా వేదికలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. జాయింట్ కంట్రోల్ రూమ్ ఐసీసీసీలో ఏర్పాటు చేసి శోభాయాత్ర తీరును పర్యవేక్షిస్తామని చెప్పారు. 24 గంటలు కరెంట్, బ్యాక్ అప్ కోసం జనరేటర్‌లు ఏర్పాటు చేస్తామని అన్నారు.

ఆర్టీసీ నుంచి డ్రైవర్లు, కండక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రసాదాల వితరణ కేంద్రాలను శోభాయాత్రకు అడ్డు లేకు ండా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. శోభాయాత్రకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజ య వంతం చేయడానికి అన్ని ప్రభుత్వ విభాగాలు చర్యలు తీసుకోవాలని సీపీ సీవీ ఆనంద్ సూచించారు.

# మంత్రివర్గ విస్తరణలో మరో ట్విస్ట్.. సోనియాతో ఆ నేతల భేటీ



**ఢిల్లీ:** పార్లమెంట్‌లో ఇవాళ(గురువారం) కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ రాహుల్ గాంధీని తెలంగాణ కాంగ్రెస్ నేతల బృందం కలిశారు. జంతర్ మంతర్‌లో బీసీ రిజర్వేషన్ల ధర్నా వివరాలను టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వివరించారు. మంత్రులు, ఎంపీలను సోనియా గాంధీ ఆప్యాయంగా పలకరించారు. ఢిల్లీ పర్యటనలో తెలంగాణ కాంగ్రెస్ నేతల బృందం బిజీగా ఉన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీని కలిశారు. మర్యాదపూర్వకంగా అధిష్టానం పెద్దలను కలిశారు.నేతలు మరింత కష్టపడాలి.. సోనియాగాంధీ దిశానిర్దేశం..అధిష్టానం పెద్దలతో తెలంగాణ రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలపై నేతలు చర్చించారు. 2008లో సోనియా గాంధీని కలిశానని పాత జ్ఞాపకాలను ఆది శ్రీనివాస్ గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై జంతర్ మంతర్‌లో పాల్గొన్నట్లు సోనియాకు విప్ ఆదిశ్రీనివాస్ వివరించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేయాలని ఈ సందర్భంగా నేతలకు సోనియా గాంధీ దిశానిర్దేశం చేశారు. తెలంగాణ ప్రజలు ఎప్పుడూ కాంగ్రెస్‌కు వెన్నంటే ఉన్నారని వారికి చేసే మేలు ప్రజలు మరవరని అన్నారు. బీసీ రిజర్వేషన్లు బడుగు బలహీన వర్గాల జీవితాల్లో మార్పు లు తెస్తాయని ఉద్ఘాటించారు. నేతలు మరింత కష్టపడాలని.. అందరికి సంక్షేమ పథకాలు అందించాలని సోనియా గాంధీ సూచించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై పార్లమెంట్‌లో మోదీ ప్రభుత్వంతో బలంగా కొట్లాడుతామని రాహుల్ గాంధీ అన్నారు. కేంద్ర వైఖరిని మీరు ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాహుల్ గాంధీ తెలిపారు. సోనియా , రాహుల్ గాంధీలతో భేటీ అనంతరం టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు.బీసీలకు మరో రెండు మంత్రిపదవులు ఇవ్వాలని కోరామని.. ఇద్దరికీ ఇచ్చే అవకాశం ఉందని టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. బీసీలకు మంచి చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని చెప్పారు. ఇవాళ సోషల్ జస్టిస్ మంత్రిని కలవనున్నామని, ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసే అవకాశం లేదని చెప్పారు. బీజేపీ నేతలు అపాయింట్‌మెంట్ తీసుకుంటే తాము భేషజాలు లేకుండా వారితో కలిసి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. మతపరమైన రిజర్వేషన్లు ఎవరికి ఇవ్వడం లేదన్నారు. ముస్లింలు ఈ దేశంలో భాగం కాదా అని ప్రశ్నించారు.

# సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం.. దామోదర్ రాజనర్సింహ



**మెదక్ :** ప్రజా పంపిణీ వ్యవస్థలో సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఆహార భద్రత పథకంలో భాగంగా ఆందోల్ జోగిపేట కేంద్రంలోని మార్కెట్ గంజ్ లో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ పంపిణీ చేశారు.

# లోకేష్ వైపు బిగ్ సౌండ్...పవన్ సైడ్ సైలెంట్



**ప్రకాశం జిల్లా :** అదేంటో తెలియదు కానీ ఏపీలో ఒక యువ నాయకుడి ప్రాధాన్యత అంతకంతకు పెరిగిపోతోంది. ఆయనే నారా లోకేష్. ఎపుడైతే యువగళం అంటూ లోకేష్ మొదలెట్టారో నాటి నుంచే ఆయన రాజకీయ ప్రాభవం మొదలైంది. అది అలా అధికమవుతోంది. 2024లో ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రధాన ఆకర్షణగా ఏపీ రాజకీయాల్లో కేంద్ర బిందువుగా లోకేష్ కనిపిస్తున్నారు.ఆయన రాజకీయ రాజసం ఒక్క లెక్కలో లేదు. ఆయన దూకుడు అలాగే ఉంది. ఏపీలో సీఎం గా చంద్రబాబు ఉన్నారు. ఉప ముఖ్యమంత్రిగా పవన్ ఉన్నారు. కానీ లోకేష్ పొలిటికల్ ఇమేజ్ చూస్తే వేరే లెవెల్ లో ఉంది అని అంటున్నారు. ఆయన ఎక్కడికి వెళ్ళినా సీఎం స్థాయిలోనే మర్యాదలు గౌరవం దక్కుతున్నాయి. దానికి తగినట్లుగా లోకేష్ మంత్రిగా కేవలం తన శాఖల గురించి మాట్లాడటం లేదు. మొత్తం ప్రభుత్వానికి సంబంధించి మాట్లాడుతున్నారు. విధాన నిర్ణయాల మీద మాట్లాడుతున్నారు.ఇక వచ్చే కాలమంతా లోకేష్ బాబుదే అని ఎరిగిన తమ్ముళ్ళు ఊరకే ఉంటారా. వారు అపుడే బిగ్ సౌండ్ చేస్తున్నారు. కాబోయే సీఎం లోకేష్ అని నినదిస్తున్నారు. రాజకీయాల్లో ముందు చూపు ఉండాలి. అలా ఉన్న వారంతా ముందే లోకేష్ బాబు టీం లో చేరాలనో లేక ఆయన దృష్టిలో పడాలనో రేపటి సీఎం లోకేష్ అని నిబ్బరంగా అనేస్తున్నారుదాంతో లోకేష్ చుట్టూ బలమైన రాజకీయ బంధం అల్లుకుంటోంది. నిన్నటికి నిన్న ప్రకాశం జిల్లాలో అదే జరిగింది. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అయితే ఉత్సాహం ఆపుకోలేక మా సీఎం లోకేష్ బాబే అనేశారు. లోకేష్ ని అలా అంటే బాబుకు సంతోషమే. తండ్రిగా ఆయనకు కావాల్సింది అదే. కానీ మిత్రపక్షంగా ఉన్న జనసేనతోనే రాజకీయ సంకటం ఉంది.

ఎందుకంటే జనసేన అధినేత పవన్ బాబు పదిహేనేళ్ళు సీఎం గా ఉండాలని అంటున్నారు. కానీ టీడీపీ శ్రేణులు మాత్రం 2029 నాటికి సీఎం లోకేష్ అని ఫిక్స్ అయిపోయారు వారు అందుకే ధైర్యంగా ఈ స్లోగన్స్ ఇస్తున్నారు. అంతా బాగానే ఉంది కానీ లోకేష్ పొలిటికల్ ఇమేజ్ ఈ స్థాయిలో వెలిగిపోతూంటే మిగిలిన వారి సంగతి ఏమిటి అన్న చర్చ సాగుతోంది.పవన్ కళ్యాణ్ సైతం పబ్లిక్ మీటింగ్స్ కి వెళ్తున్నారు. ఆయన వెళ్ళినపుడు ఫ్యాన్స్ కానీ జనసైనికులు కానీ ఓజీ ఓజీ అని స్లోగన్స్ ఇస్తున్నారు. గతంలో అయితే సీఎం అని అనేవారు. మరి ఎందుకో పవర్ స్టార్ గానే ఆయన్ని ఊహించుకుని కొత్త సినిమాల పేర్లే చెబుతున్నారా అన్నది ఆలోచిస్తున్నారు. వీటి కంటే ముందు చూస్తే కనుక పవన్ తాను స్వయగా బాబే ఆరోసారి కూడా సీఎం అని ప్రమోట్ చేస్తూ పోతున్నారు.దాంతో పవన్ కి ఆ ఆసక్తి లేదేమో అన్నది కూడా జనంలోకి వెళ్తోంది. ఇక లోకేష్ పట్టుదల ఆయన లక్ష్యాలు ఆయన దూకుడు, ఆయన ఉన్న బలమైన తెలుగుదేశం పార్టీ ఇవన్నీ దృష్టిలో ఉంచుకున్న వారు ఆయనకేంటి సీఎం మెటీరియల్ అనేస్తున్నారు దాంతో కాబోయే సీఎం గా లోకేష్ ఎలివేట్ అవుతున్నారు. ఏపీలో సీఎం కావాలని కోరుకుంటున్నది విపక్షంలో వైసీపీ. కానీ ఎన్నికలు పెట్టాలి. వైసీపీ గెలవాలి. దాంతో కాబోయే సీఎం జగన్ అన్నది వైసీపీలో సన్న సన్నగా వినిపిస్తోంది. ఎందుకంటే కేవలం 11 సీట్లతో వైసీపీ బాగా ఇబ్బందికరమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది.

ఇలా అన్ని వైపులా చూసుకుంటే లోకేష్ బాబు వైపే బిగ్ సౌండ్ వినిపిస్తోంది. రాజకీయాల్లో ఎపుడూ సానుకూలత ఉండాలి. పరిస్థితులు అలా డ్రైవ్ చేయాలి. జనంలో ఇవే నానుతూ ఒక జడ్జిమెంట్ కి ఆస్కారం కల్పిస్తాయి. అలా చూస్తే కనుక లోకేష్ కి మెల్లగా జనాల్లో యాక్సెప్టెన్స్ కి ఇవన్నీ కారణాలు అవుతున్నాయి. ఆ విధంగా చూస్తే ఏపీలో బాబు తరువాత ఎవరు అంటే లోకేష్ అన్నది ఠక్కున వచ్చే జవాబుగా ఉంది. దీనికి తగిన రాజకీయ వ్యూహాలు టీడీపీ వద్ద ఉంటే జనసేన అధినాయకత్వం మాత్రం ఇంకా ఒక అయోమయంలో ఉంది.

# ట్రంప్ ప్రతీకార సుంకాలపై పలు దేశాధినేతలు ఆగ్రహం..మోడీ మాత్రం మౌనం



**అమెరికా:** ప్రతీకార పన్నుల పేరుతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలపై ప్రపంచ దేశాలకు చెందిన పలువురు దేశాధినేతలు తీవ్రంగా స్పందించారు. ట్రంప్ నిర్ణయంతో అమెరికా ప్రజలు మూల్యం చెల్లించుకోక తప్పదని స్పష్టం చేయటం గమనార్హం. ప్రతీకార సుంకాల ఎపిసోడ్ ను పరిశీలిస్తే.. పలు సందర్భాల్లో భారత ప్రధాని నరేంద్ర మోడీ తనకు మంచి స్నేహితుడని.. గొప్ప ఫ్రెండ్ అని చెబుతూనే భారత్ తీరును తప్పు పట్టటమే కాదు..భారత్ మీద 26 శాతం సుంకాన్ని విధించటం తెలిసిందే. ఇంత జరిగినా.. ఇప్పటివరకు ట్రంప్ ప్రతీకార సుంకం వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోడీ ఇప్పటివరకు స్పందించింది లేదు. ఆయన మౌనం ఇప్పుడు పలు ప్రశ్నలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచింది.పలు దేశాలపై ట్రంప్ విధించిన ప్రతీకార సుంకాలపై పలు దేశాధినేతలు స్పందించారు. అన్ని దేశాల వారూ తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్లో అమ్ముకోవచ్చని.. అయితే కనీసం 10 శాతం సుంకం చెల్లించాలని పేర్కొన్నారు. నిజమైన స్నేహితుడు ఇలా పని చేయడంటూ మండిపడ్డారు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్. ఈ సుంకాలు తాము ఊహించలేదని.. నిజమైన స్నేహితుడి చేసే పని ఇది కాదన్నారు. ట్రంప్ టారిఫ్ చర్యలు అమెరికన్ ప్రజలు మూల్యం చెల్లించుకోక తప్పదని స్పష్టం చేశారు.ఈయూ దిగుమతులపై సుంకాలు వేయటం ఏ మాత్రం సరికాదని ఇటలీ ప్రధాని జార్జియా మెలోని పేర్కొన్నారు. ఈ అంశంపై తాము అమెరికాతో ఒప్పందం చేసుకోవటానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. తాము వాణిజ్య యుద్ధాన్ని కోరుకోవటం లేదని.. యూఎస్ తో కలిసి టారిఫ్‌లపై ఒక ఒప్పందం చేసుకుంటామని స్వీడన్ ప్రధాని ఉల్ఫ్ క్రిస్టర్సన్ చెప్పారు. కెనడా ప్రధాని ట్రంప్ చర్యల్ని తీవ్రంగా తప్పు పట్టారు. ట్రంప్ విధించిన భారీ సుంకాలకు వ్యతిరేకంగా పోరాడతామని.. ప్రతీకార సుంకాలు తాము విధిస్తామని ఆయన శపథం చేయటం గమనార్హం.అమెరికా అధ్యక్షుడి నిర్ణయం లక్షల్లోని కెనడియన్ల మీద ప్రత్యక్షంగా ప్రభావం చూపుతుందన్నారు. ట్రంప్ తీరుకు తగ్గట్లే.. జర్మనీ.. స్పెయిన్ తో సహా పలు దేశాలు తమ ప్రతీకార సుంకాల్ని ప్రకటించాయి. ట్రంప్ సుంకాల షాక్ ను తట్టుకోవటానికి వీలుగా బ్రెజిల్ సర్కారు ఏకంగా ఒక చట్టాన్నే తీసుకురావటం గమనార్హం. అయితే.. ఆ దేశ ప్రధాని ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఇదంతా ఒక ఎత్తు అయితే.. ప్రధాని నరేంద్ర మోడీ తన స్పందనను ఇప్పటివరకు తెలియజేయలేదు. ప్రతీకార సన్కాల ఎపిసోడ్ ను చూస్తే.. కీలకమైన ప్రతి సందర్భంలోనూ భారత్ ప్రస్తావన.. భారత ప్రధాని నరేంద్ర మోడీ పేరును ప్రస్తావిస్తూ.. భారత్ విధానాల్ని తప్పు పట్టటం తెలిసిందే. మరి.. ఇప్పటికైనా మోడీ స్పందిస్తారా? మౌనంగా ఉండిపోతారా?

# వరల్డ్ ఫేమస్.. మన వరంగల్ 'చపాటా' మిర్చి.. ప్రత్యేకతలివే



**వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర ఉత్పత్తికి మరోసారి అరుదైన గౌరవం దక్కింది. ఇప్పటికే తెలంగాణ ప్రాంతంలో పండించిన బియ్యం ఫిలిప్పీన్స్ కు సరఫరా చేసింది రాష్ట్ర ప్రభుత్వం. తాజాగా వరంగల్ ప్రాంతంలో ప్రసిద్ధిగాంచిన చపాటా మిర్చికి జియోగ్రాఫికల్ ఐడెంటిటీ లభించింది. ఈ మేరకు చపాటా మిర్చికి జీఐ ట్యాగ్ సర్టిఫికేట్ ఇస్తూ భౌగోళిక గుర్తింపు సంస్థ నిర్ణయం తీసుకుంది. దీంతో తెలంగాణ నుంచి జీఐ ట్యాగ్ పొందిన 18వ ఉత్పత్తిగా చపాటా మిర్చి నిలిచింది.వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం తిమ్మంపేట మిరప రైతు ఉత్పత్తిదారుల సంఘం, మహబూబాబాద్ జిల్లా మల్యాలలోని జెన్నారెడ్డి వెంకటరెడ్డి హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్త కే. భాస్కర్, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చర్ యూనివర్సిటీ కీలక పాత్ర పోషించాయి. చపాటా మిర్చికి ట్యాగ్ కోసం 2022లోనే చెన్నైలోని ఇండియన్ పేటెంట్ సంస్థకు అప్లై చేశారు. ఎట్టకేలకు దీనికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.చపాట మిర్చికి అంతర్జాతీయ స్థాయిలో మంచి గిరాకీ ఉంది. చపాట మిర్చి ఎరుపు రంగులో ఉంటుంది. కారం తక్కువగా ఉంటుంది. దీంతో ప్రపంచ మార్కెట్లో ఈ మిర్చికి డిమాండ్ అధికం. ఇందులో ఒలియోరెసిన్ ( మిరప నుంచి తీసే నూనే) శాతం.. మిగతా మిర్చి రకాలతో పోల్చితే తక్కువగా ఉంటుంది కాబట్టి ఘాటు తక్కువగా ఉంటుంది. చైనా, యూకే, యూఎస్, జర్మనీతో పాటు ఇరత యూరోపియన్ దేశాల్లో ఈ మిర్చికి మంచి డిమాండ్ ఉంది.ధర ఎంతంటే..వరంగల్ చపాటా మిర్చి క్వింటా ధర రెండేళ్ల క్రితం రూ. లక్ష దాకా పలికింది. ప్రస్తుతం చపాటా మిర్చి కిలో ధర మార్కెట్లో కేజీ రూ.300 దాకా ఉంది. జీఐ ట్యాగ్ వల్ల దీని ధర కిలోకు రూ.450 నుంచి సమాచారం.

# తిరు వీధుల్లో ఊరేగిన దేవదేవుడు



**తిరుమల:** ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. బుధవారం నాడు 72,721 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 25,545 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా నాలుగు కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 14 కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి ఎనిమిది నుంచి 10 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదం, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.తిరుపతి శ్రీ కోదండరామస్వామి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు గురువారం ఉదయం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ఉదయం 9:15 నిమిషాలకు శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరాములవారు రథాన్ని అధిష్టించి నాలుగు మాడ వీధుల్లో విహరించారు.డప్పు వాయిద్యాలు, భజన బృందాల కోలాటాల మధ్య భక్తులు రథాన్ని లాగారు. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు అందించారు. వేలాదిమంది కోదండరాములవారిని దర్శించుకున్నారు. పూజలు చేశారు. రథం నాలుగు మాడ వీధుల్లో ఊరేగి యథాస్థానానికి చేరిన తరువాత ప్రబంధం, వేద శాత్తుమొర నిర్వహించి హారతి ఇచ్చారు అర్చకులు.

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4 గంటల వరకు అర్చకులు స్నపన తిరుమంజనం, ఆస్థానాన్ని నిర్వహిస్తోన్నారు. సాయంత్రం 7 నుండి రాత్రి 8:30 గంటల వరకు అశ్వవాహన సేవ వేడుకగా జరగనుంది. శుక్రవారం ఉదయం 9 నుండి 10:30 గంటల వరకు కపిలతీర్థంలో చక్రస్నాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.ఇదే ఆలయంలో 6 నుండి 8వ తేదీ వరకు శ్రీ రామనవమి ఉత్సవాలు ఘనంగా జరుగనున్నాయి. నవమి రోజున ఉదయం మూలవర్లకు అభిషేకం, ఉదయం 8 నుండి 9 గంటలకు శ్రీ సీత లక్ష్మణ, ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం, మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ రామనవమి ఆస్థానం జరుగనుంది. రాత్రి 7 గంటలకు విహరిస్తారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఘనంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు

**-కోనాపురం కురుమ కుల యువ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకల నిర్వహణ**



**చెన్నారావుపేట: 3 ఏప్రిల్**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండ లం, కోనాపురం గ్రామంలో ఘనంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు గ్రామ కురుమ కుల యువ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిం చారు.ఈ సందర్భంగా గురువారం వారి కుల దైవమైన బీరన్న దేవాలయంలో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం కురుమ కుల యువ సంఘం అధ్యక్షులు ఈర నవీన్ మాట్లాడుతూ: జనగామ జిల్లా, దేవరుప్పుల మండలం, కడవెండి గ్రామంలో గట్టమ్మ- కొండయ్య దంపతులకు దొడ్డి కొమరయ్య జన్మించగా, గొర్రెల కాపరిగా తన వృత్తిని కొనసాగిస్తూ తన చుట్టూ చరిగే అన్యాయాన్ని, దోపిడిని సహించలేక 20 ఏళ్ల వయసులోనే ఉద్యమాలు మొదలుపెట్టిన వీరుడు దొడ్డి కొమరయ్య. భూస్వాముల, దొరల అరాచకాల విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మరణించిన తొలి వీరుడు దొడ్డి కొమరయ్య.దున్నేవాడిదే భూమి అంటూ వ్యవస్థ మార్పు కోసం ఓరుగల్లు గడ్డపై పోరాట పటిమను పరిచయం చేసిన దొడ్డి కొమరయ్య లాంటి మహనీయులను నేటి యువకులు స్మరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో కురుమ కుల యువ సంఘం అధ్యక్షులు పోతరాజు రాజు, కోరే రవికుమార్, ఈర అనిల్, పోతరాజు మహేందర్, మరి పాల వెంకటేష్, దయ్యాల ప్రవీణ్, పోతురాజు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆదర్శం ఆదిభట్ల

### కమిషనర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో మరో ముందడుగు




**ఇబ్రహీంపట్నం : ఏప్రిల్ 4,**
ఆస్తి పన్ను వసూళ్లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆదిభట్ల మున్సిపల్ కమిషనర్ బా లకృష్ణ కన్సిస్టెంట్ అచీవర్ అవార్డును సిడిఎంఏ చేతుల మీదుగా అందుకున్నారు. 2023- 24, 2024-25 ఆర్థిక సంవత్స రాలలో ఉత్తమ వసూలను రాబట్టడం దానికిగాను ఈ అవార్డు దక్కినందుకు సంతోషంగా ఉందని తెలి పారు.2022 -2024 వరకు స్వచ్ఛభారత్ మిషన్లో భాగంగా స్వచ్ఛత కార్యక్రమాలు స్వచ్ఛ సర్వేక్షన్ లో మెరుగైన ప్రదర్శన చేయడం,
కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా స్వచ్ఛ కార్య క్రమాలు సాలేదు వెస్ట్ మేనేజ్మెంట్లో ఉత్తమ ప్రతిభను కనబరిచినందుకు సీ యస్ ఈ ,ఎమ్ ఓ ఎచ్ యు ఏ ఆధ్వర్యంలో సీ యస్ ఈ డైరెక్టర్ చేతుల మీదుగా చేంజ్ మేకర్స్ అవార్డు తీసుకున్న విషయం తెలిసిందే.

## కోనాపురం గ్రామ ప్రజా పంపిణీ వ్యవస్థ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం

**-ముఖ్య అతిథులుగా చెన్నారావుపేట మండల తాసిల్దార్ ఫణికుమార్ నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్**



**చెన్నారావుపేట: 3 ఏప్రిల్**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం ,కోనాపురం గ్రామంలో గురువారం సన్న బియ్యం పంపిణీ కార్యక్ర ˇమాన్ని చెన్నారావుపేట మండల తాసిల్దార్ ఫణికుమార్, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ ప్రారంభించారు.గ్రామంలోని షాప్ నెంబర్ 4302005లో ఈ పథకాన్ని ప్రారంభిస్తూ ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున రేషన్ కార్డులోని కుటుంబ సభ్యులందరికీ సన్న బియ్యాన్ని అందించనున్నట్లు డీలర్ మాసాడి రమేష్ తెలిపారు.చెన్నారావుపేట మండల తాసిల్దార్ ఫణికుమార్ మాట్లాడుతూ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్నబియ్యం పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగ ˇపరుచుకోవాలని, పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆహార భద్రతను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు తెలిపారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ మాట్లాడుతూ: ఇకనుండి గ్రామాలలో పేద ప్రజలు సైతం సన్నబియ్యంతో అన్నం తినే రోజులు వచ్చాయని, రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆహార భద్రతను కల్పించుటకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మండల నరసింహారాములు, మాజీ ఎంపీటీసీ ఆవుల రాములు, మాజీ సర్పంచ్ కాసుల శోభ-తిరుమల్, మాజీ సొసైటీ డైరెక్టర్ ఎడ్ల మంజుల-నారాయణరెడ్డి, చెన్నారావుపేట సొసైటీ సీఈఓ చిట్టే రవి, డీలర్ మాసాడి రమేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, లింగాపురం మాజీ సర్పంచ్ తప్పెట రమేష్, మండల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ జేఏసీ చెన్నారావుపేట మండల నూతన కమిటీ ఎన్నిక



**చెన్నారావుపేట: 3 ఏప్రిల్**
:వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలో గురువారం మాదిగ జేఏసీ చెన్నారావుపేట మండల నూతన కమిటీ ఏర్పాటు చేశారు.వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, రాష్ట్ర అధ్యక్షులు బొల్లికొండ వీరేందర్, కొడారి వినాయకరావు ఆదేశాల మేరకు నర్సంపేట నియోజకవర్గం ఇన్చార్జి నర్మెట యాదగిరి, నర్సంపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు కొయ్యల భాస్కర్, మంద విజయ్ ఆధ్వర్యంలో మాదిగ జేఏసీ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా చెన్నారావుపేట మాదిగ జేఏసీ అధ్యక్షులుగా తిమ్మరాయన్ పహాడ్ గ్రామానికి చెందిన మంద చిన్ను, జోజిపేటనారాయణ తండాకు చెందిన ములుగురి స్వామి ఉపాధ్యక్షులుగా, ఎల్లాయిగూడెం గ్రామానికి చెందిన అర్కాల రాజేందర్ సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఎర్ర సాగర్, జన్ను నరేష్, తుమ్మలపల్లి అనిల్, బుర్రి అశోక్, ఇసంపెల్లి ఐలయ్య, కన్నం సత్య, పుటికల ప్రభాకర్, చింతల రాములు, వడ్లకొండ సంజీవ, సింగారపు విజయ్ వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## సమష్టి కృషితో లిజిల్లా వైద్యారోగ్యశాఖ కు గుర్తింపు తీసుకురావాలి

**డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు**




**పార్వతీపురం మన్యం జిల్లా. ఏప్రిల్ 3**
:అంకిత భావంతో పనిచేసి మెరుగైన ఫలితాలు అందించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు కార్యాలయ సిబ్బందికి సూచించారు.ఆరోగ్య కార్యాలయంలో ప్రోగ్రాం అధికారులు,సిబ్బందికి గురువారం సమావేశం నిర్వహించి ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. ప్రజారోగ్యం దృష్ట్యా జిల్లాలో చేపడుతున్న ప్రతీ కార్యక్రమానికి సంబంధించిన ప్రగతి నివేదికలను ఎప్పటికపుడు సిద్ధం చేసి సకాలంలో అందజేయాలన్నారు. తద్వారా వెనుకంజలో ఉన్న ఆరోగ్య కేంద్రాలను గుర్తించి అందుకు గల కారణాలపై విశ్లేషణ జరిపి పని తీరును మెరుగు పర్చవచ్చని తెలిపారు.అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదును తీరును పర్యవేక్షించాలన్నారు.ఈ క్రమంలో మాతా,శిశు వైద్య సేవలు,టీకా నిర్వహణ,అసంక్రామిక వ్యాధుల సర్వే(ఎన్సీడి),టిబి,లెప్రసీ,స్కూల్ హెల్త్,స్వచ్ఛ ఆంధ్ర తదితర ఆరోగ్య కార్యక్రమాలు జిల్లాలో పకడ్బందీగా అమలు జరిగేలా పర్యవేక్షణ చేసి,సంబంధిత పోర్టల్స్,యాప్ ల నమోదు తీరును పరిశీలించాలని ప్రోగ్రాం అధికారులు,సిబ్బందికి సూచించారు.ఎక్కడైనా వ్యాధులు గుర్తిస్తే ఎపిడెమిక్ సెల్ అక్కడ వైద్య సిబ్బందిని అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఉండాలన్నారు. అందరూ సమయపాలన పాటిస్తూ మెరుగైన పనితీరు కనబర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డా ఎం. నారాయ ణరావు,జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి. జగన్మోహనరావు,డా పిఎల్. రఘుకుమార్,డా ఎం.వినోద్ కుమార్,సూపరింటెండెంట్ కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## " గరీబీ హఠావో " నినాదాన్ని అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి**



**కల్వకుర్తి : ఏప్రిల్ 3 :** శ్రీమంతుల తరహాలో పేదలు కూడా సన్నబియ్యం తినాలనే ఆలోచనతో ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసింది. కాంగ్రెస్ హయాం లోనే రేషన్ షాపు ల విధానంతో పాటు బియ్యం సరఫరా పథకాలు, మొదల య్యాయి.పేదల కోసం ఆలోచించే ఈ పథకం మా ప్రభుత్వం తీసుకు వచ్చింది.ఎన్టీఆర్ కంటే ముందు కాంగ్రెస్ సీఎం కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి పేదలకు రూపాయి 90 పైస లకే కిలో బియ్యం ఇచ్చే పథకాన్ని ప్రారంభించారు.ఆ తరువాత అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్ ఈ పథకాన్ని కొనసాగించారు.మా ప్రభుత్వం తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుంది అని అన్నారు.చరిత్రలో ఎవరు సీఎం అయినా ఈ పథకం కొనసాగిస్తారని అన్నారు.సోనియాగాంధీ ఆహార భద్రతా చట్టం తీసుకొచ్చేందుకు ఎంతో కృషి చేశారు.పేదలకు బియ్యం పంపిణీ సహా ఇప్పుడు సన్న బియ్యం పంపిణీ వరకు అన్ని పథకాలు కాంగ్రెస్ హయాం లోనే మొదలయ్యాయి అని వారు తెలిపారు. తెలంగాణలో సన్న బియ్యం పంపిణీ కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని కేంద్రమంత్రి బండి సంజయ్ చెప్పగా,2013లో ఆహార భద్రతా చట్టాన్ని అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% అని, బిజేపి అధికారంలోకి వచ్చిన 12 ఏళ్లలో ఎందుకు సన్న బియ్యం ఇవ్వాలేదో చెప్పాలని,పైగా మోదీ ఫోటో పెట్టాలన్న బండి సంజయ్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సన్న బియ్యం ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలి అని డిమాండ్ చేశారు.

# సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపైన పోలీసుల నిర్బంధం ఆపాలి

**-హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మే ఆలోచనని ప్రభుత్వం విరమించుకోవాలి**
**-సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్**



**చెన్నారావుపేట: 3 ఏప్రిల్** వరంగల్ సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు యూనివర్సిటీ భూముల అమ్మకలపై మరియు విద్యార్థులపై జరుగుతున్న లాఠీచార్జిలపై ఖండిస్తూ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: హెచ్.సీ.యు భూముల రక్షణ కోసం పోరాటం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి నాయకులను, సీపీఎం నాయకులను ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని, గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులు అనేక మాయ మాటలు చెప్పారని, కొత్త సీసాలో పాత సారాయి అన్న మాదిరిగా ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు.తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టడం సిగ్గుచేటని ఆయన అన్నారు.400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు.విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని, అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని, ఐదు రోజుల నుండి పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని, ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని కొంతమంది విద్యార్థులను రిమాండ్ చేసి మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం అనేది సిగ్గుమాలిన చర్య అని, ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించకోవాలని డిమాండ్ చేశారు, లేకపోతే వామపక్షాల మద్దతుతో అధికారంలోకి తీసుకువచ్చిన మీ ప్రభుత్వాన్ని అదే వామపక్షాల ఐక్యతతో కూల్చివేస్తామని హెచ్చరించారు.

# ఉలవల వలన కలిగే ప్రయోజనాలతో మీ ఆరోగ్యం రేసుగుర్రం



ఉలవలు.. మనకు ఎన్నో పోషకాలను ఇచ్చే, మన ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేసే గింజ ధాన్యాలలో ఉలవలు ఒకటి. ఉలవలలో ఉండే ప్రయోజనాలు మరే ఆహార పదార్థాలలోను ఉండవు అంటే నమ్మి తీరాల్సిందే. అయితే ఉలవలు మనకు ఇచ్చే ఆరోగ్య ప్రయోజనాలను చూడండి.ఉలవలతో ఆరోగ్యంఉలవలు రుచికే కాదు ఆరోగ్యానికి చాలా మంచిది. ఉలవల్లో ఫైబర్, ప్రోటీన్ ఎక్కువగా ఉంటాయి.ఉలవల్లో ప్రోటీన్, ఐరన్, కాల్షియం, ఫాస్ఫరస్, పీచుపదార్థం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఉలవల్లో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఊబకాయం సమస్య ఉన్నవారు ఉలవలను ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచిది.అయితే వీరు ఉలవలను ఎలా ఆహారంలో చేర్చుకోవాలి అంటే ఉలవలను ఉడకబెట్టిన నీటిని చారుగా కాచి, ఉలవచారుని తీసుకుంటే చాలా మంచిది. ఇది చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుంది. దీంతో క్రమ క్రమంగా ఊబకాయానికి చెక్ పెట్టవచ్చు. లావుగా ఉన్నవాళ్ళు బ్రేక్ ఫాస్ట్ లో ఉలవ పచ్చడి చేసుకొనే తింటే సన్నబడిపోతారు. ఉలవ పచ్చడి తినే వారు క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే మరింత రిజల్ట్ కనిపిస్తుంది.రక్త హీనతకు ఉలవలు బెస్ట్క్రమం తప్పకుండా పీరియడ్స్ రాని మహిళలలు ఎనిమిది గంటలు నానబెట్టిన ఉలవలు తినడం వలన ఆ సమస్యకు చెక్ పెట్టవచ్చు. ఉలవలు తీసుకునే సమయాల్లో మంచి నీరు ఎక్కువగా తాగాలి. రక్తహీనతతో బాధపడేవారు తొందరగా అలసటకు గురవు తారు.ఎప్పుడు నీరసంగా ఉంటారు మామూలు ఆహారంతో సరైన పోషకాలు అందక ఎప్పుడూ బలహీనంగా కనబడుతుంటారు. వారిలో చూపు మందగిస్తుంది ,జ్ఞాపక శక్తి కోల్పోతారు. ఇలా ంటివారికి మంచి ఆహారం ఉలవలు అని చెప్పొచ్చు.ఉలవలు మన శరీరానికి కావాల్సిన శక్తిని ఇస్తాయి. ఉలవలు రక్త నాళా లలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్ని కరిగించడంలో సహా యపడతాయి.ఉలవలు జీర్ణ శక్తిని మెరుగుపరుస్తాయి.

## జ్ఞాపకశక్తి మందగిస్తుందా.. అయితే మెదడును షార్ప్‌గా ఉంచే ట్రిక్స్ ఇవిగో

మన రోజువారీ జీవనశైలి, ఆహారం, ఒత్తిడి, శారీరక శ్రమలతో మానసిక సామర్థ్యం ప్రభావితమవుతుంది. కొన్నిసార్లు మతిమరపు సమస్యలు, సాధారణంగా గందరగోళం, ఏదైనా గుర్తు పట్టలేకపోవడం, ఏదైనా పని మరిచిపోవడం అనేవి సాధారణమే. కానీ దీర్ఘకాలికంగా జ్ఞాపకశక్తి మందగిస్తే, అది ఆందోళనకరమైన విషయం కావచ్చు. అయితే, సరైన ఆహారం, వ్యాయామం, మానసిక శ్రమ, జీవనశైలి మార్పులు ద్వారా మెదడును ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.మెదడుకు సరైన ఆహారం అందించాలిశరీరానికి, ముఖ్యంగా మెదడుకు అవసరమైన పోషకాలు అందకపోతే జ్ఞాపకశక్తి మందగించవచ్చు. అందుకే, పోషకాహారం తీసుకోవడం అనేది అత్యంత కీలకం. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉన్న ఆహారాలను తీసుకోవాలి. ముఖ్యంగా చేపలు, అవిసె గింజలు, వాల్‌నట్స్ తినడం మెదడుకు మేలు చేస్తాయి.యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే బెర్రీ పండ్లు, గ్రీన్ టీ, క్యారెట్, బీట్‌రూట్ లాంటి ఆహారాలు మెదడును ఉత్తేజితం చేస్తాయి. పెరుగును తినడం వల్ల దానిలోని ప్రొబయాటిక్స్ ఉండటం వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. డార్క్ చాక్లెట్ కూడా జ్ఞాపకశక్తిని పెంచుతుంది. ఇది మెదడుకు కావాల్సిన యాంటీఆక్సిడెంట్లు అందిస్తుంది.





# తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు న్యాయం చేయాలి

**సీఎం రేవంత్ రెడ్డికి ఫర్ డిమాండ్లతో వినతి పత్రం ఇచ్చిన రామలింగం**



**కొమరం బీమ్ ఆసిఫాబాద్: ఏప్రిల్ 04** :తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు న్యాయం చేయాలని, నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారథి లో ఉద్యోగాలు కల్పించాలని, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా నిరుద్యోగ కళాకారులు కోరారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో వారు మాట్లాడుతూ..ఇటీవల సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, మెదక్ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి అసెంబ్లీలో నిరుద్యోగ కళాకారుల పక్షాన తమ గళ న్ని వినిపించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కళాకారుల పాత్ర ఎనలేనిదని, కళాకారులు లేని తెలంగాణ ఉద్యమాన్ని ఊహించలేమని, సి ఏం రేవంత్ రెడ్డి కి నిన్న డిల్లీలో రామలింగం వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .వినతి పత్రం ఇవ్వగా సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైన సాంస్కృతిక సారథిలో నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నిరుద్యోగ కళాకారుల అధ్యక్షురాలు సంధ్య, డోంగ్రి సంతోష్, మేడి కార్తీక్, సమ్మక్క, రణధీర్ ఆర్యన్ రాథోడ్ ప్రశాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చేర్మెన్ పదవి మాదిగ సామజిక వర్గానికి కేటాఇంచాలి

**తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు లాల్ కుమార్**



**సంగారెడ్డి,కంగ్టి,ఏప్రిల్ 03** : సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిదిలోని తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు లాల్ కుమార్, నారాయణఖేడ్ నియోజకవర్గంలోని వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్గా మాదిగ సామాజిక వర్గానికే కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ తడ్కల్ క్లస్టర్ అధ్యక్షులు మాట్లాడుతూ గతంలో గడచిన అనేక సంవత్సరాలుగా ఉన్నత స్థాయి కుల సముదాయాలకు వ్యవసాయ మార్కెట్ చైర్మన్గా నియమించి, మాదిగ సామాజిక వర్గానికి విస్మరించారని మండిపడ్డారు. నామినేటెడ్ పోస్టులతో మొదలుకొని వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ వరకు మాదిగ సామాజిక వర్గానికి చోటు కల్పించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మాదిగ సామాజిక వర్గానికి అనాది కాలం నుంచి ఓట్ల కొరకు మాత్రమే ఉపయోగించుకుంటున్నారు కానీ,మాదిగ సామాజిక వర్గ సభ్యులకు ఎటువంటి పదవులు కల్పించే ప్రయత్నం గత ప్రభుత్వం పట్టించుకోలేదని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వ ఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్,అధికారం చేపట్టి 16 నెలలు గడుస్తున్న మాదిగ సామాజిక వర్గానికి పట్టించుకునే పాపాన పోలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా మాదిగలకు ఖేడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా మాదిగలకు నియుక్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.లేనియెడల 20వేల డప్పులతో ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ విషయంపై చొరవ తీసుకోకా ఆశ మాసిగా వదిలేస్తే రాబోయే స్థానిక ఎన్నికల్లో మాదిగ సామాజిక వర్గం సత్తా చూపిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ ఉపఅధ్యక్షులు అంజయ్య, ఎర్రోళ్ల. మొగులయ్య,ఎర్రోళ్ల.చిన్న సాయిలు,మేత్రి సాయిలు,ఎర్రోళ్ల జైపాల్,ఎర్రోళ్ల.డేవిడ్, ఘనపూర్ మేత్రి. సాయిలు,ఎర్రోళ్ల.రాజశేఖర్,ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తడ్కల్,చాప్ట కే, రాజారామ్ తాండ లో సన్న బియ్యం పంపిణి

**ఆర్ఐ మల్లేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వై మల్లారెడ్డి**



**సంగారెడ్డి,కంగ్టి,ఏప్రిల్ 03** :సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్,చాప్ట కే, రాజారామ్ తాండ లో గురువారం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్న బియ్యన్ని లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున అందజే స్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వై మల్లారెడ్డి,ఉపాధ్యక్షులు బ్రహ్మానందరెడ్డి,తాజా మాజీ సర్పంచ్ పల్లవి పరశురాం,మాట్లాడుతు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్న బియ్యంని నూతన సంవత్సరం ఉగాది కానుకగా ఇవ్వడం సంతోషం అని నెటీ నుంచి ప్రతి ఒక్కరికి పేద ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ సన్న బియ్యం అన్నాన్ని భూజించాలనే ఉద్దేశంతో ఈ బియ్యన్ని పంపిణి చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని,ప్రతి ఒక్కరికి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,మహిళ మణులకు బస్ ఫ్రి, రెండు లక్షల రూపాయల రుణమాఫీ,అలాగే రైతు భరోసాను, కొనసాగిస్తున్నామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలో రాగానే, ఉద్యోగలు భర్తీ,ఎస్సి రిజర్వేషన్ కు మద్దత్తు గా అసెంబ్లీలో బిల్లు పాస్ చేసుకోవడం, బీసీల రిజర్వేషన్ పెంపుకు మద్దత్తు తెలపడం జరిగింది.అని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ సావిత్రి మనోహర్, జాదవ్ రవీందర్,తాజా మాజీ సర్పంచ్లు పల్లవి పర్సురామ్,గడ్డపు మనోహర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, కోటగిరి మనోహర్,తోమ్రే బాలప్ప,తట్టి వీరేశం, ఆకుల రాములు,ఖిరు నాయక్, ఉప సర్పంచ్ ముంగీలాల్,లక్ష్మన్, మణిరం, బాబు షింగ్, ధుమ, జాదవ్ బాబు షింగ్,మతురా కిషన్,అశోక్, రాజు రామ్ కిషన్, జాదవ్ గోపాల్, నాందేవ్, రామ్ కిషన్,అశోక్,శివాజీ రావు,మాణిక్,మల్ శెట్టి,నగౌండ, రాజుపాటిల్,హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పట్నం



**మద్దూరు, కొడంగల్ (ఏప్రిల్ 3) :** కొడంగల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి గురువారం నియో జకవర్గ ంలోని వివిధ మండలాల్లో జరిగిన పలు వివా హాలు, గృహప్రవేశంతో పాటు వివిధ శుభకార్యాలకు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన గృహప్రవేశానికి, రుద్రారం గ్రామంలోని శుభకార్యానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రికెట్ క్రీడాకారులకు రెండవ 15000 బహుమతి అందజేసిన బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి



**గుర్రంపోడు ఏప్రిల్ 3** గుర్రంపోడు మండల కేంద్రంలో శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన క్రికెట్ రెండవ బహుమతి 15000 రూపాయలు గుర్రంపోడు క్రీడాకారులకు బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి గురువారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుర్రంపోడు బి ఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు కోనూరు సైదిరెడ్డి, బి ఆర్ఎస్ గుర్రంపోడు మండల యువజన ప్రధాన కార్యదర్శి వేముల యాదయ్య,గుర్రంపోడు టీం క్రీడాకారులు యువత క్రికెట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మా తల్లిదండ్రులు పడిన కష్టం మేము వృధాకానివ్వలేదు

**అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న దుబ్బ తండ సోదరీ సోదరుల విజయ గాథ**



**మిర్యాలగూడ డివిజన్ ఏప్రిల్ 03,** :నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం పర్రునాయక్ తండ గ్రామ పంచాయతీ పరిధిలో గల దుబ్బతండాకి చెందిన అన్నతమ్ముళ్ళతో పాటుగా వారి సోదరి యేక్క విజయ గాథను తండావాసుల్లో పండగ వాతావరణం నెలకొన్నదని చెప్పవచ్చు.వారి విజయ గాధ ఈ విధంగా ఉన్నది ఒకరు రైల్వే స్టేషన్ మాస్టారు కాగా ఇంకొకరు జూనియర్ లెక్చరర్ గా లాస్ట్ బట్ నాట్ లీస్ట్ అన్నట్లు ఇంకొకరు తాజాగా విడుదలైన గ్రూప్ 1 లో డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగాన్ని సాధించారు.ఇక వివరాలలోనికి వెళ్తే తేజవత్ మల్య నాయక్ కి ముగ్గురు కొడుకులలో పెద్ద కుమారుడు టి.చినసక్రు ఆ తర్వాత కవల పిల్లలైన రాము,లక్ష్మణ్వారి కుటుంబంలో మొదటగా రాము పెద్ద కుమారుడైన తేజవాత్ నేతాజీ రైల్వే స్టేషన్ మాస్టారుగా 2022 లో ఉద్యోగం సాధించగా( రాము హైదరాబాద్ లో వాచ్మెన్ గా పనిచేస్తూ ఇద్దరు కుమారులను ఉన్నత విద్యను అందించటానికి తీవ్రంగా కష్టపడడం జరిగింది ) ఆ తరువాత చినసక్రు యొక్క చిన్న కూతురైన రమాబాయి ఇంటర్మీడియట్ జూనియర్ లెక్చరర్ గా 2024వ,సంవత్సరంలో ఉద్యోగం సాధించింది (చినసక్రు గ్రామంలో చిన్న కిరాణా దుకాణం నడుపుతూ అపుడప్పుడు చేపల వేటకు వెళ్ళి కుటుంబ ఆర్థిక పరిస్థితులను నెట్టకు వస్తూ పిల్లల చదువుల పట్ల ఎప్పుడు నిర్లక్ష్యం వహించలేదు)ఇక లక్ష్మణ్ పెద్ద కుమారుడైన తేజావత్ అశోక్ నాయక్ పరీక్ష ఫలితాల్లో డిప్యూటీ కలెక్టర్ గా 2025 వ,సంవత్సరంలో బాధ్యతలు నిర్వహిస్తారని సంతోషం వ్యక్తం చేస్తూ తను వ్యవసాయం చేసుకుంటూ ప్రతిరోజు మిర్యాలగూడ పట్టణంలోని అడ్డా మీద కూలి పనికి పోయి తన ఇద్దరు కుమారులని ప్రభుత్వ ఉద్యోగాల కోసం హైదరాబాదు నగరంలో ఉన్నత చదువులు చదివించాలని నేను పడ్డ కష్టానికి ఫలితం ఇప్పుడు వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు.

# రేషన్ షాపు ముందు నరేంద్రమోడీ ఫోటో పెట్టాలి

## బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్



**కల్వకుర్తి ఏప్రిల్ 3,** కల్వకుర్తి మున్సిపాలిటీలో ఉన్న సిల్లారుపల్లి లోని,9వ రేషన్ షాప్ వద్ద సన్నబియ్యం పంపిణీ పథకం బిజెపి నాయకులు ప్రారంభించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉగాదికి ప్రారంభించిన 6కేజీల సన్నబియ్యం పథకంలో కేంద్ర ప్రభుత్వ వాటా 5 కేజీలు ఉన్నందున,తెలంగాణ వ్యాప్తంగా ఉన్న రేషన్ షాపుల వద్ద భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ఖచ్చితంగా పెట్టాలని, అందుకు అనుగుణంగా కలెక్టర్లు,ఆర్డీవోలు,ఎమ్మార్వోలు ,రేషన్ డీలర్లు చర్యలు తీసుకోవాలని లేని యెడల బిజెపి నాయకులు ఊరు వాడ తిరిగి ప్రజల ముందుకు మీ కుట్రలను బయట పెడతామని, కల్వకుర్తి పట్టణ బిజెపి అధ్యక్షులు గన్నోజు బాబీదేవ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నీరు కంటి రాఘవేందర్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగి వివేకానంద, మాజీ అధ్యక్షులు బోడ నరసింహ, గుండోజు గంగాధర చారీ,బీజేవైఎం జిల్లా సెక్రెటరీ ధన్నోజు నరేష్ చారి, నాయకులు మిరియానం శ్రీకాంత్, పెద్దారి పర్వతాలు, నాప శివ, తోడేటి అరవింద్ రెడ్డి,దేవర్ల కుమార్, రేషన్ డీలర్ మహమ్మద్ సిరాజుద్దీన్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభం

**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకం**

**రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం సన్నబియ్యం పథకం**



**కౌటాల: ఏప్రిల్ 3,** :మండలంలోని గుడ్లబోరి గ్రామపంచాయతీలో గురువారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం కౌటాల మండలం గిర్ధవార్ చంద్రే, దిలీప్ చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. ఈ సన్న బియ్యాన్ని ప్రతి ఒక్క రేషన్ కార్డుదారులు వినియోగించి తినాలని దళారులకు అమ్మవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడ్ల బోరి కార్యదర్శి భాస్కర్, రేషన్ డీలర్ నిర్మల,ఆశ వర్కర్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ నిర్మూలనకై అఖిలపక్షం ఆధ్వర్యంలో మడికొండ సీఐ కి వినతి పత్రం



**కాజీపేట: ఏప్రిల్ 03,** కాజీపేట మండలంలోని మడికొండ డంపింగ్ యార్డ్ నిర్మూలనకై అఖిలపక్షం ఆధ్వ ర్యంలో సోమవారం రోజున 66 డివిజన్ ల నుం చి మడికొండ డంపింగ్ యార్డ్ కు వచ్చే చెత్త వాహనాలను మడికొండలోకి రానివ్వకుండా అడ్డుకోవడానికి పర్మిషన్ కొరకు మడికొండ సిఐ పుల్యాల కిషన్ కు, 64 డివిజన్ కార్పొరేటర్ ఆవాల రాధిక రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధి కార ప్రతినిధి గడ్డం మహేందర్, జాంబవ సంఘం మాజీ అధ్యక్షులు రాస మల్ల వెంకటస్వామి, బి ఆర్ ఎస్ నాయకులు ఆరూరి తిరుపతి, పరవస్తు రఘు,తదితరులు పాల్గొన్నారు.

# చిన్న బంజర రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ



**గార్ల: ఏప్రిల్ 3,** :పేదవాడి ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా అందిస్తున్న సన్నబియ్యం ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని బానోత్ మోతిలాల్ గ్రామస్తులకు సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రేషన్ షాపుల ద్వారా అందించే సన్న బియ్యం పంపిణీలో భాగంగా చిన్న బంజారా గ్రామంలోని రేషన్ షాపులో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో గ్రామస్తులతో కలిసి బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బానోతు మోతిలాల్ మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డులు ఉన్న ప్రతి కుటుంబంలోనే

ప్రతి ఒక్కరు 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా, రేషన్ కార్డుల ద్వారా పేదవాడికి సన్న బియ్యం పంపిణీ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిం దన్నారు. ఈ కార్యక్రమంలో బానోత్ బాలు, తేజావత్ మాన్సింగ్, తేజావత్ తరుణ్, మాలోత్ భాను, హీరలాల్, సురేష్, చాంద్మల్, బిచ్చ, ప్రశాంత్, లాల్ సింగ్, డీలర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ క్రీడాకారులకు మొదటి బహుమతి 25000 అందజేసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వెలగాపురి కరుణాకర్ రావు



**గుర్రంపోడు: ఏప్రిల్ 3 :** నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా గుర్రంపోడు మండలం ములకలపల్లి గ్రామం గెలుపొందడం జరిగింది. వెలగపూరి కర్ణాకర్ రావు 25000, మొదటి బహుమతి నీ అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ సభ్యులు కెప్టెన్ మండల్ లింగయ్య,వైస్ కెప్టెన్ నీలాం అంజి, వేణు,భీమనపల్లి అంజి, కర్నాటి వినోద్ కుమార్, వీవనపల్లి వెంకటేష్, సిల్వేరి వెంకటేష్,పగిళ్ల శివ, సిల్వర్ కిరణ్, భీమనపల్లి పెద్ద అంజి, సిద్ధు,ప్రసాదు, ఆకాష్,అంబేద్కర్, పోలేని లింగస్వామి, కొప్పుల్ శివ,కాటం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం నిరుపేదలకు ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేసిన, ఉప్పల



**కల్వకుర్తి :ఏప్రిల్ 3,** :తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు- ఉప్పల వెంకటేష్.కల్వకుర్తి నియోజకవర్గంలోని కల్వకుర్తి మున్సిపాలిటి, హనుమాన్ నగర్ చెందిన ఇద్దరు నిరుపేద ఆర్యవైశ్యులకు, ఇచ్చిన మాట మేరకు వేముల ప్రభావతి -శివ,వసంత- స్వామిలకు,ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా ఇద్దరికీ ఇండ్లు కట్టిస్తానని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ హామీ ఇచ్చి స్వయంగా వారి ఇంటి స్థలంలో కొబ్బరికాయను కొట్టి ఇంటి పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం లో గుడిసెలు లేని నియోజకవర్గం గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీశైలం, కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రావు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ప్రసాద్, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు కల్మిచర్ల రమేష్,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మధు,సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు జంగయ్య ,తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు డారమోని గణేష్, ఆర్యవైశ్య సంఘం పూరీ రమేష్, బాలకృష్ణ, రవి, శేఖర్ ,రాఘవేందర్, మనోహర్,శ్రీధర్,శ్రీను, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటయ్య, భగత్ సింగ్, ఖాజా, హనుమంతు, భీమయ్య, రాజు నాయక్,ప్రవీణ్,నరేష్,వంశీ, మహేష్, గుద్య , సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచికల్ పేట్ ప్రధాన రహదారిఎక్స రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు..ఎస్సై కొమరయ్య..



**పెంచికల్ పేట్ :మార్చి 03, :**కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ రోడ్డు ప్రధాన రోడ్డు వద్ద పెంచికల్ పేట్ ఎస్సై కొమర య్య ఆధ్వర్యంలో,పోలిసులు వాహ నాలు తనిఖీలు నిర్వహి ంచారు, అనంతరం వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు లైసెన్స్, సరైన పత్రాలు కల్గివుండాలని, ఎలాంటి మత్తు పానీయసేవించి వాహనాలు నడుప రాదనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

# హద్దుల్లో ఉంటూ..పాలన సాగించాలి!



ప్రజాసంక్షేమం, అభివృద్ధి గాలికి పోయింది. ఎవరు అధికారంలో ఉన్నా తమకు అనుకూలమైన పనులు నెరవేర్చుకోవడంలో బిజీగా ఉన్నారు. అన్నీ రాజకీయాల చుట్టే తిరుగుతున్నాయి. ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీం తీర్పు రిజర్వ్ చేసింది. ఏం తీర్పు రాబోతోందో అన్నది సర్వత్రా ఉత్కంఠగా ఉంది. గతంలో ఉన్నట్లుగానే చట్టాలు ఉన్నాయని, కొత్తగా ఉప ఎన్నికలు రావడానికి అవకాశం లేదని సిఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా వ్యాఖ్యలు చేశారు. దీనిపైనా సుప్రీం ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. సిఎంకు నియంత్రణ లేదా అని ప్రశ్నించింది. అంటే నేతలు ఏం మాట్లాడుతున్నారో వారికి అర్థం కావడం లేదు. ఇకపోతే బిసి రిజర్వేషన్లపై ఢిల్లీ వేదికగా మొత్తం ప్రభుత్వమే తరలి వెళ్లి ధర్నా చేసింది. సిఎం రేవంత్ సహా మంత్రులు, కాంగ్రెస్ పరివారం వెళ్లింది. నిజానికి ఇదంతా ఓ పద్దతి ప్రకారం జరగాల్సిన వ్యవహారం. రాజ్యాంగ విలువలు, నిబంధనలతో కూడుకున్న విషయం. దీనిపై తేల్చండి అంటూ..ఢిల్లీకి వెళ్లారు. ధర్మయుద్దం అంటూ పెద్దపెద్ద మాటలు మాట్లాడారు. కాంగ్రెస్ తాను ఇచ్చిన,ఇస్తున్న హామీలకు కేంద్రాన్ని బాధ్యులుగా చేసి విమర్శలు చేయడం సరికాదు. ఇకపోతే హైదరాబాద్‌కు ధీటుగా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని ఇప్పటికే రేవంత్ రెడ్డి ప్రకటించారు. అక్కడ పరిశ్రమలు, ఐటి సంస్థలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. మరి కొత్తగా ఇప్పుడు వివాదంలోకి వచ్చిన 400 ఎకరాల్లో ఐటి పార్కులు అభివృద్ది చేస్తామని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క చెప్పడం దారుణం కాక మరోటి కాదు. ఓ వైపు ఆందోళనలు జరుగు తున్నా, సుప్రీం విచారణ చేస్తున్నా ఇలాంటి వ్యవహారాల్లో సంయమనం పాటించడంలో పాలకులు విఫలం అవుతున్నారు. నిజానికి ఈ 400 ఎకరాలను అర్జంటుగా అమ్మి డబ్బులు చేసుకోవాలన్న ఆత్రుత పాలకుల్లో ఉంది. ఇకపోతే బిఆర్ఎస్ నేతలు గత పాపాలను వదిలి కొత్తగా కాంగ్రెస్ మాత్రమే పాపాలు చేస్తున్నదన్న రీతిలో తెగ రెచ్చిపోయి మాట్లాడుతున్నారు. దీంతో తమ పాపాల తాలూకు వాసనలు రాకుండా చూసుకోవాలన్న పనిలో పడ్డారు. అందుకే విపక్ష బిఆర్ఎస్ తాను చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు నానా తంటాలు పడుతోంది. గతంలో చేసిన తప్పులు ఒక్కొక్కటిగా బయటపడడంతో ఎదురుదాడి మంత్రం ప్రయోగిస్తోంది. తామంతా సుద్దపూసలం అన్నట్లుగా కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావులు పాడిందే పాటగా పాడుతున్నారు. ఓ వైపు దర్యాప్తు సంస్థలు ఒక్కో అవినీతి పుట్టను తవ్వి పెడుతున్నారు. ఫోన్ ట్యాపింగ్, ప్రాజెక్టుల కుంభకోణాలు,అవినీతి, ధరణి ఇలా ఒక్కటేమిటి అనేక రకాలుగా అవినీతి చెదను గుర్తించారు. వారి పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని విమర్శలు వచ్చాయి. గతంలో కరెంట్, మంచినీళ్లు, సాగునీటి ఆందోళనలను పత్రికల్లో రాకుండా, సోషల్ మీడియాలో రాకుండా మేనేజ్ చేసిన ఘనులు వీరు. ఏదైనా వార్త వస్తే విలేకర్లపై కేసులు పెట్టారు.ఈ క్రమంలో గతంలో, ఇప్పుడు అందరినీ కలుపుకుని అవినీతికి పాల్పడ్డ చెదపురుగులను ఏరిపారేయాల్సిందే. అలాగే రాజకీయంగా వారిని ఎండగట్టాల్సిందే. ప్రజలు నేరుగా బాధితులు కనుక ..ఈ విషయంలో ప్రజలే తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో సమతుల్యతను పాటిస్తూ.. ముందుకు సాగాలి. ప్రజాప్రభుత్వమన్న పేరు వచ్చేందుకు కృషి అసలుసిసలు కృషి చేయాలి. ఇంటాబయట విమర్శలను ఎదుర్కొంటున్న క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిజాయితీగా ముందుకు సాగాలి. కఠినంగా వ్యవహరించడం కూడా అలవర్చుకోవాలి. నిర్ణయాలు తీసుకోవడంలో నిక్కచ్చిగా వ్యవహరించాలి. ఎన్నికల హామీలను అమలు చేసేలా వ్యూహాలను అమలు చేసుకోవాలి. ఉచిత పథకాలకు పాతరేయాలి. సన్న బియ్యం ఇస్తున్నామని చంకలు గుద్దుకోకుండా..అర్హులకు అదీ ధరలు పెంచి ఇవ్వాలి. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతలు కూడా నిజాలు గుర్తించి మసలుకోవాలి. ఎందుకంటే కాంగ్రెస్ ఓ జాతీయ పార్టీ. జాతీయ పార్టీలో పెత్తనం రకరకాలుగా ఉంటుంది. కాంగ్రెస్‌లో స్వేచ్ఛగా బాధ్యతలు నిర్వహించే అవకాశం ఉండదు. సీనియర్లు కావచ్చు..జూనియర్లు కావచ్చు...పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ట పెరేందుకు అవసరమైన మేరకు మాత్రమే నడుచుకుంటే తప్ప మున్ముందు కాంగ్రెస్ మరిన్ని విజయాలు సాధించలేదు. బీఆర్ఎస్ పాలనకు.. కాంగ్రెస్ పార్టీ పాలనకు తేడా అన్నది పనుల్లో చూపాలి.ప్రాంతీయ పార్టీ కావడం వల్ల అక్కడ పార్టీ చీఫ్ కేసీఆర్ చెప్పిందే వేదం.. చేసిందే చట్టం. ఆయన ఎవరి మాటా వినాల్సిన పని లేకుండా నిరంకుశంగా పదేళ్లు పాలించారు. పదేళ్లలో ఏం చేశారో ఇప్పుడు చూస్తున్నాం. కరువు వచ్చిందంటే కాంగ్రెస్ తెచ్చిందని బుర్రలేని మాటలు మాట్లాడుతున్నారు. ఇది రైతులు కూడా అర్థం చేసుకోగలరు. సిఎం రేవంత్ కూడా ప్రజలకు ఇచ్చిన హామీలు, చేయాల్సిన పనులు లక్ష్యంగానే ముందుకు సాగాలి. వ్యక్తిగత వ్యవహారాలకు ప్రాధాన్యం ఇవ్వరాదు. మంత్రులు కావచ్చు.. లేదా ఎమ్మెల్యేలు కావచ్చు ప్రజాభీష్టం మేరకు నడుచుకోవాలి. బిఆర్ఎస్ అవినీతిని ఎండగట్టడమే పాలన కాదు. పనులు కూడా చేస్తూ పోవాలని గుర్తించాలి. ఎపిలో జరుగుతున్న అభివృద్ధి పనుల వేగాన్ని గుర్తించాలి. చంద్రబాబు ప్రజల సంక్షేమం కోరి ముందుకు అడుగేస్తున్నారు. పెండింగ్ పనుల్లో వేగం పెంచారు. ఇచ్చినహామీలను అమలు చేస్తూనే ఇవ్వని అనేకానేక పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిష్కరించే ప్రయత్నాలు చేపట్టారు. సాగు,తాగునీటి రంగాలను చక్కదిద్దే ప్రయత్నాలను ముమ్మరం చేశారు.వేగంగా సమస్యల పరిష్కారానికి చర్యలకు పూనుకుంటున్నారు.

# వెట్టి చాకిరిలో ప్రైవేట్ టీచర్లు



## - సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం

**హైదరాబాద్,ఏప్రిల్3:** ప్రైవేట్ రంగంలో విద్యారంగ పటిష్టతకు పాటుపడుతూ సామాజిక సేవ చేస్తున్న ప్రైవేట్ టీచర్లను కార్మికులుగా గుర్తించి వారికి పెన్షన్,పిఎఫ్ తదితర సౌకర్యాలు కల్పించాలని, వారిని కార్మికులగా గుర్తించాలని ప్రైవేట్ పాఠశాలల టీచర్లు కోరుతున్నారు. ఇప్పటు ప్రైవేట్ టీచర్లు అనేక వృత్తిగతమైన ఇబ్బందులు ఎదుర్కొటున్నారు. ఈ క్రమంలో మళ్లీ విద్యావ్యాపారం మొదలయ్యింది. పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దే పెద్ద బాధ్యతను మోస్తున్న ప్రైవేట్ టీచర్లు అంతకుమించిన సమస్యలనూ భరిస్తున్నారు. పనిగంటలు పెంచి, ఇతర పనులను కూడా విధుల్లో చేర్చి ప్రైవేట్ టీచర్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ముఖ్యంగా వేసవిసెలవుల్లోనూ విధులు నిర్వహించాలని యాజమాన్యాలు హుకూం జారీ చేస్తున్న తీరు తమను వెట్టి కార్మికులుగా చేస్తోందని అన్నారు. టీచర్లనే సేల్స్ మ్యాన్‌లను చేస్తూ ఇంటింటికి తిరిగి విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఒత్తిడి చేస్తున్నారు. ప్రైవేట్ టీచర్లకు నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన సెలవుల్లోనూ వివక్ష చూపుతున్నాయి వేసవి సెలవులను సైతం యాజమాన్యాలు సరిగా ఇవ్వకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. వేసవి సెలవుల్లో విద్యార్థుల అడ్మిషన్లు పెంచే పనిని కూడా టీచర్లకే అప్పజెప్పడం దారుణం అన్నారు. వేసవిలో జీతాలుకూడా ఇవ్వడం లేదన్నారు. ధైర్యంచేసి ఏ టీచరైనా ప్రశ్నిస్తే ప్రైవేట్ అంటే ఇలానే ఉంటుందని, ఉంటే ఉండండి లేకుంటే వెళ్లిపోండని హుకూం జారీ చేస్తున్నాయని అంటున్నారు. ప్రైవేట్ టీచర్లు తెలంగాణ రాష్ట్రంలో 3 లక్షల మందికి పైగా ఉన్నారని దాదాపు తెలంగాణలోని 90 శాతం మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత వీరిపై ఉందన్నారు. ఉద్యోగం ఉండాలంటే ఇవన్నీ చేయాలని యాజమాన్యాలు ఆదేశాలు జారీ చేస్తున్నాయి. దీంతో తప్పని పరిస్థితిలో ప్రైవేట్ టీచర్లు అన్ని పనులు చేయాల్సి వస్తుందన్నారు. ప్రైవేట్ టీచర్ల ఉద్యోగ భద్రత గాలిలో దీపం లాంటిదని, ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఊడిగం చేస్తున్న ఉద్యోగభద్రత లేదన్నారు. దీంతో అభద్రతా భావంతో ప్రైవేట్ టీచర్ కొట్టుమిట్టాడుతున్నాడు. అసలే అర కొర జీతాలు ఇస్తూ, మరోవైపు అన్ని పనులు నెత్తిన వేస్తూ ఎదురు చెప్పితే ఉద్యోగాలు ఉండవని యాజమాన్యాలు బ్లాక్‌మేల్ చేస్తున్నాయని పలువురు ప్రైవేట్ టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠాలు చెబుతూ, ఇతర రాత పనులు చేస్తూ క్లర్క్‌గా, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు క్యాన్వాసింగ్ కూడా చేస్తూ ప్రచారకర్తలుగా పనులు నిర్వహిస్తున్నారు. దీంతో పనుల ఒత్తిడిలో అసలు పని బోధన చేయలేక పోతున్నామని ప్రైవేట్ టీచర్లు వాపోతున్నారు. వేలరూపాయలను విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వివిధ ఫీజుల పేరుతో యాజమాన్యాలు వసూళ్లు చేస్తూ ఖజానా నింపుకుంటున్నాయి. పాఠశాల ఆస్తులను పెంచుకుం టున్నాయి. కాని అటు విద్యార్థులకు, ఇటు ఉపాధ్యాయులకు సరైన సౌకర్యాలు కల్పించడం లేదన్నారు.

# పర్యావరణ విధ్వంసం మానాలి




## - ప్రకృతి వైపరీత్యాలతో అతలాకుతలం

న్యూఢిల్లీ,ఏప్రిల్3: పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం,ప్యారిస్ ఒప్పందానికి అనుగుణంగా నడచుకోక పోవడం వంటి కారణాలతో దేశంలో ఏటేలా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ప్లాస్టిక్ వాడకం కూడా ఓ కారణంగా చెప్పుకోవాలి. దీంతో కాలువలు, నదులు, సముద్రాలు మురికి కూపాలుగా మారాయి. హిమానీ నదాలు కరగి పోతున్నాయి. దీంతో ప్రతికూల వాతావరణ పరిస్థితులు సాధారణం అయ్యాయి. దేశంలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు ఏటేటా నమోదవుతున్నాయి. దేశంలో భానుడు భగ్గు మంటున్నాడు. పచ్చదనానికి ప్రాధాన్యం లేకుండా పోయింది. ఏటా మే వచ్చిందంటే గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటుతుండటంతో ఇండ్ల నుంచి బయటికొచ్చేందుకు జనం జంకుతున్నారు. వేడిగాలుల తీవ్రత అధికంగా ఉంటోంది. ఏటేటా భారీ వర్షాలు కురిసినా లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలు కాక తప్పలేదు. సముద్రం పాలు కాకుండా నీటిని ఒడిసి పట్టి తరవాతి కాలంలో ఉపయోగించే ప్రణాళికలు ఇంకా రూపుదిద్దు కోవడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ తరహా ఆలోచనలు చేయక పోవడంతో ఏటా వరదల్లో ప్రజలు మునిగి పోతున్నారు. నదులు ఉప్పొంగినప్పుడు వేలాదిగ్రామాలు వరదల్లో చిక్కుకుంటున్నాయి. వర్షాలు కురిసిన ప్రతిసారీ కృష్ణా,గోదావరి జలాలు మళ్లీ సముద్రం పాలు కాక తప్పడంలేదు. వరదల్లో ప్రజల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నా పట్టించుకోలేదు. ఉత్తరాదిలో వరదలు ముంచెత్తుతున్నాయి. బీహార్,గుజరాత్,అసోం ,కేరళ తదితర రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాలు, పట్టణాలు వరదనీటిలో మునిగిపో తున్నాయి. వరదలు వస్తే తక్షణ చర్యలు తీసుకునే అవకాశం లేకుండా పోతోంది. నగరాలతో పాటు, సమీప ప్రాంతాల్లో ఉన్నచె రువులను కుంటలను ఆక్రమించుకున్న కారణంగా కుండపోత వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయి. ప్రకృతి విధ్వంసం వల్ల వాతావరణ విపరీత ధోరణులు కానవస్తున్నాయి. వరదలు పంటలను, ప్రజలను నష్టాల పాల్జేశాయి. దేశంలో ఒక ప్రాంతంలో కరువు, మరో ప్రాంతంలో సాధారణ స్థాయి కంటే కొన్ని రెట్ల అధిక వర్షాలు పడటం పర్యావరణ సమస్య తీవ్రతకు సంకేతం. దీనిని అధిగమించే ప్రణాళికలు చేయాలి.



# వేసవి ఎండల్లో అగ్నిప్రమాదాలు

## - అడవుల్లో మంటల నివారణకు చర్యలు

**ఆదిలాబాద్,ఏప్రిల్3:** వేసవి ఎండలు తీవ్రం అవుతున్నందున అగ్నిప్రమాదాలు జరక్కుండా గ్రామాల్లో జాగ్రత్తలు పాటించాలని అధికారులు క్షేత్రస్థాయిలో అధికారులను ఆదేశించారు. అలాగే అడవుల్లో మంటలు చెలరేగకుండా అటవీ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని అన్నారు. రైతులు వరి పొలాల్లో చెత్తను కాలబెట్టే సమయంలో సమీప అటవీ సంపదకు నష్టం కలగకుండా ముందస్తు జాగ్రత్తలను తీసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. వేసవి కాలంలో అటవీ సంపద అగ్నికి ఆహుతి అవుతుందని, దానిని కాపాడేందుకు స్థానిక వీఆర్వోలు చర్యలు తీసుకోవాలని గ్రామ సంరక్షణ కమిటీలు, వీఆర్వోలు గ్రామంలోని వారందరికీ అటవీసంపద కాపాడుకునే అంశాన్ని వివరించాలన్నారు. ఇకపోతే ఎండాకాలంలో విద్యుత్ వైర్లు ఒకదానికొకటి రాపిడి కావడంతో నిప్పురవ్వలు ఎగిసి పడి ఎండిన ఆకులపై పడి మంటలు వ్యాపించే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇలాంటి ఘటన లపై గతంలోనూ ముందస్తు హెచ్చరికలుచేశారు. గ్రామ పటాలు, రైతుల భూములు తదితర వివరాలు దగ్గర పెట్టుకుని ప్రమాదం జరిగిన వెంటనే వెళ్లేలా ప్లాన్ చేసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు తహసీల్దార్లకు తెలియజేయాలని సూచించారు.

# కేకేఆర్ వర్సెస్ ఎస్ఆర్‌హెచ్.. ప్లేయింగ్ 11తోనే భయపెడుతున్నారు



సన్‌రైజర్స్-కోల్‌కతా జట్ల నడుమ మరికొన్ని గంటల్లో కీలక మ్యాచ్ జరగనుంది. క్యాష్ రిచ్ లీగ్ నయా సీజన్‌లో రెండు టీమ్స్ ఫ్యూచర్ ఎలా ఉండనుందనేది ఈ పోరుతో దాదాపుగా తేలిపోయే చాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో ఇవాళ్టి ఫైట్‌లో రెండు జట్ల ప్లేయింగ్ ఎలెవన్ ఎలా ఉండనుందనేది ఇప్పుడు చూద్దాం..కేకేఆర్-ఎస్ఆర్‌హెచ్.. ఈ రెండు జట్లూ ఇప్పుడు గెలిచి తీరాల్సిన స్థితిలో ఉన్నాయి. ఐపీఎల్ నయా సీజన్ ఇంకా రెండో వారంలోనే ఉంది. కనీసం సగం మ్యాచులు కూడా పూర్తి కాలేదు. కానీ ఈ రెండు జట్ల ఫ్యూచర్ ఏంటనేది ఇవాళ్టి మ్యాచ్‌తో దాదాపుగా క్లారిటీ వచ్చే చాన్స్ ఉంది. ఎందుకంటే అటు కోల్‌కతా, ఇటు సన్‌రైజర్స్ రెండూ పరాజయాలతో డీలాపడ్డాయి. కాబట్టి వీటి మధ్య ఇవాళ జరిగే ఫైట్‌లో గెలిచిన టీమ్.. మరింత కాన్ఫిడెన్స్‌తో తదుపరి మ్యాచుల్లో ఆడుతుంది. అదే ఓడిన టీమ్ ఆత్మవిశ్వాసం సన్నగిల్లుతుంది. ఈ నేపథ్యంలో డూ ఆర్ డైగా మారిన పోరులో ఎవరి ప్లేయింగ్ ఎలెవన్ ఎలా ఉండనుందో ఇప్పుడు చూద్దాం..తగ్గేదేలేజిసన్‌రైజర్స్-కోల్‌కతా.. రెండు జట్లూ ఓటములతో డీలాపడినా ప్లేయింగ్ 11 విషయంలో మాత్రం తగ్గేదేలే అంటున్నాయి. ఇరు టీమ్స్‌లో ఉన్న భీకర ఆటగాళ్లను కొనసాగించడం ఖాయమని తెలుస్తోంది. వాళ్లు గనుక క్లిక్ అయితే విజయం ఖాయమనే ఉద్దేశంతోనే ఈ పని చేస్తున్నట్లు సమాచారం. ఆ లెక్కన ఎస్ఆర్‌హెచ్ ఇన్నింగ్స్‌ను అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ స్టార్ట్ చేస్తారు. ఇషాన్ కిషన్, నితీష్ రెడ్డి, హెన్రిక్ క్లాసెన్ వరుసగా నంబర్ 3, 4, 5లో బ్యాటింగ్‌కు దిగుతారు. అనికేత్ వర్మ, అభినవ్ మనోహర్ ఫినిషర్ల రోల్ పోషిస్తారు.బెర్త్ ఫిక్స్‌కమిన్స్, హర్షల్, షమి పేస్ బౌలింగ్ బాధ్యతలు పంచుకోవడం ఖాయం. గత మ్యాచ్‌లో బంతిని తిప్పేసిన జీషన్ అన్సారీ ప్రధాన స్పిన్నర్‌గా ఆడటం పక్కా. ఇంపాక్ట్ ప్లేయర్‌గా పరిస్థితుల్ని బట్టి ముల్డర్, జంపాలో ఒకర్ని తీసుకోవచ్చు. అటు కేకేఆర్ టీమ్‌లోనూ గత మ్యాచ్‌లో ఆడిన జట్టునే దాదాపుగా కంటిన్యూ చేసే చాన్స్ ఉంది.కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు (అంచనా): క్వింటన్ డికాక్ (వికెట్ కీపర్), సునీల్ నరైన్, అజింక్యా రహానె (కెప్టెన్), అంగ్రిష్ రఘువంశీ, వెంకటేశ్ అయ్యర్, రింకూ సింగ్, ఆండ్రీ రస్సెల్, రమణ్‌దీప్ సింగ్, మొయిన్ అలీ, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి.ఇంపాక్ట్ ప్లేయర్: వైభవ్ అరోరా.సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు (అంచనా): అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి, హెన్రిక్ క్లాసెన్ (వికెట్ కీపర్), అనికేత్ వర్మ, అభినవ్ మనోహర్, ప్యాట్ కమిన్స్, హర్షల్ పటేల్, మహ్మద్ షమి, జీషన్ అన్సారీ.

# కోహ్లీ ఔట్.. స్టార్ యాక్టర్‌పై విరుచుకుపడుతున్న ఫ్యాన్స్



టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఫ్యాన్స్ ఇప్పుడు ఓ బాలీవుడ్ స్టార్‌పై గరంగరం అవుతున్నారు. కింగ్‌ను ఎందుకు ఔట్ చేశావంటూ అతడి మీద సీరియస్ అవుతున్నారు. నిన్ను వదిలేదే లేదు.. చూసుకుందాం అంటూ అతడికి వార్నింగ్ ఇస్తున్నారు. కోహ్లీ అభిమానులు బెదిరిస్తోంది మరెవర్నో కాదు.. ప్రముఖ హిందీ నటుడు అర్షద్ వార్సీ. మున్నాభాయ్ ఎంబీబీఎస్ సినిమాతో పాపులర్ అయిన ఈ నటుడికి కింగ్ ఫ్యాన్స్ ధమ్కీ ఇస్తున్నారు. మరి.. అర్షద్ వార్సీ కోహ్లీని ఔట్ చేయడం ఏంటి.. అతడిపై అభిమానులు కారాలు మిరియాలు నూరాల్సిన అవసరం ఏం వచ్చింది.. అనేది ఇప్పుడు చూద్దాం..ఇద్దరూ ఒకటేనా..రాయల్ చాలెంజర్స్ బెంగళూరు-గుజరాత్ టైటాన్స్ మధ్య చిన్నస్వామి స్టేడియంలో గురువారం మ్యాచ్ జరిగింది. ఇందులో జీటీ 8 వికెట్ల భారీ తేడాతో విజయం సాధించింది. అయితే బెంగళూరు ఇన్నింగ్స్ సమయంలో కోహ్లీ (7)ను గుజరాత్ పేసర్ అర్షద్ ఖాన్ ఔట్ చేశాడు. పుల్ షాట్ ఆడబోయిన విరాట్.. బాల్ ఊహించినంత వేగంగా రాకపోవడం, షాట్ సరిగ్గా కనెక్ట్ కాకపోవడంతో ప్రసిద్ధ్ కృష్ణకు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. దీంతో చిన్నస్వామి స్టేడియం ఒక్కసారిగా సైలెంట్ అయిపోయింది. అయితే మ్యాచ్ ముగిసిన తర్వాత బౌలర్ అర్షద్‌ను టార్గెట్ చేసిన కోహ్లీ ఫ్యాన్స్.. యాక్టర్ అర్షద్ వార్సీకి మెసేజ్‌లు పంపించారు. అతడి పోస్ట్‌ల కింద కోహ్లీని ఎందుకు ఔశావని ప్రశ్నిస్తూ కామెంట్ల వర్షం కురిపించారు. ఆ అర్షద్, ఈ అర్షద్ ఒక్కరే అనుకొని.. బాలీవుడ్ యాక్టర్‌కు ధమ్కీ ఇచ్చారు. ఈ ఫన్నీ కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.

# కేకేఆర్‌తో కీలక మ్యాచ్.. సన్‌రైజర్స్ గెలుపు దాహం తీరేనా




ఐపీఎల్-2025లో ఇవాళ టగ్ ఆఫ్ వార్ జరగనుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్-కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య కీలక పోరుకు సర్వం సిద్ధమైంది. రెండు జట్లు పరాజయాల బారి నుంచి బయటపడాలని చూస్తుండటంతో ఇవాళ్టి మ్యాచ్ ఆఖరి ఓవర్ వరకు వెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పుడు సక్సెస్ ట్రాక్ గనుక ఎక్కకపోతే సీజన్‌లో వెనుకపడే ప్రమాదం పొంచి ఉంది. ఇక్కడా ఓడితే తిరిగి బౌన్స్ బ్యాక్ ఇవ్వడం చాలా కష్టం. అందుకే ఈడెన్‌లో విజయఢంకా మోగించాలని అటు కేకేఆర్, ఇటు ఎస్ఆర్‌హెచ్ రెండూ పట్టుదలతో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇరు జట్లలో విజయం ఎవరిదనేది ఇప్పుడు చూద్దాం..కేకేఆర్: ఈ జట్టులో సాలిడ్ బ్యాటర్లతో పాటు క్వాలిటీ ఆల్‌రౌండర్లు ఉన్నారు. ఓపెనర్ డికాక్ రాజస్థాన్‌తో మ్యాచ్‌లో 97 పరుగులు అద్వితీయ ఇన్నింగ్స్ ఆడాడు. నరైన్, రస్సెల్ రూపంలో బ్యాటింగ్, బౌలింగ్.. రెండింటా ప్రతిభ చూపే ఆల్‌రౌండర్లు ఉన్నారు. బౌలింగ్ అటాక్‌లో వరుణ్ చక్రవర్తి ప్రధాన ఆయుధమని చెప్పాలి.ఎస్ఆర్‌హెచ్: సన్‌రైజర్స్ స్ట్రెంగ్త్ బ్యాటింగే. అభిషేక్ దగ్గర నుంచి అనికేత్ వర్మ వరకు సూపర్బ్ బ్యాటర్లు టీమ్‌లో ఉన్నారు. ఏ ముగ్గురు సక్సెస్ అయినా టీమ్ ఈజీగా 200 ప్లస్ స్కోరు సెట్ చేస్తుంది. గత సీజన్‌లో ఈడెన్ గార్డెన్స్‌లో అదరగొట్టిన క్లాసెన్ నుంచి సేమ్ ఇన్నింగ్స్ కోరుకుంటున్నారు అభిమానులు. బౌలింగ్‌లో కొత్త స్పిన్నర్ జీషన్ అన్సారీ అద్భుతంగా రాణిస్తున్నాడు.బలహీనతజికేకేఆర్: వెంకటేశ్ అయ్యర్, రింకూ సింగ్, మనీష్ పాండే బ్యాటింగ్‌లో విఫలమవుతుండటం కోల్‌కతాకు బిగ్ మైనస్‌గా మారింది. రస్సెల్ బ్యాట్ కూడా మోగట్లేదు. బౌలింగ్‌లో వరుణ్ చక్రవర్తి ఒక్కడే నిలకడగా వికెట్లు తీస్తున్నాడు. బ్యాటింగ్, బౌలింగ్ వీక్‌నెస్‌లు అధిగమించకపోతే టీమ్‌కు కష్టమే.ఎస్ఆర్‌హెచ్: బ్యాటర్లు నిలకడగా పరుగులు చేయలేకపోతున్నారు. ముఖ్యంగా నితీష్ రెడ్డి టచ్‌లోకి రాకపోవడం టీమ్‌కు మైనస్‌గా మారింది. క్లాసెన్, హెడ్ నుంచి కూడా భారీ ఇన్నింగ్స్‌లు బాకీ ఉన్నాయి. బౌలింగ్‌లో షమి దారుణంగా విఫలమవుతున్నాడు. హర్షల్ పటేల్ వికెట్లు తీయలేకపోతున్నాడు. కమిన్స్ కూడా బ్రేక్‌త్రూ అందించలేకపోతున్నాడు.హెడ్ టు హెడ్: ఈ రెండు జట్ల మధ్య ఇప్పటి వరకు 27 మ్యాచులు జరిగాయి. ఇందులో 18 మ్యాచుల్లో కేకేఆర్, 9 మ్యాచుల్లో సన్‌రైజర్స్ నెగ్గాయి.విన్నింగ్ ప్రిడిక్షన్: హెడ్ టు హెడ్ రికార్డుల పరంగా కేకేఆర్‌ది పైచేయిగా ఉంది. కానీ స్ట్రాంగ్ బ్యాటింగ్ పవర్, సింగిల్ హ్యాండ్‌తో మ్యాచ్ రిజల్ట్‌ను శాసించే హిట్టర్లు ఎక్కువగా సన్‌రైజర్స్ గెలుపు ఖాయం.

# గుజరాత్ అదుర్స్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్‌లో వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది

**బెంగళూరు:** ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్‌లో వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. డాషింగ్ బ్యాటర్ జోస్ బట్లర్ (39 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లతో 73 నాటౌట్) అజేయ అర్ధ శతకంతోపాటు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' సిరాజ్ (3/19) విజృంభించడంతో.. బుధవారం జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ 8 వికెట్ల తేడాతో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)ని చిత్తు చేసింది. తొలుత బెంగళూరు 20 ఓవర్లలో 169/8 స్కోరు చేసింది. లివింగ్‌స్టోన్ (54), జితేష్ శర్మ (33), టిమ్ డేవిడ్ (32) పోరాడారు. సాయి కిశోర్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఛేదనలో గుజరాత్ 17.5 ఓవర్లలో 2 వికెట్లకు 170 పరుగులు చేసి గెలిచింది. సాయి సుదర్శన్ (49) రాణించాడు. హాజెల్‌వుడ్, భువనేశ్వర్ చెరో వికెట్ దక్కించుకొన్నారు.రాణించిన బ్యాటర్లు: బట్లర్ అర్ధ శతకంతో రాణించడంతో.. గుజరాత్ అలవోకగా నెగ్గింది. సుదర్శన్‌తో కలసి రెండో వికెట్‌కు 75 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన బట్లర్.. రూథర్‌ఫోర్డ్ (30 నాటౌట్)తో కలసి మూడో వికెట్‌కు అజేయంగా 63 పరుగులు జోడించాడు. దీంతో టైటాన్స్ మరో 13 బంతులు మిగిలుండగానే విజయాన్ని అందుకొంది. ఛేదనలో ఓపెనర్లు సుదర్శన్, శుభ్‌మన్ గిల్ (14) తొలి వికెట్‌కు 32 పరుగుల భాగస్వామ్యంతో నిలకడైన ఆరంభాన్నిచ్చారు. పవర్‌ప్లేలో గుజరాత్ 42/1 స్కోరు చేసింది. ఐదో ఓవర్లో గిల్ అవుటైన తర్వాత వచ్చిన బట్లర్ తొలుత ఆచితూచి ఆడినా తర్వాత చెలరేగిపోయాడు. అయితే, 13వ ఓవర్‌లో బంతి మార్చడంతో చాలెంజర్స్‌కు బ్రేక్ దక్కింది. అర్ధ శతకానికి పరుగు దూరంలో ఉన్న సుదర్శన్‌ను హాజెల్‌వుడ్ క్యాచవుట్ చేశాడు. కానీ, బట్లర్ 4,6తో ఫిఫ్టీ పూర్తి చేసుకొన్నాడు. మరో ఎండ్‌లో రూథర్‌ఫోర్డ్ కూడా ధాటిగా ఆడాడు. విజయానికి 18 బంతుల్లో 20 పరుగులు కావల్సి ఉండగా.. బట్లర్ మూడు సిక్స్‌లతో మ్యాచ్‌ను ముగించాడు.



చెలరేగిన సిరాజ్: సిరాజ్ నిప్పులు చెరగడంతో.. పవర్‌ప్లేలోనే మూడు టాపార్డర్ వికెట్లను కోల్పోయిన బెంగళూరు ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. టాస్ ఓడి బ్యాటింగ్ దిగిన బెంగళూరుకు ఆరంభంలోనే గట్టిదెబ్బ తగిలింది. రెండో ఓవర్‌లోనే ఓపెనర్ కోహ్లీ (7)ని అర్షద్ క్యాచవుట్ చేయగా.. ఆ తర్వాతి ఓవర్‌లో దేవ్‌దత్ పడిక్కళ్ (4)ను సిరాజ్ బౌల్డ్ చేసి షాకిచ్చాడు. సిక్స్‌తో ఎదురుదాడి చేసే ప్రయత్నం చేసిన మరో ఓపెనర్ ఫిల్ సాల్ట్ (14)ను కూడా సిరాజ్ పెవిలియన్ చేర్చడంతో.. ఆరు ఓవర్లకు బెంగళూరు 38/3తో కష్టాల్లో పడింది. కెప్టెన్ రజత్ పటీదార్ (12)ను ఇషాంత్ వికెట్ల ముందు దొరకబుచ్చుకొన్నాడు. ఈ దశలో లివింగ్ స్టోన్‌కు జత కలసిన జితేష్ జట్టును ఆదుకొనే ప్రయత్నం చేశాడు. దీంతో 10 ఓవర్లు ముగిసే సరికి ఆర్సీబీ 73/4 స్కోరు చేసింది. కానీ, జితేషను కిశోర్ అవుట్ చేయడంతో..


# కొత్త గర్ల్‌ఫ్రెండ్ గురించి చెప్పేసిన ధవన్.. ఆమెనే ప్రేయసి అంటూ..



టీమిండియా వెటరన్ ఓపెనర్ శిఖర్ ధవన్ క్రికెట్‌కు దూరమై చాన్నాళ్లు అవుతోంది. అయితే ఇతర విషయాల వల్ల అతడు వార్తల్లో నిలుస్తున్నాడు. ముఖ్యంగా చాంపియన్స్ ట్రోఫీ-2025 సమయంలో ధవన్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అయ్యాడు. విడాకుల తర్వాత ఒంటరిగా ఉంటున్న ఈ సీనియర్ ప్లేయర్.. చాంపియన్స్ ట్రోఫీలో ఓ అందమైన అమ్మాయితో కలసి కనిపించాడు. దీంతో ఆమె అతడి కొత్త గర్ల్‌ఫ్రెండ్ అంటూ రూమర్స్ వినిపించాయి. అయితే ఆ తర్వాత వాళ్లు మళ్లీ జంటగా కనిపించకపోవడంతో వాటికి తాత్కాలికంగా బ్రేక్ పడింది. అయితే తాజాగా దీనిపై ధవన్ హింట్ ఇవ్వడంతో మళ్లీ రూమర్స్ జోరందుకున్నాయి. ఇంతకీ అతడు ఏమన్నాడంటే..నా గర్ల్‌ఫ్రెండ్ తనే..చాంపియన్స్ ట్రోఫీ మ్యాచుల సమయంలో ధవన్ పక్కన ఓ మిస్టరీ గర్ల్ కనిపించింది. ఆమె పేరు సోఫీ షైన్ అని, తనది ఐర్లాండ్ అని వినిపించింది. ధవన్‌తో ఆ అమ్మాయి డేటింగ్ చేస్తున్నట్లు పుకార్లు వినిపించాయి. అయితే దీనిపై అటు ఆ మిస్టరీ గర్ల్ గానీ ఇటు ధవన్ గానీ రియాక్ట్ కాకపోవడం, మళ్లీ ఎక్కడా జంటగా కనిపించకపోవడంతో దీన్ని అంతా మర్చిపోయారు. అయితే తాజాగా తన న్యూ రిలేషన్‌షిప్‌పై ధవన్ ఓపెన్ అయ్యాడు. ఓ ఇంటర్వ్యూలో భాగంగా అతడు మాట్లాడుతూ.. తాను ఎవరి పేరు తీసుకోబోనని, అయితే ఈ గదిలోని అత్యంత అందమైన అమ్మాయే తన గర్ల్‌ఫ్రెండ్ అని చెప్పాడు.సేమ్ టు సేమ్‌ధవన్ మాటలతో అలర్ట్ అయిన కెమెరామెన్.. ఆ రూ మ్‌లోని ఓ అమ్మాయిపై ఫోకస్ చేయగా.. చాంపియన్స్ ట్రో ఫీలో హల్‌చల్ చేసిన సోఫీలాగే ఉండటంతో ధవన్ తన లవ్ కన్ఫర్మ్ చేశాడనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ధవన్ ఎక్కడికి వెళ్లినా నయా గర్ల్‌ఫ్రెండ్‌ను తీసుకొనే వెళ్తున్నాడని.. దీనిపై రూమర్స్‌కు ఫుల్‌స్టాప్ పెడదామనే ఉద్దే శంతోనే ఈ రూమ్‌లో ఉన్న మోస్ట్ బ్యూటిఫుల్ గర్ల్ అంటూ హింట్ ఇచ్చాడని సోషల్ మీడియాలో నెటిజన్స్ అం టున్నారు.

# ఫారం-16 ఉంటేనే ఫైలింగ్ చేయగలమా.. లేకపోతే ఏం చేయాలి

ఈ నెల ఏప్రిల్ 1 నుంచి పన్ను చెల్లింపుదారులు 2025-26 అసెస్‌మెంట్ ఇయర్ కోసం ఆదాయపు పన్ను రిటర్న్‌లు దాఖలు చేయడం ప్రారంభించారు. ఆదాయపు పన్ను పరిధిలోకి వచ్చే ఉద్యోగులకు వారి యాజమాన్య సంస్థలు ఫారమ్ 16ను అందిస్తాయి. ఇందులో 2024-25 ఆర్థిక సంవత్సరంఉద్యోగులు అందుకున్న జీతం, మూలం వద్ద పన్ను ఇతర కీలక ఆర్థిక సమాచారం ఉంటుంది. దాఖలు ప్రక్రియ ఇప్పటికే మొదలుకావడంతో ఫారం-16 లేదని కొందరు ఉద్యోగులు ఆందోళన చెందుతుంటారు. కానీ, ఉద్యోగులు పారం-16 లేకపోయినా నిశ్చింతంగా ఐటీఆర్ ఫైలింగ్ చేసుకునే ఛాన్స్ ఉంది.ఫారం 16 అంటే ఏమిటి?ఆదాయపు పన్ను పరిధిలోకి వచ్చే ఉద్యోగులకు వారి యాజమాన్య కంపెనీలు ఫారం 16 ను అందిస్తాయి. ఇందులో ఒక ఆర్థిక సంవత్సరంలో ఉద్యోగి సంపాదించిన జీతం, టీడీఎస్ వివరాలు, పన్ను మినహాయింపులు ఉంటాయి. ఈ సర్టిఫికేట్ ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయడానికి చాలా ముఖ్యమైనది. ఎందుకంటే ఉద్యోగుల ఆదాయం, పన్నులకు సంబంధించిన కచ్చితమైన నివేదికే ఫారం-16. కానీ, పన్ను మినహాయింపు పరిమితికి మించి ఆదాయం లేని ఉద్యోగులకు వారు పనిచేసే కంపెనీలు ఫారం-16 ఇవ్వవు. ఉద్యోగి జీతం, పన్ను విధించదగిన ఆదాయం, సెక్షన్ల కింద ఉన్న తగ్గింపుల వివరా లను చూపిస్తుంది. ఎంత ఆదాయానికి పన్ను విధించాలనో లెక్కించేందుకు సహాయ పడుతుంది.ఫారం 16 ఎందుకు ముఖ్యం?ఫారం 16 మీ ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు ప్రక్రియను సులభతరం చేస్తుంది.




అవసరమైన ఆదాయం, పన్ను వివరాలను ఒకే చోట అందిస్తుంది. బ్యాంకు రుణాల కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు ఆదాయ రుజువుగా కూడా ఫారం 16ను దీన్ని సమర్పించవచ్చు. ఒకవేళ మీ జీతం నుంచి ఎక్స్ ట్రా కట్ అయితే ఫారం 16 పన్ను వాపసును సజావుగా క్లెయిమ్ చేయడంలో ఉపయోగపడుతుంది.ముందుగా ఆర్థిక సంవత్సరంలో అన్ని నెలల శాలరీ స్లిప్‌లను ఒక చోట చేర్చండి. ఇవి మీ ఆదాయాలు, భత్యాలు, తగ్గింపుల వివరాలను అందిస్తాయి. మీ ఆదాయాన్ని సరిగ్గా నివేదించేందుకు సహాయపడతాయి.జీతం, అలవెన్సులుబోనస్‌లు, పెర్క్‌లను జోడించండి. తర్వాత, పన్ను విధించదగిన ఆదాయాన్ని లెక్కించడానికి ప్రామాణిక తగ్గింపు (రూ. 50,000),వృత్తిపరమైన పన్ను వంటి తగ్గింపులను తీసివేయండి.

# రబాడపై పగబట్టిన బీసీసీఐ.. ఏం పాపం చేశాడని ఈ శిక్ష..




ఐపీఎల్ లేటెస్ట్ ఎడిషన్‌లో వరుసగా రెండో విక్టరీ కొట్టింది గుజరాత్ టైటాన్స్. నిన్న ఆర్సీబీతో చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో 8 వికెట్ల భారీ తేడాతో విజయం సాధించింది గిల్ సేన. ఈ గెలుపుతో పాయింట్స్ టేబుల్‌లో 4వ స్థానానికి ఎగబాకింది జీటీ. ఇదే జోరులో మరిన్ని మ్యాచుల్లో నెగ్గి ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లాలని చూస్తోంది. అయితే అంతా బాగానే ఉన్నా స్టార్ పేసర్ కగిసో రబాడతో గుజరాత్ టీమ్ మేనేజ్‌మెంట్ వ్యవహరిస్తున్న తీరు చర్చనీయాంశంగా మారింది. భారత క్రికెట్ బోర్డు ఆదేశాలతో రబాడతో జీటీ ఆడుకుంటోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీని గురించి మరింతగా తెలుసుకుందాం..

కావాలనే తప్పించారా..ఆర్సీబీతో మ్యాచ్‌లో రబాడను టీమ్‌లోకి తీసుకోలేదు జీటీ. దీనికి ఆ జట్టు సారథి శుబ్‌మన్ గిల్ చెప్పిన కారణం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. వ్యక్తిగత కారణాల వల్ల రబాడను ఆడించడం లేదని అన్నాడు. దీంతో లేనిపోని సందేహాలు తలెత్తుతున్నాయి. టోర్నీలో ఆడదామని వచ్చిన ప్లేయర్ బరిలోకి దిగకపోవడానికి పర్సనల్ రీజన్స్ ఏం ఉంటాయా.. అని అంతా ఆలోచనల్లో పడ్డారు. గుజరాత్-ముంబై మధ్య జరిగిన గత మ్యాచ్‌లో రబాడ ఆడాడు. అతడు ఫుల్ ఫిట్‌గా కనిపించాడు. గాయాలేమీ లేవు, పర్సనల్ రీజన్స్ వల్లే ఆడట్లేదని గిల్ అన్నాడు. దీంతో అతడ్ని కావాలనే తప్పించారా అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి.

బీసీసీఐ ఆదేశాలతోనే..ఈ ఐపీఎల్ ఆరంభంలో దాదాపుగా ఆరేడు మ్యాచుల్లో అన్ని జట్లు 200 ప్లస్ స్కోర్లను బాదాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# 'చిరంజీవికి పట్టిన గతే నీకూ పడుతుంది'



తమిళ సూపర్ స్టార్ దళపతి విజయ్ అక్కడ ఓ సంచలనం. కోలీవుడ్?లో రజనీకాంత్?తర్వాత ఆ రేంజ్ స్టార్ డమ్ ఉన్న హీరో విజయే. ఇళయ దళపతిగా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్నారు. తమిళనాట ఆయనకు స్టార్ డమ్ రావడంలో తెలుగు సినిమాలు కూడా ముఖ్య పాత్ర వహించాయి. కోలీవుడ్‌లో తెలుగు రీమేక్ చిత్రాలు ఎక్కువ చేసిన హీరోల్లో విజయ్ ముందుంటారు. అందులో చాలా వరకు సూపర్ హిట్స్ గా నిలిచాయి. పెళ్లి సందడి(నినైతేన్ వంధాయ్), పవిత్ర బంధం(ప్రియమానవలె), బద్రి (బద్రి), నువ్వు నాకు నచ్చావ్(వసీగర), ఒక్కడు(గిల్లి),అతనొక్కడే(ఆది)..లాంటి చిత్రాలను తమిళ్ లో రీమేక్ చేసి బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్నారు విజయ్. ప్రస్తుతం విజయ్ జన నాయగన్ అనే చిత్రం చేస్తున్నారు. ఇదే ఆయన ఆఖరి చిత్రం. హెచ్ వినోథ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బాబీ దేఓల్ కీలకపాత్ర పోషిస్తున్నారు. అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్ బ్యానర్ పై ఈ సినిమా రూపొందుతోంది. అయితే స్టార్ హీరో విజయ్ తమిళగ వెట్రి కజగం అనే రాజకీయ పార్టీ పెట్టిన సంగతి తెలిసిందే. 2026 తమిళనాడు ఎన్నికల్లో పూర్తి స్థాయిలో పోటీ చేయనున్నారు విజయ్. ఇక గతేడాది ఆయన పెట్టిన బహిరంగ సభకు ఏకంగా 5 లక్షలకు పైగా జనాభా వచ్చినట్లు సమాచారం. అయితే తాజాగా ప్రముఖ తమిళ నటుడు బోస్ వెంకట్.. విజయ్ పై సంచలన కామెంట్స్ చేశాడు. నటన విషయంలో విజయ్ సూపర్ అని.. కానీ రాజకీయంగా జీరో అని అన్నారు. అంతేకాక విజయ్ రాజకీయ జర్నీ తెలుగు నటుడు చిరంజీవి రాజకీయ కెరీర్ లాగే అర్థాంతరంగా ముగుస్తుందని జోస్యం చెప్పారు. డీఎంకే పార్టీకి సవాల్ చేసేంత వయసు,అనుభవం విజయ్ కు లేవని ఎద్దేవా చేశారు.

# ముంబైలో నయనతార...



సౌతిండియన్ లేడీ సూపర్ స్టార్ నయనతార నాన్ స్టాప్ గా తన చిత్రాల షూట్ లో పాల్గొంటోంది. ఇటీవలే 'డియర్ స్టూడెంట్స్' మూవీని పూర్తి చేసుకున్న నయన తార ఇప్పుడు యశ్ ప్రతిష్ఠాత్మక చిత్రం 'టాక్సిక్ : ఏ ఫెయిరీ డేల్ ఫర్ గ్రోన్స్ -అప్స్' షూటింగ్ కోసం ము ంబై చేరింది. తనతో పాటు ఇద్దరు కవలపిల్లలను తీసుకుని ముంబై ఎయిర్ పోర్ట్ లో దిగిన నయన్ ఫోటోలను పాపరాజీలు కప్చర్ చేశారు. గత యేడాదిలోనే 'టాక్సిక్' మూవీ షూటింగ్ మొదలైంది. నయనతార కూడా ఆ షూట్ లో పాల్గొంది. నయనతారతో పాటు 'టాక్సిక్' మూవీలో కియారా అద్వానీ, డారిల్ డిసెల్వా, అక్షయ్ ఓబెరాయ్ కీలక పాత్రలు చేస్తున్నారు. ఈ సినిమాను కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో గీతు మోహన్ దాస్ తెరకెక్కిస్తోంది. వచ్చే యేడాది మార్చి 19న ప్రధాన భారతీయ భాషల్లో మూవీని రిలీజ్ చేయబోతున్నారు. యశ్ తో కలిసి ఈ సినిమా వెంకట్ కె. నారాయణ నిర్మిస్తున్నాడు. 'టాక్సిక్' తాజా షెడ్యూల్ షూటింగ్ ముంబై, గోవా, బెంగళూరులో జరుగబోతోంది.

# జాక్... కొంచెం క్రాక్ మాత్రమే కాదు తేడా కూడా...




ఇప్పటి వరకూ ఎలాంటి భారీ అంచనాలు లేని 'జాక్' మూవీకి లేటెస్ట్ గా విడుదలై ట్రైలర్ తో అంచనాలు పెరిగాయి. రొటీన్ టెర్రరిస్ట్ ఛేజింగ్ డ్రామాగా ఇది పైకి కనిపించినా... సమ్ థింగ్ స్పెషల్ గా మూవీ ఉండబోతోందని, ఫుల్ యాక్షన్ తో పాటు యూత్ కోరుకునే ఎంటర్ టైన్ మెంట్ కు ఇందులో ప్రాధాన్యం ఉందని ఈ ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. హీరో సిద్దు జొన్నలగడ్డ పోషించిన జాక్ పాత్ర గురించి కొంత క్లారిటీని ఈ ట్రైలర్ ఇచ్చినా... హీరోయిన్ వైష్ణవీ చైతన్య పాత్రను పూర్తి స్థాయిలో రివీల్ చేయలేదు. ఇక 'డీజే టిల్లు, టిల్లు స్క్వేర్' మూవీస్ తో యూత్ ను మాగ్జిమమ్ ఎంటర్ టైన్ చేసిన సిద్ధు జొన్నలగడ్డ అదే ట్రాక్ లో సాగబోతున్నాడని ఈ ట్రైలర్ చూస్తుంటే అర్థం అవుతోంది.

# తారక్ అతిథిగా మ్యాడ్ స్క్వేర్ సక్సెస్ సెలబ్రేషన్స్



యంగ్ టైగర్ ఎన్టీఆర్ జపాన్ పర్యటన ముగించిన ఇండియాకు వచ్చేశారు. 'దేవర -1' సినిమా రిలీజ్ సందర్భంగా దర్శకుడు కొరటాల శివ కలిసి జపాన్ లో సందడి చేసిన ఎన్టీఆర్ ఇండియాకు రాగానే తిరిగి తన రెగ్యులర్ పనిలో పడిపోయారు. అయితే జపాన్ లో ఫ్యాన్స్ తో పాటు ఎన్టీఆర్ దిగిన ఫోటోస్, వీడియోస్, షోటో షూట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం హిందీ మూవీ 'వార్ -2' పాటు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా మూవీ చేస్తున్నాడు ఎన్టీఆర్. మరో పక్క కుటుంబ పరమైన బాధ్యతలనూ ఎంచక్కా నిర్వర్తిస్తున్నారు. ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్ తాజాగా 'మ్యాడ్ స్క్వేర్' సక్సెస్ తో హ్యాట్రిక్ సాధించాడు. ఇది ఎన్టీఆర్ కు ఆనందాన్ని కలిగించే వార్తే!2023లో నార్నే నితిన్ నటించిన 'మ్యాడ్' మూవీ విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. అందులో నితిన్ తో పాటు సంగీత్ శోభన్ రామ్ నితిన్ హీరోలుగా నటించారు. ఇక గత యేడాది నార్నే నితిన్ సోలో హీరోగా వచ్చిన 'ఆయ్' కూడా చక్కని విజయాన్ని అందుకుంది. ఈ యేడాది 'మ్యాడ్' సీక్వెల్ 'మ్యాడ్ స్క్వేర్'తో హ్యాట్రిక్ సాధించాడు నితిన్. 'మ్యాడ్'లో సంగీత్ శోభన్ ను హీరోగా మేకర్స్ ఇన్ డైరెక్ట్ గా డిక్లేర్ చేశారు. ఆ సినిమాలోని నటనకు గానూ బెస్ట్ డెబ్యూ హీరోగా సంగీత్ శోభన్ ఫిల్మ్ ఫేర్ అవార్డును అందుకున్నాడు. అయితే ఇప్పుడు 'మ్యాడ్ స్క్వేర్' మూవీ క్లయిమాక్స్ లో దీనికి హీరో నార్నే నితిన్ అన్నట్టుగా ఎస్టాబ్లిష్ చేశాడు డైరెక్టర్. ఏదేమైనా ఈ ముగ్గురూ కీలక పాత్రలు పోషించిన 'మ్యాడ్ స్క్వేర్' కూడా ఘన విజయాన్ని అందుకుంది. ట్రేడ్ వర్గాలు చెబుతున్న దాని ప్రకారం ఈ మూవీ రూ. 75 కోట్ల గ్రాస్ ను వసూలు చేసింది. ఈ సందర్భంగా ఏప్రిల్ 4న గ్రాండ్ సక్సెస్ ఈవెంట్ ను నిర్మాత నాగవంశీ ప్లాన్ చేశారని, బావమరిది విక్టరీని సెలబ్రేట్ చేసుకోవడానికి ఎన్టీఆర్ సైతం ఈ ఈవెంట్ లో ముఖ్యఅతిథిగా పాల్గొనబోతున్నాడని సమాచారం. విశేషం ఏమంటే... ఎన్టీఆర్ నటించిన 'దేవర-1' సినిమాను సితార ఎంటర్ టైన్ మెంట్స్ పతాకంపై నాగవంశీనే విడుదల చేశారు. పైగా ఎన్టీఆర్ అంటే తనకు ఎంతో అభివ ౯ానమని నాగవంశీ ఎప్పుడూ చెబుతూ ఉంటారు. అలా ఈ సంస్థ నుండి విడుదలై ఈ యేడాది మంచి విజయం సాధించిన 'మ్యాడ్ స్క్వేర్' సక్సెస్ ఈవెంట్ లో ఎన్టీఆర్ భాగస్వామి కాబోతున్నాడు.

# రూమర్స్ కు ఘాటుగా బదులిచ్చిన 'పారడైజ్' టీమ్



నేచురల్ స్టార్ నాని సహజంగా ఎవరి విషయంలోనూ అనవసరంగా జోక్యం చేసుకోడు. తన పని తాను చేసుకుంటూ వెళ్ళిపోతాడు. విజయాలు లభిస్తే పొంగిపోవడం, అపజయాలకు కృంగిపోవడం అతనికి అలవాటు లేవు. చిత్రసీమలో దాదాపు రెండు దశాబ్దాలుగా ఉన్న నాని వివాదాల జోలుకు వెళ్ళింది. తాజాగా ప్రశాంతి తిపుర్నేనితో కలిసి నాని నిర్మించిన 'కోర్ట్' సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ చిన్న సినిమా అతి తక్కువ రోజుల్లోనే రూ. 50 కోట్ల గ్రాస్ ను వసూలు చేసింది. ఆ విజయాన్ని ఆస్వాదిస్తూనే మే 1న విడుదల కాబోతున్న తన సినిమా 'హిట్ 3' ప్రమోషన్స్ పై దృష్టి పెట్టాడు నాని. ఇదే సమయంలో నాని నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'ది ప్యారడైజ్' సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. 'ది ప్యారడైజ్'కు ఫైనాన్షియల్ ప్రాబ్లమ్స్ ఎదురయ్యాయని, నానికి ఈ సినిమా ఫైనల్ స్క్రిప్ట్ నచ్చకపోవడంతో దీనిని పక్కన పెట్టాడని చెబుతూ రకరకాల రూమర్స్ స్ప్రెడ్ అవుతున్నాయి. నాని, శ్రీకాంత్ ఓదెల కాంబోలో వచ్చిన 'దసరా' సినిమాలోని రా అండ్ రస్టిక్ ను చూసి కొందరు తట్టుకోలేకపోయారు. లవర్ బోయ్ గా ఉండే నానితో ఇలాంటి రగ్గడ్ క్యారెక్టర్ చేయించారేమిటీ? అని ఆశ్చర్యపోయారు. అయితే నాని ఆ పాత్రను నూరు శాతం నమ్మారు. దానికి ప్రాణం పోశారు. పాన్ ఇండియా స్థాయిలో విడుదలైన 'దసరా' మంచి విజయాన్ని అందుకోవడమే కాదు... నానిలోని కొత్త కోణాన్ని ఆవిష్కరించిందనే పేరు తెచ్చిపెట్టింది. అందుకే వెంటనే శ్రీకాంత్ ఓదెల రెండో ప్రాజెక్ట్ 'ది పారడైజ్'కు నాని గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. అంతేకాదు... శ్రీకాంత్ ఓదెల తో మెగాస్టార్ చిరంజీవికి ఓ కథ చెప్పించి, ఆయన నుండి అనుమతి తీసుకున్నాడు. ఈ సినిమాకు నాని కూడా నిర్మాణ భాగస్వామిగా వ్యవహరిస్తున్నాడు. నాని, శ్రీకాంత్ ఓదెల మధ్య ఇంత బలమైన మైత్రీ బంధం ఉంటే... వారి మధ్య మనస్పర్థలు వచ్చాయంటూ వార్తలు రావడం 'ది ప్యారడైజ్' టీమ్ ను అప్ సెట్ కు గురిచేసింది. దాంతో 'గజరాజు నడిస్తే గజ్జికు క్కలు అరుస్తాయి' అంటూ చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా బదులిచ్చింది. అంతేకాదు...

తెలుగు సినిమా రంగం గర్వ పడేలా 'ది ప్యారడైజ్'ను తెరకెక్కించ బోతు న్నామని, త్వరలోనే తమ సత్తా ఏమి టనేది అందరికీ తెలుస్తుందని టీమ్ తెలిపి ంది. నిజానికి గతంలోనూ నాని సినిమాలు కొన్ని పరిమితి దాటిన బడ్జెట్ కారణంగా ఆగిపోయాయని, మరికొన్ని చేతులు మారా యని వార్తలు వచ్చాయి. కానీ ఇలాంటి వాటిని నాని ఎప్పుడూ సీరియస్ గా తీసుకోలేదు. తనకు నచ్చిన నిర్మాతలతో,

నచ్చిన స్క్రిప్ట్ తో ముందుకు సాగాడు. 'ది ప్యారడైజ్' మూవీ ప్రకటన వచ్చిన ప్పుడు కంటే... దాని టీజర్ రిలీజ్ అయిన తర్వాత చాలామంది దానిని డైజెస్ట్ చేసుకోలేకపోయారు.

# పాము వీర్యంతో నా గొంతు కాపాడుకున్న స్టార్ సింగర్ సంచలనం



ఏ సింగర్ కు అయినా గొంతే ముఖ్యం. గాత్రం బాగుంటేనే ఇండస్ట్రీలో రాణిస్తారు. అయితే వయసుతోపాటు సింగర్స్ కు గాత్రం తగ్గిపోతూ ఉంటుంది. అయితే ఈ క్రమంలో హాలీవుడ్ కు చెందిన స్టార్ సింగర్ తన వాయిస్ సీక్రెట్ ను బయటపెట్టారు. ఆమె చెప్పిన సమాధానం ఇప్పుడు సంచలనంగా మారింది. సామాజిక మాధ్యమాల్లో ట్రెండ్ అవుతోంది. హాలీవుడ్ స్టార్ సింగర్ జెస్సికా సింప్సన్ కు ప్రపంచవ్యాప్తంగా సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. అందుకు కారణం ఆమె పవర్ ఫుల్ వాయిస్, టాలెంట్. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె సంచలన విషయాలను బయటపెట్టారు. నా శక్తివంతమైన, బలమైన వాయిస్ కు కారణం ఓ పాము వీర్యం అని కుండబద్దలు కొట్టారు. గొంతును కాపాడుకోవడానికి ఓ అరుదైన హెర్బల్ డ్రింక్ తీసుకుంటున్నానని అన్నారు. గుడ్ వాయిస్ కోసం స్నేక్ వీర్యం తాగితే తప్పేముందని అన్నారు. ఈ ఔషధాన్ని పాము వీర్యంతో చేస్తారని తెలిపారు. దీంతో ఆమె కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఆమెపై ట్రోలింగ్ ప్రారంభమైంది. పాము వీర్యంతో గొంతు మారుతుందా..చైనా ఆయుర్వేదంలో అనేక మూలికలు, జంతువుల పదార్థాలను వాడుతారు. అయితే పాము వీర్యంతో గొంతు కాపాడుకోవచ్చని శాస్త్రీయంగా ఎక్కడా నిరూపణ కాలేదు. ప్రాక్టీస్, హెల్తీ డైట్ మాత్రమే గొంతును పెంచుతాయని నిపుణులు వెల్లడిస్తున్నారు.

# టీడీపీ యంగ్ ఎమ్మెల్యేతో రిలేషన్‌పై నోరువిప్పిన యాంకర్ ప్రదీప్..



ప్రముఖ యాంకర్ ప్రదీప్ మాచిరాజు తెలుగు రాష్ట్రాల ప్రజలకు సుపరి చితుడే. బుల్లితెరపై పలు కార్యక్ర మాలకు యాంకరింగ్ చేసి తన కంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాది ంచుకున్నాడు. అబ్బాయిలలో యాంకర్స్ గా ఉన్నవారిలో ప్రదీప్ టాప్ లో ఉంటాడు అనడంలో సందేహం లేదు. యాంకరింగ్ చేస్తూనే అటు వెండితెరపై కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాడు. ఇప్పటికే 30 రోజుల్లో ప్రేమించడం ఎలా.. అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆ చిత్రం ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో అలరించలేకపోయింది. ఇక ఇప్పుడు మళ్లీ కొంచెం గ్యాప్ తీసుకొని 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. నితిన్- భరత్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఇక ఈ సినిమాలో దీపికా పిల్లి హీరోయిన్ గా నటిస్తుండగా.. ఏప్రిల్ 11న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, ట్రైలర్, సాంగ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పైగా పవన్ కళ్యాణ్ ఫస్ట్ సినిమా టైటిల్ కావడంతో మంచి అంచనాలే నెలకున్నాయి. మరోవైపు రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న తరుణంలో ప్రమోషన్స్ లో స్పీడ్ పెంచింది మూవీ యూనిట్. ఈ క్రమంలోనే ప్రదీప్ వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్నారు.

# పవన్‌కల్యాణ్ ఎన్ని ఇండస్ట్రీ హిట్లు వదులుకున్నారో తెలుసా



ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ సినిమాల్లో పవర్ స్టార్ గా రాణించారు. ప్రస్తుతం ఆయన దగ్గర నుంచి హరిహర వీరమల్లు, ఓజీ, ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలు రావాల్సి ఉంది. రాజకీయాల్లో బిజీగా ఉండటంవల్ల వీటికి ఆయన కాల్షీట్లు కేటాయించలేకపోతున్నారు. ఎలాగోలా కష్టపడి హరిహర వీరమల్లు సినిమాను పూర్తిచేయగలిగారు. మార్చి 28వ తేదీన విడుదల కాబోతోంది. సినీరంగంలోకి పవన్ ప్రవేశించిన తర్వాత ఆయన దగ్గరకు చాలా కథలు వచ్చాయి. దర్శకులు ఎంతోమంది వాటిని వినిపించారు. అయితే కథ నచ్చక చాలావరకు తిరస్కరించారు. అలా వద్దనుకున్న సినిమాల్లో ఎన్నో బ్లాక్ బస్టర్లు, ఇండస్ట్రీ హిట్ సినిమాలు కూడా ఉన్నాయి. నాలుగు కథలు వినిపించినా ఒక్కదానికీ ఓకే చెప్పలేదుబద్రి సినిమాతో పరిశ్రమలోకి ప్రవేశించిన పూరీ జగన్నాథ్ ఆ తర్వాత నాలుగు కథలను పవన్ కు వినిపించగా ఒక్కదానికి కూడా ఆయన ఓకే చెప్పలేదు. ఇట్లు శ్రావణి సుబ్రమణ్యం, ఇడియట్, అమ్మ నాన్న ఓ తమిళ అమ్మాయి సినిమాలు ముందుగా పవన దగ్గరకే వచ్చాయి. కానీ చేయనన్నారు. దీంతో వాటిని రవితేజతో తెరకెక్కించి అతన్ని పూరీ జగన్నాథ్ స్టార్ హీరోగా మార్చారు. తర్వాత కూడా పట్టు వదలకుండా పోకిరి సినిమా కథ వినిపించినా పవన్ కల్యాణ్ అంగీకరించలేదు. దీంతో మహేష్ బాబుతో తెరకెక్కించగా ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. ఈ సినిమాకు ముందు త్రివిక్రమ్ శ్రీనివాస్ అతడు సినిమా కథను కూడా పవన్ కే వినిపించారు. అయితే కథ వినే సమయంలో పవన్ నిద్ర పోవడంతో ఆయనకు ఆసక్తి లేదని భావించిన త్రివిక్రమ్ మహేష్ బాబుతో తెరకెక్కించి చిరకాలం గుర్తుండిపోయే క్లాసిక్ సినిమాను అందించారు. మల్టీస్టారర్ సినిమా తీయాలని భావించిన నిర్మాత దిల్ రాజు సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమా తీశారు. అయితే మహేష్ బాబుకు బదులుగా ముందుగా పవన్ కల్యాణ్ ను కలిసి కథ వినిపించారు. ఆయన నో చెప్పారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861